మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 211 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) ఆదివారం 1-11-2026 పేజీలు 15 వేల 5/-

జ్ఞానేశ్‌ను తప్పించే వరకు

పోరాటం ఆగదు..

మాక్ పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ



ఢిల్లీ, అక్టోబర్ 31: మీడియా టుడే

కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై ఇండి కూటమి నేతలు ప్రజా అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తప్పించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవస్థపై దాడికి పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. ఎన్నికల ప్రక్రియ 'సర్'లో జరిగిన అవకతవకల వెనుక జ్ఞానేశ్ కుమార్ ఒక్కరే కాదని, ఇంకా చాలామంది ఉన్నారని ఆరోపించారు. 'రాజ్యాంగాన్ని, ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు పోరాడుతాం. సీఈసీపై అభిశంసనతో పాటు దేశద్రోహం కేసు కూడా పెట్టాలి. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా అగ్రస్థానంలో ఉన్నప్పటికీ.. వారి ఆదేశాలను అమలు చేస్తున్న వారే మా తొలి లక్ష్యం. పదవులు, సంస్థల రక్షణ వెనుక దాక్కుని ఎవరూ తప్పించుకోలేరు' అని రాహుల్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపణలు చేశారు. 'ఎన్నికల సంఘం, సీబీఐ, ఈడీ వంటి సంస్థల దుర్వినియోగాన్ని సహించేది లేదు. వీటిపై ప్రజాస్వామ్య శక్తుల పోరాటం కొనసాగుతుంది. అలాగే జ్ఞానేశ్ కుమార్‌పై ఉన్న అన్ని అభియోగాలకూ మా వద్ద తగిన ఆధారాలు ఉన్నాయి. ఆయన సీఈసీగా కొనసాగలేరు. అయినప్పటికీ బీజేపీ జ్ఞానేశ్‌ను పదవిలో కొనసాగిస్తే ఆ పార్టీ ఉద్దేశం ఏమిటో అందరికీ స్పష్టమవుతుంది' అని లోక్‌సభ ప్రతిపక్ష నేత వెల్లడించారు. అనంతరం రాహుల్ మాక్ పార్లమెంట్ కార్యక్రమం గురించి వివరిస్తూ.. ఈ కార్యక్రమం కేవలం ఎంపీలు, సామాన్య పౌరుల సమావేశం కాదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే రాజకీయ ఆయుధమిదని అన్నారు. 'దేశవ్యాప్తంగా 13.3 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించారు. దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం ఓటర్లలో 15 శాతం మందికి ఓటు హక్కు లేకుండా చేశారు. ప్రతి ఏడుగురు భారతీయుల్లో ఒకరు ఓటు హక్కు కోల్పోయారు. ఓటర్ల హక్కులను హరించిన ప్రతి ఒక్కరూ ఏదో ఒక రోజు ప్రజాప్రతినిధులకు సమాధానం చెప్పుకోవాల్సిందే' అని రాహుల్ గాంధీ తెలిపారు.

మహారాష్ట్ర ముంపు, పర్యావరణ ఆందోళనలకు ఆచరణాత్మక

పరిష్కారాలు చూపాలి

మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, అక్టోబరు 31: మీడియా టుడే

మహారాష్ట్ర ముంపు, పర్యావరణ ఆందోళనలకు ఆచరణాత్మక పరిష్కారాలు చూపాలని అధికారులను తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. సాగునీటి లక్ష్యాలకు భంగం కలగకుండా పర్యావరణ ప్రభావాన్ని తగ్గించాలని సూచించారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో తుమ్మిడిహెట్టి బ్యారేజీ అలైన్‌మెంట్లు, సాంకేతిక అంశాలపై మంత్రి ఉత్తమ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. అటవీ భూములు, జనావాసాలు, పర్యావరణ సున్నిత ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మహారాష్ట్ర అభ్యంతరాలను పరిష్కరించేలా ఇంజినీరింగ్ మార్పులను పరిశీలించాలని మంత్రి ఉత్తమ్ మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహెట్టి ఎఫ్‌ఆర్‌ఎల్‌ను 148 మీటర్ల నుంచి 152 మీటర్లకు పెంచాలని తెలంగాణ ప్రతిపాదనలు చేసిందని వెల్లడించారు. 152 మీటర్ల నీటిమట్టంతో 5.697 టీఎంసీలకు నిల్వ సామర్థ్యం పెరగనుందని తెలిపారు. 77 టీఎంసీల నీటిని మళ్లించేలా బ్యారేజ్ రూపకల్పన చేసినట్లు చెప్పుకొచ్చారు. ఏడు జిల్లాల్లో 5.85 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యమని ఉద్ఘాటించారు.



ముంపు, పునరావాస సమస్యలకు సాంకేతిక పరిష్కారాలపై దృష్టిసారించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి అబద్ధాలకు

బ్రాండ్ అంబాసిడర్

భూములను కాపాడిందే బీఆర్ఎస్ : మాజీ మంత్రి హరీష్‌రావు



హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మియాపూర్ భూముల విషయంలో బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచిపోనున్నారని దుయ్యబట్టారు. సీఎంకు అబద్ధాల్లో ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని వ్యాఖ్యానించారు. మియాపూర్ భూములు తెలంగాణ ప్రభుత్వానికి చెందినవేనని సుప్రీంకోర్టు వెల్లడించిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. అబద్ధాలతో క్రెడిట్ చోరీలకు పాల్పడుతున్నారని విమర్శించారు. మియాపూర్ భూముల విషయంపై సుప్రీం కోర్టు జడ్జిమెంట్ కాపీ కూడా ఇంకా రాకముందే ఆ భూములను అమ్ముకోవాలనే ఆతృత సీఎంలో కనిపించిందని ఆరోపించారు. కేసీఆర్ సీఎం అయ్యాక వైద్యనాథన్ అనే సీనియర్ అడ్వకేట్‌ను నియమించి భూములు ప్రభుత్వానికి దక్కేలా న్యాయపోరాటం చేసి కాపాడారని గుర్తు చేశారు. మంచిరేవులలో 142 ఎకరాలు కాపాడామని గొప్పలు చెప్పుకుంటే కాంగ్రెస్ ఆ భూములు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేలా ప్రయత్నించిందని పేర్కొన్నారు. మంచిరేవుల్లోని 10 ఎకరాల భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారని విమర్శించారు. భూపాలపల్లి భూములు, హయాత్‌నగర్ లోని భూములను కాపాడేందుకు బీఆర్ఎస్ అన్నిరకాలుగా కాపాడిందని ఆరోపించారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములను తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్లను రేవంత్ రెడ్డి అప్పుగా తెచ్చుకున్నారని వెల్లడించారు.

పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు..

40 మంది అభ్యర్థులతో ఆప్ తొలి జాబితా..

పంజాబ్,అక్టోబర్ 31: మీడియా టుడే

పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కసరత్తు ప్రారంభించింది. 2027లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోయే 40 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను ప్రకటించింది. ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మరోసారి ధురి నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. అసెంబ్లీ స్పీకర్ కుల్తార్ సింగ్ సంధ్వాన్‌కు కోట్‌కపురా టికెట్ కేటాయించారు. ఎన్నికలకు ఇంకా కొన్ని నెలల సమయం ఉండగానే అభ్యర్థులను ప్రకటించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నివాసంలో శుక్రవారం పార్టీ ముఖ్య నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి భగవంత్ మాన్, పార్టీ పంజాబ్ ఇన్‌ఛార్జి మనీశ్ సిసోడియా తదితరులు పాల్గొన్నారు. అభ్యర్థుల ఎంపికపై చర్చించిన అనంతరం రాజకీయ వ్యవహారాల కమిటీ ఆమోదంతో శనివారం తొలి జాబితాను విడుదల చేశారు. పంజాబ్‌లో మొత్తం 117 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. తొలి జాబితాలో 40 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. మిగిలిన స్థానాలకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కొనసాగనుంది తొలి జాబితాలో ముఖ్యమంత్రి, మంత్రులకు చోటు కల్పించారులూధియానా వెస్ట్ నుంచి పోటీ చేయనున్న మంత్రి సంజీవ్ అరోరా ప్రస్తుతం జైలులో ఉన్నారు. ఆయనకు పార్టీ మరోసారి టికెట్ కేటాయించడం చర్చనీయాంశంగా మారింది. పంజాబ్‌లో ప్రస్తుత అసెంబ్లీ గడువు 2027 మార్చి 16తో ముగియనుంది. ఎన్నికలు వచ్చే ఏడాది ఫిబ్రవరి లేదా మార్చిలో జరిగే అవకాశం ఉంది. అయితే ఎన్నికల సంఘం ఇంకా అధికారిక షెడ్యూల్ ప్రకటించలేదు.

తెలంగాణకు వర్షహెచ్చరికలు

- ఐదు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం
- పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ
- నవంబర్ 2, 3 తేదీల్లో భారీ వర్ష సూచన
- గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు



హైదరాబాద్, అక్టోబర్ 31: మీడియా టుడే

అల్పపీడన ప్రభావంతో తెలంగాణలో మరోసారి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా రానున్న ఐదు రోజుల పాటు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అక్టోబర్ 31 నుంచి నవంబర్ 4వ తేదీ వరకు వర్షాలు కొనసాగే అవకాశముందని పేర్కొంది. ఈ నేపథ్యంలో పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో మేఘావృత వాతావరణం కనిపిస్తుండగా, మరికొన్ని జిల్లాల్లో వర్షాలు కురిసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అకస్మాత్తుగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా రైతులు వ్యవసాయ పనులు, పంటల సంరక్షణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. వాతావరణ శాఖ నివేదిక ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతోంది. దీని ప్రభావం తెలంగాణపై కూడా పడనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. శనివారం సాయంత్రం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలతో పాటు యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడవచ్చని, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని హెచ్చరించారు. కొన్ని ప్రాంతాల్లో ఒక్కసారిగా బలమైన గాలులు వీచే పరిస్థితులు ఉండటంతో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నవంబర్ 1వ తేదీన రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు పడగా, మరికొన్ని చోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని అంచనా వేసింది.

కోట్ల మంది హిందువుల ఓట్లు

గల్లంతయ్యాయి..

సర్‌పై యూపీ సీఎం సంచలన వ్యాఖ్యలు



లఖ్‌నవూ: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సర్ ప్రక్రియ తర్వాత ఓటర్ల జాబితా నుంచి కోట్లాది మంది హిందువుల పేర్లు గల్లంతయ్యాయని ఆయన ఆరోపించారు. సుమారు 1.27 కోట్ల మంది హిందువులను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని పేర్కొన్నారు. అర్హులైన ఓటర్లందరినీ తిరిగి జాబితాలో చేర్చాల్సిన అవసరం ఉందని సీఎం నొక్కిచెప్పారు. ఈరోజు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో యోగి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్ ప్రక్రియ, హిందువుల ఓట్ల తొలగింపుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి యోగి మాట్లాడుతూ.. సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులను హెచ్చరించారు. ప్రస్తుతం యూపీలో సుమారు 13 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, అయితే వాస్తవానికి ఆ సంఖ్య 16 కోట్లకు పైగా ఉండాలని సీఎం యోగి చెప్పారు. పంచాయతీ ఓటర్ల జాబితాలో పేర్లున్న 66 లక్షల మంది అసెంబ్లీ నియోజక వర్గాల జాబితాలో లేరని ఆరోపించారు. దీంతో 28 పట్టణ స్థానిక సంస్థల నియోజకవర్గాల్లో బీజేపీ బలహీన పడే పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న 55 లక్షల మంది పేర్లు కూడా ఓటర్ల జాబితాలో లేవని విమర్శించారు. అలాగే, 18-19 ఏళ్ల వయసున్న సుమారు 4.5 లక్షల మంది యువత ఓటర్ల జాబితాలో చోటు దక్కించుకోలేదని వెల్లడించారు. గత సర్ ప్రక్రియలో కేవలం నాలుగు లక్షల మందినే కొత్త ఓటర్లుగా చేర్చడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన ఓటర్లందరి పేర్లు జాబితాలో ఉండేలా చూడాలని, ఇందుకోసం బూత్ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలని పార్టీ కార్యకర్తలకు సీఎం సూచించారు. ఈ అంశంపై క్రమం తప్పకుండా సమీక్షలూ నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా హిందువుల ఓట్లు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యతను ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ కార్యవర్గ సభ్యులకు అప్పగించారు. కాగా, సర్ ప్రక్రియ తర్వాత ఉత్తరప్రదేశ్ ఓటర్ల జాబితా నుంచి వివిధ కారణాలతో 2.04 కోట్ల మంది పేర్లను ఎన్నికల అధికారులు తొలగించారు. ఈ తొలగింపులు ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువగా జరిగాయి. ముఖ్యంగా మహిళా ఓటర్లు తీవ్రంగా ప్రభావితమయ్యారు.

హైదరాబాద్‌లో నవంబర్ 1 నుంచి

గ్రీన్ ట్యాంకర్ల సేవలు ప్రారంభం

సీఎస్ సంజయ్ జాజు



హైదరాబాద్, అక్టోబరు 31: మీడియా టుడే

నవంబర్ ఒకటో తేదీ నుంచి హైదరాబాద్‌లో గ్రీన్ ట్యాంకర్ల సేవలు ప్రారంభిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ప్రకటించారు. తాగునీరు అవసరం లేని పనులకు శుద్ధి చేసిన నీటినే వాడాలని సూచించారు. ఈరోజు (శనివారం) రాష్ట్ర సచివాలయంలో హైదరాబాద్‌లో తాగునీటి సరఫరాపై సీఎస్ సంజయ్ జాజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.నీటి నాణ్యతపై నిరంతర పర్యవేక్షణకు సీఎస్ సంజయ్ జాజు ఆదేశాలు జారీ చేశారు. శుద్ధి చేసిన నీటి సరఫరాపై రోజువారీ నివేదిక ఇవ్వాలని నవీఔూదీ ఎండీని ఆదేశించారు. మిషన్ భగీరథ అదనపు 40 వీ+ణ నీటి పథకం నవంబర్ 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని మార్గనిర్దేశం చేశారు. విలీనమైన పట్టణ స్థానిక సంస్థలకు వచ్చే ఏడాది ఆగస్టు వరకు బల్క్ వాటర్‌ను సరఫరా చేయాలని సూచించారు. గ్రీన్ ట్యాంకర్ల ద్వారా డిమాండ్ మేరకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. గ్రీన్ ట్యాంకర్ల బుకింగ్ కోసం ప్రత్యేక మొబైల్ యాప్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. నీటి వినియోగాన్ని 20 శాతం తగ్గించడమే సేవ్ వాటర్ క్యాంపెయిన్ లక్ష్యమని సీఎస్ సంజయ్ జాజు పేర్కొన్నారు.



న్యూఢిల్లీ, అక్టోబర్ 31: మీడియా టుడే

భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న పురస్కార గ్రహీత ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి

ఇందిరాగాంధీకి రేవంత్ రెడ్డి నివాళి

- శక్తిస్థల్ వద్ద పుష్పాంజలి ఘటించిన ముఖ్యమంత్రి
- మాజీ ప్రధానమంత్రి సేవలను స్మరించుకున్న నేతలు
- వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పణ

ఎ. రేవంత్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. శనివారం న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ సమాధి శక్తిస్థల్‌ను సందర్శించిన ఆయన, ఆమె సమాధి వద్ద పుష్పాంజలి ఘటించి స్మరించుకున్నారు. దేశ రాజకీయ చరిత్రలో విశిష్ట స్థానం సంపాదించుకున్న ఇందిరాగాంధీ సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఆమె వర్ధంతి నేపథ్యంలో దేశవ్యాప్తంగా పలువురు రాజకీయ ప్రముఖులు, నాయకులు నివాళులర్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శక్తిస్థల్‌కు చేరుకుని పుష్పాంజలి సమర్పించారు. భారతదేశ తొలి మహిళా ప్రధాన మంత్రిగా ఇందిరాగాంధీ దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు. 1966 నుంచి 1977 వరకు, అనంతరం 1980 నుంచి 1984 వరకు ప్రధానమంత్రి బాధ్యతలు నిర్వహించారు.

మీడియా టుడే

ఆదివారం, నవంబర్ 01, 2026

బాపట్ల కృష్ణమోహన్‌కు జాతీయ ఉత్తమ జర్నలిస్ట్ పురస్కారం

మీడియా రంగంలో ప్రతిభకు జాతీయ స్థాయి గుర్తింపు

మీడియా టుడే జర్నలిస్ట్ బాపట్ల కృష్ణమోహన్ కు అరుదైన గౌరవం.









బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 31: మీడియా రంగంలో మరియు సామాజిక కార్యకర్తగా మానవ హక్కుల బాద్యులుగా మరియు ప్రజాసంకల్పం సంస్థ ఫౌండర్ గా విశేష సేవలందిస్తూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్న మీడియా టుడే జర్నలిస్ట్ బాపట్ల కృష్ణమోహన్ జాతీయ జర్నలిస్ట్ పురస్కారం--2026కు ఎంపికయ్యారు .కృష్ణమోహన్ మీడియా రంగంలో అందిస్తున్న సేవలను గుర్తించిన ఎం.వి.రావు ఫౌండేషన్ ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. ఫౌండేషన్ వ్యవస్థాపక నిర్వాహకులు ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ తన మాతృమూర్తి లక్ష్మి జయంతి సందర్భంగా నెల్లూరు జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ భవనం సమీపంలో గల నెల్లూరు హాస్పిటల్ ఆడిటోరియంలో అక్టోబర్ 29న ఘనంగా నిర్వహించిన జాతీయ జర్నలిస్టుల పురస్కారాల కార్యక్రమంలో ఈ అవార్డును బాపట్ల కృష్ణమోహన్ కు అందజేశారు జర్నలిస్టుగా మరియు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ అవినీతి అక్రమాలను నిలదీస్తూ పౌరసమాజాన్ని జాగృతం చేస్తున్న బాపట్ల కృష్ణమోహన్ సేవలను గుర్తించి ఎం.వి రావు ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని ఎంపిక చేసింది.ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ ఎం. లీలా మోహన్ కృష్ణ, రిటైర్డ్ ఏఎస్పీ కే. శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉగాది పురస్కార గ్రహీత సాధనాల వెంకటస్వామి నాయుడు చేతుల మీదుగా బాపట్ల కృష్ణమోహన్ ఈ పురస్కారం, మెడల్, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు .లిమీడియా టుడే జాతీయ తెలుగు దినపత్రిక లో జర్నలిస్ట్ గా బాధ్యతగా కొనసాగుతూ జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపిక కావడం బాపట్ల కృష్ణమోహన్ వృత్తిపరమైన ప్రయాణంలో విశేషమైన ఘట్టం.లిఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ నాకు మీడియా రంగంలో స్ఫూర్తినిచ్చిన గురువులు ప్రముఖ పరిశోధన పాత్రికేయులు అనంచిన్ని వెంకటేశ్వరరావు సారు మరియు పాశం యాదగిరి సారు మరియు మీడియా టుడే సంస్థల చైర్మన్ కె. కోటేశ్వరరావు సారు మరియు మానవ హక్కుల వేదిక జీవన్ కుమార్ సారు అని తెలిపారు.అలాగే వారి అడుగుజాడలలో నడుస్తూ వారి ఆశయాలకు అనుగుణంగా జర్నలిస్ట్ గా బాధ్యతలను నిర్వహిస్తున్నాను అని అన్నారు.గతంలో రెండు సార్లు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు తీసుకున్నాను అని తెలిపారు.ప్రజలను చైతన్యవంతులుగా (ఆలోచనాప రులుగా, బాధ్యతాయుతమైన పౌరులుగా) తీర్చిది ద్దాలనే సంకల్పంతో ప్రజాసంకల్పం అనే సామాజిక సంస్థను ఏర్పాటు చేసి అవినీతి అక్రమాలమీద అలుపెరుగనిపోరాటం చేస్తున్న కృష్ణమోహన్.ఈ సంస్థ ద్వారా సామాజిక మాధ్యమాల (వీవఎఖు) సద్వినియోగం చేసుకొని సమాజంలో జరుగుతున్న విషయాలపై సరైన అవగాహన కల్పించడానికి టీవీ, ఇంటర్నెట్, పత్రికలను బలంగా వాడుకోవాలి అనే ఉద్దేశంతో ప్రజాసంకల్పం గ్రూప్ మీడియా వేదికలు అయిన యూట్యూబ్ ఛానెల్ మరియు ట్విట్టర్ మరియు ఇంస్టాగ్రామ్ మరియు పేస్ బుక్ ల ద్వారా అవినీతి అక్రమాలను వెలికితీస్తున్న కృష్ణమోహన్.ప్రముఖ హక్కుల నేత దివంగత కె. బాలగోపాల్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటైన మానవ హక్కుల వేదిక ఎబఖుఱ =అస్త్రప్రం ఖీశీతీబవ – ఎ=ఖీ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో పనిచేస్తున్న ప్రముఖ పౌర హక్కుల సంస్థలో సభ్యులుగా ఉన్న కృష్ణమోహన్.సీనియర్ పొయట్ జర్నలిస్ట్ విజయసంకల్పం ప్రసాద్ ప్రోత్సాహం,సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి పలువురు పాత్రికేయులు హాజరయ్యారు.జర్నలిస్టుల సేవలను గుర్తించి, వారి ప్రతిభను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పురస్కారాలను ప్రకటించారు. మీడియా టుడే జాతీయ దినపత్రిక జర్నలిస్ట్ బాపట్ల కృష్ణమోహన్ కు లభించిన ఈ జాతీయ స్థాయి గుర్తింపు తన వృత్తిపరమైన ఎదుగుదలకు నిదర్శనంగా నిలుస్తోంది.జర్నలిజం రంగంలో సాధించిన ఈ ఘనత కృష్ణమోహన్ కు మరింత ఉత్సాహాన్ని అందించడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించే దిశగా స్ఫూర్తినిస్తుందని భావిస్తున్నారు.

ఇందిరా గాంధీ త్యాగాలు, ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే అక్టోబర్ 31 న్యూస్: భారత మాజీ ప్రధాని, భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ సమగ్రత, సార్వభౌమాధికారం, పేద ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకురాలు ఇందిరా గాంధీ అని కొనియాడారు. బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో దేశ అభివృద్ధికి బాటలు వేశారని పేర్కొన్నారు. 'గరీబీ హఠావో' నినాదంతో పేద ప్రజల అభ్యున్నతికి విశేష కృషి చేశారని అన్నారు.దేశ ఐక్యత, సమగ్రత పరిరక్షణ కోసం చివరి శ్వాస వరకు పోరాడి అమరులైన ఇందిరా గాంధీ త్యాగాలు, ఆశయాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు. ఆమె చూపిన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ పయనిస్తూ పేద ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు నిరుడు శ్రీరాములు, దిండు శ్రీనివాస్ గౌడ్, ఎరుకల రవి గౌడ్, సంరెడ్డి గోవింద్ రెడ్డి, కృష్ణంరాజు గౌడ్, వంగేటి కొండల్ రెడ్డి, టేకుల శశిధర్ రెడ్డి, సామ భాస్కర్ రెడ్డి,



కళ్ళెం మల్లారెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, పగడాల ఉమేష్, ఇక్కే కొండల్, సుధాకర్, సంరెడ్డి మహిపాల్ రెడ్డితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

అక్రమ భూ రిజిస్ట్రేషన్ వ్యవహారంపై తాసిల్దార్ సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 31): అక్రమ భూ రిజిస్ట్రేషన్ వ్యవహారం, విధుల నిర్వహణలో నిర్లక్ష్యంపై నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల తహసీల్దార్ సస్పెన్షన్,జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఉత్తర్వులు జారీ,నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట డివిజన్, ఉప్పునుంతల మండలం, అయ్యవారిపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 115లో భూ రికార్డుల నమోదుకు సంబంధించి జరిగినట్లు గుర్తించిన అవకతవకలు, సంబంధిత పత్రాల పరిశీలనలో విధుల నిర్వహణలో వైఫల్యంపై విచారణ నివేదిక ఆధారంగా తహసీల్దార్ శ్రీమతి ఎ. సునీతను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ హేమంత కేశవ్ పాటిల్, సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.అయ్యవారిపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 115లో 13.17 గుంటల భూమి అక్రమంగా ఇతరుల పేర్లపై నమోదైనట్లు పలు వార్తా దినపత్రికలో ప్రచురితమైన వార్త నేపథ్యంలో జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. ఈ వ్యవహారంపై అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా ను విచారణ అధికారిగా నియమించగా, ఆమె సమగ్ర విచారణ నిర్వహించి జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించారు.విచారణలో భాగంగా పాత రెవెన్యూ రికార్డులు, పహాణీలు, ఖాస్రా, ఆర్‌ఓఆర్ రికార్డులు, భూ భారతి పోర్టల్‌లోని దరఖాస్తులు, రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన ఎన్‌కంబరెన్స్ వివరాలు తదితర పత్రాలను పరిశీలించారు.విచారణ నివేదిక ప్రకారం, సర్వే నంబర్ 115లో మొత్తం 18.17 గుంటల భూమి ఉన్నట్లు ఖాస్రా రికార్డుల్లో నమోదై ఉంది. 1971-72 నుంచి 1976-77 వరకు ఉన్న పాత పహాణీలు, ఐబీ రిజిస్టర్ ప్రకారం మొత్తం భూమి ద్యాప రామిరెడ్డి పేరుపై నమోదై ఉన్నట్లు గుర్తించారు.నూతన ఆర్‌ఓఆర్ రికార్డుల ప్రకారం 13 ఎకరాల 17 గుంటలు సర్వే నంబర్ 115/ూలో ద్యాప రామిరెడ్డి పేరుపై, మిగిలిన 5 ఎకరాలు సర్వే నంబర్ 115/ూాలో పి. యాదమ్మ పేరుపై నమోదై ఉన్నట్లు విచారణలో వెల్లడైంది.భూ భారతి పోర్టల్ ద్వారా దాఖలైన పేర్ల మార్పు, సర్వే నంబర్ ఉపవిభాగాల నమోదుకు సంబంధించిన దరఖాస్తులు, వాటికి జతచేసిన పత్రాలు, డిజిటల్ సంతకాల ప్రక్రియను కూడా విచారణలో పరిశీలించారు. కొన్ని నమోదులు అసలు రెవెన్యూ రికార్డులతో సరిపోలడం లేదని, సంబంధిత పత్రాల ధృవీకరణలో లోపాలు ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో, అప్పట్లో చారకొండ తహసీల్దార్‌గా పనిచేసి ప్రస్తుతం డిప్యుటేషన్‌పై ఉప్పునుంతల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఎ. సునీత, తనకు అప్పగించిన చట్టబద్ధమైన విధులను సక్రమంగా నిర్వర్తించడంలో విఫలమైనట్లు విచారణ నివేదికలో పేర్కొనడంతో ఆమెపై సస్పెన్షన్ చర్యలు చేపట్టారు.తెలంగాణ సివిల్ సర్వీసెస్ (క్లాసిఫికేషన్, కంట్రోల్ అండ్ అప్పీల్) రూల్స్, 1991లోని రూల్ 8(1)(ఖ) ప్రకారం సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. క్రమశిక్షణా విచారణ పూర్తయ్యే వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుంది.

ఓటు హక్కుకోసం పోరాటం మహేష్ కుమార్ గౌడ్ టిపిసిసి అధ్యక్షుడు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 31
హక్కుకోసంపోరాటప్రజాస్వామ్యంలోప్రజాప్రభుత్వాల ?విష్యత్తును నిర్ణయించేదిప్రజలే. ఆ నిర్ణయానికిప్రాతిపదిక హక్కు. కానీ ఓటు ఓటు వేయాలనే ఆసక్తి ఉన్నా, ఓటర్ల జాబి తాలో పేరే లేకపోతే పౌరుడి గొంతుకకు విలువ ఉండదు. ఓటు హక్కు కల్పించడంతో పాటు, దాన్ని వినియోగించుకునే అవకాశం ప్రతి అర్హుడికీ ఉందని నిర్ధారించడం కూడా ఎన్నికల వ్యవస్థ బాధ్యత, ఇప్పుడు దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై తలెత్తుతున్న వివాదాల నేపథ్యంలో ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నేతృ త్వంలో నవంబర్ 1న న్యూఢిల్లీలో 'ఓట్ బచావో దేశ్ బచావో ర్యాలీ నిర్వహిస్తోంది. ఓటర్ల జాబితాలను ఎప్పటికప్పుడు సరిచేయడం అవసరమే. మరణించినవారి పేర్లు కొనసాగ కుండా చూడటం, నకిలీ ఓట్ల నమోదులు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన పేర్లను తొలగించడం ఎన్నికల సంఘం విధుల్లో భాగం. అయితే ఈ క్రమంలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా చూడటం అంతకంటే ముఖ్యమైన బాధ్యత, సవ రణ ప్రక్రియలో తప్పులు జరిగితే వాటి ప్రభావం కేవలం ఒక వ్యక్తిపైనే కాదు. ఎన్నికల్లో ప్రజల భాగ స్వామ్యంపైనా పడుతుంది. అందువల్ల ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్ని పేర్లు తొలగించారన్న లెక్కతో కాకుండా, అనర్హుల పేర్లను సరిగా గుర్తించడంతో పాటు అర్హులందరి ఓటు హక్కును ఎంత సమ ర్థంగా కాపాడారన్న ప్రమాణంతో అంచనా వేయాలి. దేశవ్యాప్తంగా 30 రాష్ట్రాలు, కేంద్రపా లిత ప్రాంతాలకు సంబంధించిన గణాంకాల ప్రకారం, వివిధ దశల్లో ముసాయిదా ఓటర్ల జాబి తాల నుంచి సుమారు 13.37 కోట్ల పేర్లు తొలగిం చబడ్డాయి. పెద్ద సంఖ్యలో పేర్లు తొలగించినప్పుడు ప్రతి కేసును ఎలా పరిశీలించారు? ఓటరు అందు బాటులో లేకపోతే మరోసారి సంప్రదించారా? అభ్యంతరాలు తెలిపేందుకు తగిన సమయం ఇచ్చారా? పేర్లు తొలగించిన కారణాలను వ్యక్తిగ తంగా తెలియజేశారా? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. గణాంకాలు వెల్లడించడం మాత్రమే కాకుండా, వాటి వెనుక ఉన్న ప్రక్రియను కూడా ఎన్నికల సంఘం ప్రజలకు వివరిస్తేనే ప్రజలకు భరోసా కలుగుతుంది. అయితే దురదృష్టవశాత్తు సర్ ప్రక్రి యలో పారదర్శకతతో లోపిస్తుంది. మరోవైపు 2002 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేయాలనే నిబంధ



నతో ప్రజల్లో అనుమానాలు రెట్టింపవుతున్నాయి .తెలంగాణలో ఓటర్ల జాబితాల సవరణపై పలు సందేహాలున్నాయి. రాష్ట్రంలో గతంలో3 ,38,26, 448505, 2,64,87,213 మంది నుంచి గణన పత్రాలుఅం దినట్లు ఎన్నికల సంఘంపేర్కొనడంత ో73,39,235 మంది పేర్లు ముసాయిదా జాబితాలో లేకుండా పోయినట్లు లెక్కలుసూచి స్తున్నాయి. మరోవైపు సుమారు 92,87,677 మందికి అనుమానాస్పదం కింద నోటీసులుజారీచేశారు.వీరందరి కోసం తెలంగాణ కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో బిఎల్ఎలను నియమి ంచి వారి ఓటు హక్కును పరి రక్షించేందుకు కృషి చేసింది. దేశ వ్యాప్తంగా తొల గించిన ఓట్ల గణాంకాలను పరిశీలిస్తే కీలకమైన అంశాలు వెలుగుచూస్తున్నాయి. గత జాబితాతో వివరాలు సరిపోలక పోవడం ప్రస్తుత ఓటరు అర్హత లేదని నిర్ధారించడానికి సరిపోతుందా? దశాబ్దా లుగా ఓటు వేస్తున్న వ్యక్తి పూర్వీకుల వివరాలులేదా పాత చిరునామాను సమర్పించలేకపోతే అతడి హక్కు ప్రశ్నార్థకమవ్వాలా? సందేహాలపై ఎన్నికల సంఘం బాధ్యతాయుతంగా వ్యవహరిం చడం లేదు. చిరునామా మారినవారు, తాత్కాలి కంగా అందుబాటులో లేనివారు, పత్రాలు సేకరిం చలేని వృద్ధులు, పేదలు ఎదుర్కొనే ఇబ్బందులను కూడా అధికారులు పరిగణనలోకి తీసుకోవాలి. తెలంగాణ ప్రభుత్వం ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికేట్ (ఎస్ఆర్సి)ను ప్రత్యామ్నాయ ఆధారంగా పరిగ ణించాలని కోరినా ఎన్నికల సంఘం పట్టించుకో లేదు. గతంలో ఓటు వేసిన వారి పేర్లు కూడా తొల గించారు. ఇప్పుడు వారు ఓటర్ల జాబితాలో పేరు నమోదు కోసం వివరాలు సమర్పించాల్సి రావడం ఎంతవరకుసమంజనం,ఓటర్ల నమోదు, తొలగింపు ప్రక్రి యలో ఉపయోగించే ఫారం 6, ఫారం7, ఫారంకాల విషయంలోనూ స్పష్టత కరువైంది. కొత్త ఓటరు నమోదుకు ఫారం 6, పేరు తొలగింపుకు సంబం ధించిన అభ్యర్థనకు ఫారం?, వివరాల సవరణలకు ఫారంగా ఉపయోగిస్తారు. వీటిలో డిక్లరేషన్కు సంబంధించిన మార్పులు, వాటి చట్టపరమైన ఆధా రాలు, ఎన్నికల సంఘం వెబ్సైట్లో చోటుచేసు కున్న మార్పులపై సందేహాలు వ్యక్తమయ్యాయి. ప్రధానంగా ఫారం6లో డిక్లరేషన్కు సంబంధించి నిబంధనలకు వ్యతిరేకంగా మార్పులు చేశారనే అంశంపై పెద్ద దుమారమే రేగింది. ఫారం6లో మార్పుకు తాము అనుమతివ్వలేదని ఇప్పటికే ఉన్నత న్యాయస్థానం కూడా వ్యాఖ్యానించింది. ఫారం7 ద్వారా ఓట్ల తొలగింపులో కూడా అక్ర మాలు జరుగుతున్నాయనే కాంగ్రెస్ ఆరోపణలు తెలంగాణాలో నిరూపితమైంది. హైదరాబాద్లో బిజెపికి చెందిన బిఎల్ఎ ఫారం7 ద్వారా వారి వ్యతిరేక ఓట్ల తొలగింపుకు ప్రయత్నిస్తున్నప్పుడు కేసు నమోదైంది. దేశంలో ఓటు చోరీపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ రుజువులతో సహా నిరూపిం చారు. అదే తరహాలో ఇప్పుడు సిఇసి జ్ఞానేశ్ కుమా ర్తో మరో ఇద్దరు కమిషనర్లు పలు అంశాలపై విభే దించడంతో ఎన్నికల సంఘంలో అవకతవకలపై అనుమానాలు రెట్టింపవడమే కాకుండా దీర్ఘకాలి కంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు నిజమని తేలాయి. ప్రజాస్వామ్యానికి కీలకమైన ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘం బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తుండడంతో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సీనియర్ నేత ప్రియాంక గాంధీ నేతృత్వంలో పార్టీ చేపట్టిన నిరస నలకు ఇతర పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాల నుండి భారీ స్పందన రావ దంతో బిజెపి ప్రభుత్వం అణిచేయాలనిప్రయత్నిస్తుంది .స్వయం ప్రతిపత్తిగల ఎన్నికల సంఘాన్ని మోడీ ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా భ్రష్టుపట్టిస్తోంది. డిసెంబర్ 2023లో ప్రధాన ఎన్ని కల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియా మక చట్టంలో బిజెపి ప్రభుత్వం మార్పులు చేస్తూ నియామక కమిటీ నుంచి భారత ప్రధాన న్యాయ మూర్తిని తొలగించి, ఆయన స్థానంలో కేంద్ర కేబి నెట్ మంత్రికి చోటు కల్పించింది. అనంతరం 2024లో జ్ఞానేశ్ కుమార్ను సిఇసిగా నియమించి సర్ తో సహా పలు వివాదాస్పద నిర్ణయాలకు ఆజ్యం పోసింది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘాన్ని సంస్కరించాలని, సిఇసి తక్షణమే రాజీ నామా చేయాలని, అక్రమార్కులపై చర్యలు తీసుకో వాలని డిమాండ్లతో నవంబర్ 1న ఢిల్లీలో 'ఓట్ బచావో దేశ్ బచావో ర్యాలీ నిర్వహించేందుకు పిలుపిచ్చింది. ఈ పోరాటంలో ఇతర పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి, యువజన, కార్మిక, రైతు సంఘాలు కూడా భాగస్వామ్యం అయితే మోడీ ప్రభుత్వం మెడ వంచక తప్పదు.

మంగపేట పరిధిలో పలువురిని పరామర్శించిన బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న

ములుగు జిల్లా మంగపేట అక్టోబర్31(మీడియా టుడే)



ఈరోజు మంగపేట మండలం అబ్బాయిగూడెం గ్రామానికి చెందిన శ్రీను రెడ్డి గారి తల్లి గారు అనారోగ్యంతో ములుగు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న గారు ఆసుపత్రికి చేరుకొని ఆమెను పరామర్శించారు.అదేవిధంగా తాడ్వాయి మండలం బీరెల్లి గ్రామానికి చెందిన వజ్జ వెంకన్న గారు డెంగ్యూ జ్వరంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఆయనను కూడా పరామర్శించారు.ఈ సందర్భంగా ఇరువురి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను కోరారు. బాధితులకు మనోధైర్యం కల్పిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ జంపన్న గారు తన సేవాభావాన్ని చాటుకున్నారు.

ఇందిరాగాంధీకి ఘన నివాళులు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 31



సైదాపూర్ మండల కేంద్రంలోని లస్మన్నపల్లి గ్రామపంచాయతీ పరిధిలో శనివారం సర్పంచ్ మ్యాకల స్వప్న-సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో భారత తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ 42వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశాభివృద్ధికి ఇందిరాగాంధీ ఎన్నో సంస్కరణలు చేపట్టారని, మహిళలు అన్ని రంగాల్లో రాణించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మ్యాకల రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బైరి రాజు, సహకార సంఘం డైరెక్టర్ పెసరి తిరుపతి, కుట్ల రవి, దాసరి మల్లయ్య, అందె వెంకటయ్య, కొంపెల్లి రాజిరెడ్డి, చిప్పబత్తిని శ్రీనివాస్, చింతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశ సమైక్యత, సమగ్రతల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యతా దినోత్సవం.

అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి.

ములుగు జిల్లా అక్టోబర్31(మీడియా టుడే)



దేశ సమైక్యత,సమగ్రతల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్.మహేందర్ జి. అన్నారు.జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.దేశాన్ని ఐకమత్యంగా ఉంచడంలో కృషిచేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవం గా నిర్వహించుకుంటున్నామని , దేశానికి దిశ, నిర్దేశం చేసిన ఆయన చిరస్మరణీయుడని అన్నారు.అనంతరం దేశ ఐకమత్యం,సమగ్రత,భద్రతను కాపాడటానికి స్వయంగా అంకిత మవుతానని,దేశ అంతర్గత భద్రతను పటిష్ట పరచడానికి స్వీయ తోడ్పాటు నందిస్తానని అదనపు కలెక్టర్ అధికారులు, ఉద్యోగుల చే రాష్ట్రీయ ఏక్తా దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు .ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

నల్లని రామయ్య పల్లి ఇందిరా గాంధీకి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 31



సైదాపూర్ మండల కేంద్రంలోని నల్లని రామయ్య పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి 42 వ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ అభివృద్ధికి ఇందిరాగాంధీ ఎన్నో సంస్కరణలు చేపట్టారని, మహిళలకు అన్ని రంగాల్లో రాణించాలని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. భారతదేశంలోని తొలి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ అందించిన సేవలు చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోతాయని దేశ సమగ్రత, సమైక్యత, ప్రజాస్వామ్యం, పరిరక్షణ కోసం ఆమె చేసిన ధైర్య సాహసాలు, తీసుకున్న సహా సోపేత నిర్ణయాలు దేశ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకామైనవి పేదలు, బడుగు బలహీన వర్గాల సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన కృషి అనుసరించిన విధానాలు దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని ముఖ్యంగా మహిళలకు రాజకీయా, ఆమె ఆశలు ప్రజాసేవ స్ఫూర్తిని కొనసాగిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు దేశ అభివృద్ధి కోసం అంకిత భావాలు తో పనిచేయాలని సామాజిక రంగంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి ఇందిరాగాంధీ నాయా కర్తవ్యం గొప్ప స్ఫూర్తినిచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 31):



నాగర్ కర్నూలు జిల్లా కేంద్రం కుమ్మెర ఆటో స్టాండ్ దగ్గర శనివారం ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ ఆవిష్కరించారు .అనంతరం వారు మాట్లాడుతూ1920లో ఆవిర్భవించిన ఏఐటీయూసీ ఈ దేశానికి పూర్తి స్వాతంత్ర్యం కావాలని పోరాటం చేసిన మొట్టమొదటి యూనియన్ అని ఆయన గుర్తు చేశారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. 1.గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి జీవో నెం. 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని .2. కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని .3. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని .4. కనీస వేతనం రూ. 26,000/- గా నిర్ణయించి అమలు చేయాలని . 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలి.5. పీఫ్ , ఈఎస్ఐ, గ్రాట్యూటీ పై ఉన్న సీలింగ్ ను ఎత్తివేయాలి. కనీస పెన్షన్ రూ. 10,000/- ఇవ్వాలి.6. ఎస్ పి ఎం లో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించి సమస్యలు పరిష్కరించాలి.7. సివిల్ సప్లై హమాలీ కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని .8. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని .9. ాజ ని ప్రభుత్వంలో విలీనం చేయాలని . సింగరేణికి నూతన బొగ్గు బావులు కేటాయించాలి.10. ఆటో, హమాలీ వంటి అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు అమలు చేయాలి.11.ూూా లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని 12.స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,13.ప్రతి నెల ఒకటో తేదీన వేతనం ఇవ్వాలని 14.ఆశ వర్కర్లకు కనీస వేతనం 26000/-ఇవ్వాలని ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలని,15.మిషన్ భగీరథ కార్మికులకు ాూ= ప్రకారం వేతనాలు ఇవ్వాలని చెల్లించాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాగర్కర్నూల్ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తుమ్మల శివుడు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సూర్య శంకర్ గౌడ్ ,ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఈర్ల హుస్సేన్,బండి లక్ష్మీపతి, ఎన్నుపోతుల రామస్వామి, వంకేశ్వరం శ్రీనివాసులు, కొత్త రామస్వామి, ఆటో నాయకులు కె విష్ణు, ఎండి,సర్దార్, గౌడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు,

మానవత్వం చాటుకున్న ఎల్లారెడ్డిపేట పోలీసులు



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 31 : ప్రజా రక్షణే కాదు.. ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం అందించడం కూడా పోలీసుల బాధ్యత అని నిరూపించిన ఎల్లారెడ్డిపేట పోలీసులు. వివరాల్లోకి వెళ్లితే ఎల్లారెడ్డిపేట మండలంలోని మొదటి బైపాస్ రోడ్డుపై శనివారం రోజు ఉదయం ఓ మహిళ అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో రోడ్డుపై కుప్పకూలిపోయింది. అదే సమయంలో విధి నిర్వహణలో భాగంగా అటుగా వెళ్తున్న బ్లూకోట్ పోలీస్ కానిస్టేబుల్ ప్రశాంత్, హోంగార్డు శ్రీనివాస్ చారిలు ఈ విషయాన్ని గమనించారు.వెంటనే స్పందించిన వారు ఏమాత్రం ఆలస్యం చేయకుండా మహిళ వద్దకు చేరుకుని మానవతా దృక్పథంతో ప్రథమ చికిత్స అందిస్తూ, ఆమె చేతులు, కాళ్లు రుద్దడంతో కొద్దిసేపటికే ఆ మహిళ స్పృహలోకి వచ్చింది. విధి నిర్వహణలో ఉన్నప్పటికీ తోటి మనిషి ప్రాణాపాయ పరిస్థితిలో ఉండటాన్ని గమనించి వెంటనే స్పందించిన కానిస్టేబుల్ ప్రశాంత్, హోంగార్డు శ్రీనివాస్ చారిల లను ఎల్లారెడ్డిపేట మండల ప్రజలు అభినందిస్తున్నారు.

కలెక్టరేట్లో రాష్ట్రీయ ఏక్తా దివస్

కార్యక్రమంలో పాల్గొని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మీడియా టుడే/ మేడ్చల్

మల్కాజ్గిరి జిల్లా: అక్టోబర్ 31



సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని రాష్ట్రీయ ఏక్తా దివస్ గా జరుపుకుంటున్నామని దేశ ఐకమత్యం, సమగ్రతకు ఆయన చేసిన కృషి మరువలేనిది అని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి మాలతితో కలిసి, రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా కలెక్టరేట్ అధికారులు, సిబ్బందితో ఈ మేరకు ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడడానికి అంకితభావంతో కృషి చేస్తామని, తోటి వారందరికి ఈ భావనను పెంపొందించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తానని, సర్దార్ వల్లభాయ్ పటేల్ దార్శనికతతో దేశానికి సమకూరిన అంతర్గత భద్రతను పటిష్టపరిచేందుకు తోడ్పాటును అందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ సీతారాం, ఆయా శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లి లో అన్నదానానికి 1,00116, విరాళం అందజేసిన ఇనకొండ చంద్రారెడ్డి

గజ్వేల్ అక్టోబర్ 31 మీడియా టుడే



సిద్దిపేట జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొమురవెల్లి ఆలయానికి హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త (మహాలక్ష్మి ఫ్రైడ్ ఫ్రైవేట్ లిమిటెడ్) ఇనకొండ చంద్రారెడ్డి కొమరవెల్లి ఆలయంలో అన్నదాన కార్యక్రమానికి 1,0011 రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున స్వామి అనుగ్రహం అందరిపై ఉండాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరూ దైవభక్తి సేవా గుణం కలిగి ఉండాలని అన్నారు.వారితో పాటు ప్రణీత రెడ్డి భావిక్ రెడ్డి అక్షిత రెడ్డి హర్షవర్ధన్ రావు లక్ష్మి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు వారిని స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మర్కుక్ మండల అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు వైద్య సేవలు అందించే బాధ్యతాయుతమైన వృత్తిలో ఉన్న, అధికారులు, సిబ్బంది తమ విధులను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని

జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి

వైష్ణవ్ అక్టోబర్ 31



కరీంనగర్,జిల్లాహుజరాబాద్ ప్రభుత్వ ఏరియాజిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడ ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలించి, రోగులకు ఆసుపత్రిలో అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి వార్డుకు వెళ్లి అక్కడ ఉన్న సౌకర్యాలు, సౌకర్యాల గురించి సూపరిండెంట్ డాక్టర్ రవీందర్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు అసిస్టెంట్ కలెక్టర్ హరి ప్రసాద్, హుజురాబాద్ ఆర్డీవో జల కుమారి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ హఫీయోద్దీన్ ఖాన్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రభుదాస్, తాసిల్దార్ జక్కని నరేందర్, కమిషనర్ బి కిషన్, కౌన్సిలర్ కోయల్ కార్ భారతి, తదితరులు పాల్గొన్నారు

మిర్యాలగూడలో మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి హనుమత్ దీక్ష మాలధారణ పోస్టర్ ఆవిష్కరణ



మిర్యాలగూడ, అక్టోబర్ 31 (మీడియా టుడే): మిర్యాలగూడ అంజనేయ స్వామి దేవస్థానంలో హనుమత్ దీక్ష గురు పీఠాధిపతులు కేతావత్ జయరాం గురు స్వామీజీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ గురు స్వాములు మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి హనుమత్ దీక్ష మాలధారణ కార్యక్రమ ఆవిష్కరణ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీలో భారీగా ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు



కూకట్‌పల్లి, అక్టోబర్ 31,(మీడియా టుడే ప్రతినిధి)

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీ రమ్యా గ్రౌండ్స్‌లో ఉమ్మడి హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓటు నమోదు చేసుకున్నారు.కాంగ్రెస్ నాయకులు రంగమోహన్, నలినీకాంత్, రవి, కళ్యాణ్, రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బండి రమేష్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి రాఘవేందర్, ప్రకాష్ ముదిరాజ్, సుధాకర్ రెడ్డి, తూము మనోజ్ కుమార్, ఇజాజ్, అస్లాం, ఫణిందర్, నవాజ్, సల్మాన్ పాషా, లక్ష్మణ్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల తొలగింపే లక్ష్యంగా సర్ కుట్ర

- జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

నాగర్‌కర్నూల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 31): నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్) ప్రక్రియకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాలని, సర్ ప్రక్రియలో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు, ఈ నిరసన కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు జగన్ అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలముల ప్రేమ్ కుమార్ (సింగ్ గురుదేవ్) మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు వెన్నెముక లాంటిదని, ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు వేసే హక్కును రాజ్యాంగం కల్పించిందని అన్నారు. అలాంటి ప్రజాస్వామ్య హక్కును పరిరక్షించాల్సిన ఎన్నికల సంఘం, ూ×= ప్రక్రియ పేరుతో ప్రజల్లో ఆందోళన కలిగించే పరిస్థితులను సృష్టించడం దురదృష్టకరమని విమర్శించారు, ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉన్నాయనే అనుమానాలు, ఓటరు జాబితాల్లో చిన్నచిన్న తప్పులు ఉన్నాయనే కారణాలతో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించే పరిస్థితులు ఏర్పడటం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు. ఎన్నికల జాబితాలను సరిదిద్దే పేరుతో నిజమైన ఓటర్ల హక్కులను హరించడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు, 2002 నాటి పాత ఓటరు జాబితాల్లో పేర్లు, ఇంటిపేర్ల స్పెల్లింగ్‌లో ఉన్న వ్యత్యాసాలను సాకుగా చూపుతూ ఓటర్లకు నోటీసులు జారీ చేయడం, తాతలు, ముత్తాతల గుర్తింపు పత్రాలను సమర్పించాలని కోరడం సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు, వృద్ధులు, నిరక్షరాస్యులు అవసరమైన పత్రాలను సమకూర్చుకోవడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు, అదేవిధంగా బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ ఓ) ద్వారా నిర్వహించాల్సిన ఈ ప్రక్రియలో తగిన శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం, పారదర్శకత తప్పనిసరిగా ఉండాలని అన్నారు. సరైన పర్యవేక్షణ లేకుండా ప్రక్రియ కొనసాగితే అర్హులైన ఓటర్ల పేర్లు పొరపాటున తొలగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు, దేశవ్యాప్తంగా లక్షలాది మంది అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే పరిస్థితి ఏర్పడితే అది భారత ప్రజాస్వామ్య చరిత్రలో అత్యంత దురదృష్టకరమైన పరిణామమవుతుందని అన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘమే ప్రజల్లో భయాందోళనలు సృష్టించే విధంగా వ్యవహరించడం తగదని విమర్శించారు, కాబట్టి సర్ ప్రక్రియలో చోటుచేసుకుంటున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా తొలగించకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఈ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని కోరారు, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను, ప్రజల ఓటు హక్కును పరిరక్షించేందుకు దేశ రాజధాని ఢిల్లీ తో సహా దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలో నిరంతరం ఏఐఎస్ఎఫ్ పోరాటం చేస్తుందని, ఈ సమస్యపై విద్యార్థి, యువజన, ప్రజాసంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా మరింత విస్తృతమైన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జగన్, సందీప్, మురళి, జ్ఞానేశ్వర్, యశ్వంత్, విజయ్, అరవింద్, శివ, పరమేష్, శివశంకర్, రాజేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫోక్సో కేసుల్లో ఇరుక్కుంటే జీవితాలు నాశనం

జిల్లా అదనపు న్యాయమూర్తి వెంకటేశ్వరరావు



కూకట్‌పల్లి, అక్టోబర్ 31(మీడియా టుడే ప్రతినిధి)

కూకట్‌పల్లి మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు శనివారం పల్లవి స్కూల్‌లో 'సురక్షిత్ బచ్పన్ అభియాన్' కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు న్యాయమూర్తి, ఫోక్సో కోర్టు ఇన్‌చార్జి జడ్జి ఎం. వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులపై లైంగిక దాడులను అరికట్టేందుకు ఫోక్సో చట్టాన్ని తీసుకొచ్చారని, ఈ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఫోక్సో కేసుల్లో దోషులుగా తేలితే జీవితాలు నాశనమవుతాయని హెచ్చరించారు. విద్యార్థులు సోషల్ మీడియా ప్రభావానికి లోనుకాకుండా చదువు, భవిష్యత్తు లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు.ఫోక్సో స్పెషల్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంతోష్ కుమారి మాట్లాడుతూ మంచి స్పర్శ, చెడు స్పర్శ గురించి విద్యార్థులు తెలుసుకోవాలని, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, భయపెట్టినా వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. అవసరమైతే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు ఫోన్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి సీఐ స్వామి గౌడ్, కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, కల్చరల్ సెక్రటరీ శ్రీలత, న్యాయవాది నిమ్మల శ్రీనివాస్, పల్లవి స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

107 సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన సంఘం

ఏఐటియుసి కార్మిక హక్కుల సంక్షేమం కోసం ఉద్యమించింది : ఏఐటియుసి



మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 31

107వ ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం వలిగొండ మండల కేంద్రంలో ఆటో, హమాలి యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జెండా ఎగరవేసిన మండల అధ్యక్షులు కనకబోయిన ఆంజనేయులు.ఏఐటియూసి మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంకి మహేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31 వ తేదీన ముంబాయి నగరం లో లాలా లాజపతి రాయ్ , డాంగ్ అధ్యక్షతన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఆవిర్భవించిందని, నాటి నుండి నేటి వరకు కార్మిక హక్కుల కోసం,వారి సంక్షేమం కోసం నిత్య పోరాటాలు కొనసా గిస్తూ కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం, ఇన్సూరెన్స్, ప్రమాద బీమా, గ్రాడ్యుటి, మెడికల్ లీవ్ ల, బ్యాంకింగ్ ఎల్ఐసి, రైల్వే ,ఆర్టీసీ, బి టి పి ఎస్ హెవీ వాటర్ ప్లాంట్,సింగరేణి, ఎన్ టి పి సి, ప్రైవేట్ కర్మాగారాల్లో కార్మికుల సంక్షేమ కోసం అనేక పోరాటాలు నిర్వహించి వారి హక్కులు కోసం నిరంతరం పోరాడిన సంఘం ఏఐటీయూసీ సంఘం అని అన్నారు. 107 సంవత్సరాల చరిత్రలో ఎన్నో పోరాటాల ద్వారా ఎన్నో హక్కులు కార్మికులు సాధించుకున్నారని వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక సంఘాల పై ఉందని అన్నారు.సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి హాజరై మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న అనేక హక్కులను నేడు కేంద్రశీ లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ 44చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా గా విభజించి ,కార్మిక హక్కులను కాల రాయాలని చూస్తుందని, దీనికోసం ఏఐటీయూసీ కార్మిక సంఘాలు పోరాడాల్సిన సమయం ఆసన్నమైనదన్నారు. ఈ ప్రభుత్వం ఈ చట్టాలను అమలు చేస్తే ,కార్మికుల హక్కులు కాల రాయబడతాయని, స్వతంత్ర పని విధానం ఉండదని, కనీసం 200 మంది లేనిదే యూనియన్ కూడా పెట్టుకోకూడదని నిబంధనలు అమలులో తీసుకొస్తున్నారని, చట్ట విరుద్ధమైన ఈ లేబర్ కోడ్ లు రద్దు చేసేంతవరకు కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమించి పోరాడాలని , ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగించాలని దీనికోసం కార్మికులు సన్నద్ధం కావాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియూసి అధ్యక్షులు సల్వాద్రి రవీందర్, ఏఐటియూసి మండల నాయకులు చొప్పరి వెంకటేశం, ఆదిమూలం రమేష్, నాసంచర్ల వెంకటేష్, ఆదిమూలం శ్రీకాంత్, జక్కుల వెంకటయ్య, ఇంజమూరి సాయిలు, తాల్క యాదయ్య, యాట నరసింహ, శ్యామల నరేష్, చంద్రమౌళి, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

సురక్ష బచ్‌పన్ అభియాన్

- బాలల హక్కులు POCSO చట్టం--2012పై న్యాయ అవగాహన సదస్సు



మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 31

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆదేశాల మేరకు, మాంటిస్సోరి హైస్కూల్, వలిగొండ ఆవరణలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు "సురక్ష బచ్‌పన్ అభియాన్ -- బాలల హక్కులు మరియు ూజూూ చట్టం--2012" అనే అంశంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జి. సబిత, సీనియర్ సివిల్ జడ్జి-కమ్-చైర్మన్, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, రామన్నపేట హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నప్పటి నుంచే తమ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, బాలల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సదస్సులో భాగంగా బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (ూజూూ ూష్--2012), గుడ్ టచ్--బ్యాడ్ టచ్, బాలల హక్కులు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, ఇంటర్నెట్ మరియు సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆపద సమయంలో సహాయం కోసం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ హెల్ప్‌లైన్ 112, న్యాయ సహాయం కోసం 15100 నంబర్లను సంప్రదించవచ్చని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సోషల్ మీడియాను విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, తమ భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి ఉపయోగించుకోవాలని, అనవసరమైన ఆకర్షణలకు దూరంగా ఉంటూ చదువుపై పూర్తి శ్రద్ధ చూపాలని సూచించారు. ఉన్నత విద్యను అభ్యసించి, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడంతో పాటు మంచి పౌరులుగా ఎదిగి సమాజ అభివృద్ధికి, దేశ పురోగతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అడ్వొకేట్ శ్రీ కొండూరు బాలరాజు గారులి ప్రిన్సిపాల్ థామస్ అబ్రహం,వలిగొండ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఏ. శ్రీకాంత్ రెడ్డి, అడ్వకేట్స్‌కునూరు శ్రీనివాస్, సోమ సతీష్ రెడ్డి, ప్యానెల్ అడ్వకేట్లు కనుగంటి శ్రీశైలం, అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుడు కురిమేటి యాదయ్య గారు, పారా లీగల్ వాలంటీర్ పాల్గొని విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జడ్జి బహుమతులను ప్రదానం చేశారు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. బాలల హక్కుల పరిరక్షణ, బాలల భద్రత, చట్టాలపై అవగాహన పెంపొందించడంలో ఇటువంటి న్యాయ అవగాహన కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఖాళీ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

అక్టోబర్ 31: జగిత్యాల జిల్లాలోని మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ (ఎంజేపిటిబిసిడబ్ల్యూఆర్ఈఐఎస్) పరిధిలో ఖాళీగా ఉన్న నాలుగు పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఇట్టి నియామకాల్లో భాగంగా అతిథి పేట్ (పురుషులకు ప్రాధాన్యత) పోస్టుకు బిపిఈడి అర్హత కలిగిన అభ్యర్థులు అర్హులు ఎంపికైన వారు బీర్‌పూర్ మెట్‌పల్లిలోని బాలుర గురుకుల పాఠశాలలో విధులు నిర్వహించాల్సి ఉంటుంది నెలకు 20 వేల రూపాయల వేతనం చెల్లిస్తారు అతిథి ఆరోగ్య పర్యవేక్షకులు (గెస్ట్ హెల్త్ సూపర్వైజర్ పురుషులకు ప్రాధాన్యత) పోస్టుకు బి ఎస్ సి నర్సింగ్ అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు ఎంపికైన వారు జగిత్యాల జిల్లాలోని ఎంజేపిటిబిసిడబ్ల్యూఆర్ విలీన బాలుర జూనియర్ కళాశాలలో విధులు నిర్వహించాల్సి ఉంటుంది నెలకు 20 వేల రూపాయల వేతనం చెల్లిస్తారు అతిథి జూనియర్ లెక్చరర్ (భౌతిక శాస్త్రం -- మహిళలకు మాత్రమే) పోస్టుకు ఎం ఎస్ సి ఫిజిక్స్ బిఈడి అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు అర్హులు రాజారంలోని ఎంజేపిటిబిసిడబ్ల్యూఆర్ విలీన బాలికల జూనియర్ కళాశాలలో విధులు నిర్వహించాల్సి ఉంటుంది నెలకు 27 వేల రూపాయల వేతనం చెల్లిస్తారు అతిథి టీజీటీ (గణితం -- మహిళలకు మాత్రమే) పోస్టుకు ఎం ఎస్ సి మాథమాటిక్స్ బి ఈడి తో పాటు టెట్ అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు పెగడపల్లి (గొల్లపల్లి)లోని బాలికల గురుకుల పాఠశాలలో విధులు నిర్వహించాల్సి ఉంటుంది నెలకు 24 వేల రూపాయల వేతనం చెల్లిస్తారు ఇట్టి పోస్టులకు సంబంధించిన నియామక కాలపరిమితి ఆరు నెలలు మాత్రమే ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ బయోడేటా (రెస్యూమ్) సంబంధిత విద్యార్హత ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులతో నవంబర్ 1 నుంచి నవంబర్ 3వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు ఎంజేపిటిబిసిడబ్ల్యూఆర్ విలీన బాలుర జూనియర్ కళాశాల జగిత్యాల జిల్లాలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు

ఇందిరాగాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళులర్పించిన మహేశ్వరం కాంగ్రెస్ నాయకులు



సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో । రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే అక్టోబర్ 31

న్యూస్: భారత తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరాగాంధీ వర్ధంతి, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శనివారం మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఇందిరాగాంధీ దేశ అభివృద్ధికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు చేసిన కృషి చిరస్మరణీయమని నాయకులు కొనియాడారు. అదేవిధంగా భారతదేశ ఐక్యత, సమగ్రత కోసం విశేష కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను స్మరించుకుంటూ ఆయనకు ఘన నివాళులర్పించారు. స్వాతంత్ర్యానంతరం దేశంలోని సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో పటేల్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారు గాల్ల లాజర్, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రోల్ల రాములు ముదిరాజ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణ గంటి సుభాష్, శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ పోతర్ల తిరుపతయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోతే యాదయ్య, రవి నాయక్, కటికల మైసయ్య ముదిరాజ్, పినామోని శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా నవంబర్ 2న బీజేపీ భారీ 'మహా పాదయాత్ర'

ముఖ్య అతిథిగా -కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరు

జిల్లా నుంచి వేలాదిగా తరలి రావాలి - ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి

పటాన్ చెరు ప్రతినిధి, అక్టోబర్ 31 :

రాజ్యాంగ సంస్థలను అప్రతిష్టపాలు చేస్తూ, స్వార్థ రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న దిగజారుడు, కుట్రపూరిత రాజకీయాలను తిప్పికొట్టే సమయం ఆసన్నమైందనిఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. ఈ నెల 2న బిజెపి ఆధ్వర్యంలో చేపట్టే మహా పాదయాత్ర కార్యక్రమ జిల్లా సన్నాహక సమావేశం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం రామచంద్రాపురంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అత్యున్నత రాజ్యాంగ సంస్థలను అడ్డంపెట్టుకుని కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న విష రాజకీయాలను, తప్పుడు ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజాస్వామ్య ముసుగులో సాగుతున్న అరాచకత్వాన్ని తుదిముట్టించడానికి ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై ముందుకు కదలాలన్నారు. ?దేశాన్ని భ్రష్టపట్టే కుట్రలను తిప్పికొట్టే ఈ మహా సంగ్రామానికి ఉక్కు సంకల్పం కలిగిన దేశ హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని తెలిపారు. జిల్లా నుంచి పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. నిజాం కాలేజ్ వద్ద ఉన్న బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి మొజంజాహీ మార్కెట్ వరకు పాదయాత్ర ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి,



జిల్లా ఇంచార్జి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రవీందర్, నరేన్ దేశ్‌పాండే తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ సేవలు, త్యాగాలు దేశ చరిత్రలో చిరస్మరణీయం

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ, అక్టోబర్ 31 (మీడియా టుడే):

భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన స్వర్గీయ ఇందిరా గాంధీ 42వ వర్ధంతి వేడుకలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో చిత్రపటానికి, పట్టణంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలు, చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. దేశ సమగ్రత, సమైక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆమె చూపిన ధైర్యసాహసాలు, తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు దేశ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన కృషి, సామాజిక న్యాయం కోసం అనుసరించిన విధానాలు భారతదేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని తెలిపారు. ముఖ్యంగా మహిళలు రాజకీయ, సామాజిక రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి ఇందిరా గాంధీ నాయకత్వం గొప్ప స్ఫూర్తినిచ్చిందన్నారు. ఆమె ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల సంక్షేమం, దేశాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఎస్పీ నివాళులు

- పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు

- దేశ సమగ్రతకు కట్టుబడి పనిచేస్తామని పోలీసుల ప్రతిజ్ఞ

భద్రాద్రి కొత్తగూడెం ,అక్టోబర్ 30(మీడియా టుడే):

జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం హేమచంద్రపురంలోని జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, భారతదేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని సంస్థానాలను ఏకీకృతం చేసి భారతదేశ సమగ్రత, ఐక్యతకు పునాది వేయడంలో పటేల్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన దృఢ సంకల్పం, నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.దేశ సమగ్రత, ఐక్యతను కాపాడటంలో పోలీసు వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని ఎస్పీ అన్నారు. ప్రజలకు న్యాయం అందించేలా, చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేలా ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీసింగ్‌లో క్రమశిక్షణ, నిబద్ధత, పారదర్శకతతో పాటు ప్రజల పట్ల గౌరవం ఎంతో ముఖ్యమని, ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.అనంతరం జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది



దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడేందుకు అంకితభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్య నాయక్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.లిఏకలవ్య పాఠశాలలో లోపాలపై కలెక్టర్ ఆగ్రహం..

శాంతినికేతన్ విద్యాలయంలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



మంథని, అక్టోబర్ 31 (మీడియా టుడే):

భారతదేశ ఐక్యతకు, సమగ్రతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను మంథని మండలం స్వర్ణపల్లిలోని శాంతినికేతన్ విద్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. విద్యార్థులకు జాతీయ ఐక్యత, సమగ్రత, దేశభక్తి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యాలయ కరస్పాండెంట్ కొరవేన రాజ్ కుమార్ మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశంలోని అనేక సంస్థానాలను ఏకం చేసి, భారతదేశ ఐక్యతకు బలమైన పునాది వేశారని పేర్కొన్నారు. ఆయన ధైర్యసాహసాలు, నాయకత్వ లక్షణాలు, దేశం పట్ల అంకితభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు అని, కులమతాలు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత, సేవాభావం వంటి విలువలను అలవర్చుకోవాలని రాజ్ కుమార్ అన్నారు. మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థుల్లో స్ఫూర్తి, సామాజిక బాధ్యత పెరుగుతాయని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను ఆచరణలో పెట్టి దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రధానోపాధ్యాయులు కొరవేన అవినాష్, ఉపాధ్యాయులు స్వామి, మానస, కిరణ్మయి, చంద్రముఖి పాల్గొన్నారు. విద్యార్థులకు సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత విశేషాలను వివరించి, జాతీయ ఐక్యతను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు.

జాతీయ ఐక్యతా వేడుకల్లో చిన్న ఓదాల సర్పంచ్ నాగుల శారద రాజయ్య

మంథని, అక్టోబర్ 31(మీడియా టుడే)



మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామ సర్పంచ్ నాగుల శారద రాజయ్య ఏక్తా దివస్ కార్యక్రమంలో పాల్గొనేందుకు గుజరాత్‌కు వెళ్లారు. జాతీయ ఐక్యత, సమగ్రతను చాటిచెప్పడంతో పాటు, భారతదేశ ఐక్యత కోసం విశేష కృషి చేసిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఆశయాలను స్మరించుకునే ఈ జాతీయ స్థాయి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఏక్తా దివస్ కార్యక్రమంలో పాల్గొనేందుకు మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామాన్ని ఎంపిక చేయడం ఆనందంగా ఉందని నాగుల శారద రాజయ్య తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా దేశ ఐక్యత, సమగ్రత, జాతీయ సమైక్యత ప్రాధాన్యతను తెలుసుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. అక్టోబర్ 31న నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా జాతీయ స్థాయిలో చేపట్టే కార్యక్రమాలు, వాటి ప్రాధాన్యతపై ప్రజాప్రతినిధులకు మరింత అవగాహన పెరుగుతుందని అన్నారు. దేశ ఐక్యతను బలోపేతం చేయడం, ప్రజల్లో జాతీయ భావాన్ని పెంపొందించడం లక్ష్యంగా నిర్వహించే ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. చిన్న ఓదాల గ్రామానికి ఈ అవకాశం లభించడం ప్రత్యేకంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యటనకు అవకాశం కల్పించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు నాగుల శారద రాజయ్య కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ స్థాయి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం గ్రామానికి గుర్తింపు తీసుకువచ్చే అంశమని అభిప్రాయపడ్డారు.

దేశ సమైక్యతకు కృషి చేద్దాం

కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 31 :

రాజనీతిజ్ఞుడు, ఉక్కు మనిషి అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో దేశ సమైక్యత, సమగ్రతను పెంచేందుకు అందరం కృషి చేద్దామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. శనివారం దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐడీఓసీలో జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు, సిబ్బంది చేత రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐకమత్యం భద్రతను కాపాడేందుకు అంకితమవుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. పటేల్ ముందు చూపు, కార్య దక్షతతో సంస్థానాలను దేశంలో విలీనం చేశారన్నారు. కుల మతాలు, ప్రాంతాలకు అతీతంగా అలాంటి మహనీయులు చూపిన బాటలో నడుస్తూ దేశ అభివృద్ధిలో అందరం పాలు పంచుకుందామని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్ఓ స్వామి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అందుబాటులో ఉండి.. సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల మండల రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 31



తహసీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలించారు. సేవలపై ఆరా తీశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కులం,ఆదాయం, నివాసం ఇతర ధృవీకరణ పత్రాల కోసం, రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే అర్జీదారులకు అందుబాటు లో ఉండి.. సేవలు అందించాలని సూచించారు. భూముల రీ సర్వే పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి.. పకడ్బందీగా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్‌పల్లి అక్టోబర్ 31
(మీడియా టుడే ప్రతినిధి)



కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్‌లో మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు వారిని మర్యాదపూర్వకంగా కలిసి జాతీయ ఐక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమగ్రత, ఐక్యత కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, యువభారత్ ప్రతినిధులు, కార్యకర్తలు, వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటును అర్హులైన ప్రతి ఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకోగలరు


రావుల శ్రీనివాస్ అక్టోబర్ 31
ఖమ్మం మీడియా టుడే:



మామిళ్లగూడెం 49వ డివిజన్ గ్రాడ్యుయేట్ సోదరి, సోదరులకు విజ్ఞప్తి: త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని 49వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మరియు కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మలిశెట్టి నితిన్ కుమార్ లు రామాలయం సెంటర్లో ఓటు నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య గమనిక: ఓటు నమోదు చివరి తేదీ 6 నవంబర్ 26, అర్హత 01 నవంబర్ 23 కంటే ముందు డిగ్రీ/గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు అర్హులు.గ్రాడ్యుయేట్లను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్లుగా నమోదు చేయించేలా శ్రద్ధ వహించాలి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులను ఓటర్లుగా గుర్తించే బాధ్యత మన అందరిదీ? ఓటు నమోదు సహాయం కోసం బిఎల్ఓ లను గాని, ఆన్ లైన్ లో గాని లేదా నేరుగా మమ్మల్ని సంప్రదించగలరు.దుద్దుకూరి వెంకటేశ్వర్లు ఎవశ్రీశ్రీ అశీ 9848 420 471..మలిశెట్టి నితిన్ కుమార్ ఎవశ్రీశ్రీ అశీ 800 86 70256.

ఉత్సాహంగా 'హాలోవీన్ 2026'

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 31 :



హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యా లయం, డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ వారు శనివారం 'ది ఫర్గాటెన్ ఫెయిర్ -- హాలోవీన్ 2026'ను ఎంతో ఉత్సాహంగా, పండుగ వాతావరణంతో నిర్వహించారు. భయానకమైన ఇతివృత్తాలు, సృజనాత్మకమైన వేషధారణలు, ఉత్సాహభరితమైన కార్యకలాపాల ద్వారా హాలోవీన్ యొక్క అసలు స్వరూపాన్ని ఈ కార్యక్రమం చాటింది. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు, హాలోవీన్ స్ఫూర్తితో కూడిన ఉత్తేజకరమైన దుస్తుల ద్వారా తమ సృజనాత్మకతను ఊహాశక్తిని ప్రదర్శిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులకు తమను తాము వ్యక్తీకరించుకోవడానికి, ఒకరితో మరొకరు మమేకమవ్వడానికి, ఉల్లాసభరితమైన ప్రాంగణ అనుభవాన్ని ఆస్వాదించడానికి ఒక అద్భుతమైన అవకాశాన్ని ఈ కార్యక్రమం కల్పించింది. దీనిని పలువురు విద్యార్థులు అభినందించి, ఇటువంటి ఆసక్తికరమైన, సృజనాత్మక విద్యార్థి కార్యకలాపాలను ప్రోత్సహించినందుకు విశ్వవిద్యాలయ యాజమాన్యానికి తమ కృతజ్ఞతలను తెలియజేశారు.

ఆంగ్ల ఉపాధ్యాయుడు కంబాల వెంకటేశ్వరరావు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది- సర్పంచ్ పాలకీ సురేష్



కోదాడ, అక్టోబర్ 31 (మీడియా టుడే)-:

కోదాడ మండలం పరిధిలో దోరకుంట గ్రామంలోని జడ్.పి.హెచ్. ఎస్ పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా ఎన్నో సంవత్సరాల పాటు విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ, ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన కంబాల వెంకటేశ్వరరావు పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు,పూర్వ విద్యార్థులు పాల్గొని వెంకటేశ్వరరావు సేవలను కొనియాడారు. విద్యార్థులకు ఆంగ్ల భాషపై పట్టు సాధించేలా బోధించడమే కాకుండా, క్రమశిక్షణ, నైతిక విలువలు, ఉన్నత ఆశయాలను అలవర్చడంలో ఆయన చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు.ఉపాధ్యాయ వృత్తి ద్వారా సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, పదవీ విరమణ అనంతరం కూడా ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కంబాల వెంకటేశ్వరరావు ని శాలువా, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలకీ సురేష్ ,హెడ్ మాస్టర్ లింగారెడ్డి,వార్డ్ మెంబర్ జాను పాఠశాల చైర్మన్ ఫాతిమా, అహ్మద్ పత్తిపాక రామ్మూర్తి, ఆరిఫ్, సైదులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి అంటే రోడ్లు వేయడమే కాదు

ప్రకృతిని కాపాడుకోవడం కూడా! -చెట్టు నరికితే నేల ఏడుస్తుంది - చెట్టు నాటితే భూమి నవ్వుతుంది

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 31:రామన్నపేట,ప్రతినిధి

గ్రామాల్లో అభివృద్ధి పేరుతో సీసీ రోడ్లు నిర్మించడం మంచి విషయమే,ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం అవసరమే,కానీ రోడ్ల నిర్మాణం కోసం ఏళ్ల తరబడి మనకు నీడనిచ్చిన చెట్లను నరికివేయడం ఎంతవరకు సమంజసం? ఒక చెట్టు పెరగడానికి ఎన్నో సంవత్సరాలు పడుతుంది,అది మనకు నీడను అందిస్తుంది, స్వచ్ఛమైన గాలిని ఇస్తుంది,పర్యావరణ సమతుల్యతను కాపాడుతుంది,నీడనిచ్చే చెట్టు,ప్రాణం ఇచ్చే దేవుడు,చెట్టు పెంచుదాం భూమిని బతికిద్దాం,ఒక మొక్క నాటు-లక్షల సంతోషాలు పండించు, అలాంటి చెట్టును కొన్ని నిమిషాల్లో తొలగించేస్తే,తిరిగి ఆ స్థాయికి ఎదగడానికి దశాబ్దాలు పడుతుంది. అభివృద్ధి పేరుతో మన భవిష్యత్తుకు అవసరమైన ప్రకృతిని మనమే నాశనం చేసుకుంటే,ఆ అభివృద్ధికి అర్థం ఏమిటి? ఈ విషయాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామాభివృద్ధి పనులు చేపట్టే ప్రతి ఒక్కరూ ఒక్కసారి ఆలోచించాలి.నా అభిప్రాయం ఏమిటంటే,గ్రామాల్లో సీసీ రోడ్లు వేయండి, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లండి.అదే సమయంలో సాధ్యమైనంతవరకు రోడ్డులో ఉన్న చెట్లను తొలగించకుండా,చెట్టు మొదలుకు తగినంత స్థలం వదిలి చుట్టూ రక్షణ రింగు ఏర్పాటు చేసి రోడ్డు నిర్మాణం చేపట్టండి. అయితే చెట్టు పెరుగుదలకు,నీరు చేరడానికి తగినంత స్థలం ఉండేలా సాంకేతికంగా కూడా జాగ్రత్తలు తీసుకోవాలి.చిన్నపాటి ఆలోచనతో ఎన్నో చెట్లను కాపాడుకోవచ్చు.మనం నిర్మించే రోడ్లు ప్రజలకు సౌకర్యాన్ని ఇస్తే,మనం కాపాడే చెట్లు భావితరాలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందిస్తాయి,సీసీ రోడ్లు మన



గ్రామానికి అభివృద్ధిని చూపించాలి, చెట్లు మన గ్రామానికి ప్రకృతి సౌందర్యాన్ని, జీవాన్ని అందించాలి. అభివృద్ధి,ప్రకృతి పరస్పర విరుద్ధమైనవి కావు, రెండింటినీ సమన్వయం చేసుకోవడమే నిజమైన గ్రామాభివృద్ధి!.రాపోలు నిర్మలానంసింహా నేత తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి,మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ సిరిపురం సోషల్ యాక్టివిస్ట్ వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

రామన్నపేటలో ఘనంగా 'నషా ముక్త్ భారత్' మినీ మారథాన్



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 31:రామన్నపేట,ప్రతినిధి

యువతను మాదకద్రవ్యాల (డ్రగ్స్) బారిన పడకుండా కాపాడేందుకు మరియు సమాజంలో అవగాహన కల్పించేందుకు రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో 'నషా ముక్త్ భారత్' (నష ముక్త యువ అభియాన్) కార్యక్రమం కింద మినీ మారథాన్ నిర్వహించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు సి. జగదీశ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి, మారథాన్‌ను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత ఆరోగ్యం పూర్తిగా దెబ్బతినడమే కాకుండా, కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు. డ్రగ్స్ అనేది యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసే ఒక మహమ్మారి అని అందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులందరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, సమాజంలో దీనిపై అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు .ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు సాగిన ఈ మినీ మారథాన్‌లో ఎన్.ఎస్.ఎస్ (ఎన్ ఎస్ ఎస్) విద్యార్థులు, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది మరియు స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని, "డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడదాం-దేశాన్ని కాపాడు కుందాం"అంటూ నినాదాలు చేస్తూ పట్టణ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు అశోక్ కుమార్,అశోక్ రెడ్డి మరియు కళాశాల అధ్యాపక సిబ్బంది ప్రసూన దేవి,పున్నారావు,మాలే వెంకటరెడ్డి,మందడి వెంకట్ రెడ్డి,నిర్మల, కవిత, నరసింహ రావు, రాజేశ్వరి,శ్రీకాంత్,నగేష్, కరుణ, ఉమారాణి,నాగమణి,పరుశురాముల ు,శ్రవణ్, నర్సయ్య, వెంకటయ్య, మరియు కాలేజీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్మిక హక్కులపై దాడులను తిప్పికొడదాం

పోరాటాలే ఏఐటీయూసీ చరిత్రకు వారసత్వం - ఘనంగా ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవం

మీడియా టుడే టీవీ రమణ 31/10/2026.

గార్ల:- కార్మిక హక్కులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడులను తిప్పికొట్టాలని అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) గార్ల మండల కార్యదర్శి మెదరమెట్ల గిరిప్రసాద్ అన్నారు. ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ గార్ల మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక గిరి ప్రసాద్ భవనంలో ఏఐటీయూసీ గార్ల మండల అధ్యక్షులు ధూపాటి జనార్ధన్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ గార్ల మండల కార్యదర్శి మెదరమెట్ల గిరిప్రసాద్. మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న కార్మికుల హక్కులు, గౌరవప్రదమైన జీవనం, సామాజిక న్యాయం అనే లక్ష్యాలతో ఆవిర్భవించిన ఏఐటీయూసీ నేడు 107వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటోందన్నారు. ఈ సందర్భంగా దేశ కార్మికవర్గానికి ఏఐటీయూసీ విప్లవాభివందనాలు తెలియజేస్తోందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికులు దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న హక్కులకు ముప్పుగా మారుతు న్నాయని ఏఐటీయూసీ ఆందోళన వ్యక్తం చేస్తోందన్నారు . సమ్మె హక్కు, సంఘటితమయ్యే హక్కు, ఉద్యోగ భద్రత, సామూహిక బేరసారాల హక్కులపై పరిమితులు విధించే ప్రమాదం ఉందని కార్మిక సంఘాలు హెచ్చరిస్తున్నాయన్నారు . ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాల విస్తరణ, శాశ్వత ఉద్యోగాల భర్తీలో నిర్లక్ష్యం, కనీస వేతనాల సమస్యలు, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర సామాజిక భద్రత అందకపోవడం కార్మికవర్గాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయన్నారు . కార్మికుల సంక్షేమం పేరుతో యాజమాన్యాలకు అనుకూలంగా విధానాలు రూపొందించకుండా, కార్మికుల హక్కులు మరియు జీవన భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తోందన్నారు. 106 ఏళ్ల పోరాట చరిత్ర కలిగిన ఏఐటీయూసీ కార్మికుల సంఘటిత శక్తితో అనేక హక్కులు, సంక్షేమ సదుపాయాల సాధనలో కీలక పాత్ర పోషించిందన్నారు. నేటికీ నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించాలని, కనీస వేతనాలను గౌరవప్రదమైన జీవనానికి సరిపడా పెంచాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీక రించాలని, ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, పెన్షన్, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతను ప్రతి కార్మికుడికి కల్పించాలని ఏఐటీయూసీ పోరాటం కొనసాగిస్తోందన్నారు . కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదికతో కలిసి దేశవ్యాప్త నిరసనలు, సమ్మెలు, ధర్నాలు, ర్యాలీలు నిర్వహిస్తూ కార్మికుల గొంతుకను



ప్రభుత్వానికి వినిపిస్తోందన్నారు . ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం కేవలం వేడుక కాదని, కార్మికుల హక్కుల కోసం సాగిన చారిత్రక పోరాటాలను గుర్తుచేసుకుని, నేటి సవాళ్లను ఎదుర్కొనేందుకు కార్మికులంతా ఐక్యంగా సంఘటితం కావాల్సిన సందర్భమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆటో రంగం నాయకులు భూక్యా పూల్ సింగ్, బాదం రాజేష్, రాంబాబు, బిల్డింగ్ రంగం నాయకులు తోకల పుల్లయ్య, చిటాకుల రాములు, పెయింటింగ్ రంగం నాయకులు బాసిపంగు శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షులు జంపాల వెంకన్న, తెలంగాణ గిరిజన సమైక్య జిల్లా నాయకులు భూక్యా హరినాయక్, రైతు నాయకులు కట్టెబోయిన పిచ్చయ్య, బిల్డింగ్ రంగం కార్మికులు రవి ,అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే కథనానికి స్పందన.. ఎర్రగుంట బస్తీ దవాఖానలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ!

- ప్రజా సమస్యను ముందుగానే వెలుగులోకి తెచ్చిన మీడియా టుడే ప్రత్యేక కథనం
- వైద్యుల గైర్హాజరు, రోగుల ఇబ్బందులపై గతంలోనే కథనం ప్రచురణ
- దవాఖానను సందర్శించి వైద్యుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- డీఎంహెచ్‌వో డాక్టర్ ఆనంద్‌కు ఫిర్యాదు.. వైద్యులు, సిబ్బంది విధులకు హాజరయ్యేలా చర్యలకు సూచన
- తనిఖీలతో సరిపెట్టకుండా పేదలకు నిరంతర వైద్య సేవలు అందించాలని ప్రజల విజ్ఞప్తి



మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 31:

ప్రజా సమస్యలను ముందుగానే గుర్తించి, వాటిని వెలుగులోకి తీసుకువచ్చి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే బాధ్యతాయుత జర్నలిజం లక్ష్యం. ఈ క్రమంలో ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ పరిధిలోని ఎర్రగుంట బస్తీ దవాఖానలో వైద్యుల గైర్హాజరు, రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వైద్య సేవల్లో నెలకొన్న సమస్యలపై మీడియా టుడే గతంలోనే ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. తాజాగా అదే దవాఖానను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ప్రజా సమస్యను ముందుగానే వెలుగులోకి తెచ్చిన మీడియా టుడే

ఎర్రగుంట బస్తీ దవాఖానకు వైద్యం కోసం వచ్చే పేద ప్రజలకు వైద్యులు అందుబాటులో లేకపోవడం, గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితులు, మందుల లభ్యత, సిబ్బంది విధుల నిర్వహణ వంటి అంశాలను మీడియా టుడే గత కథనంలో ప్రస్తావించింది. ప్రభుత్వ వైద్య సేవలపై ఆధారపడే సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజల ముందుకు తీసుకువస్తూ, సంబంధిత అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కథనం ద్వారా విజ్ఞప్తి చేసింది. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన సమస్యను ముందుగానే వెలుగులోకి తీసుకురావడంతో ఈ అంశం స్థానికంగా చర్చనీయాంశమైంది.

దవాఖానను పరిశీలించిన ఎమ్మెల్యే.. వైద్యుల తీరుపై అసంతృప్తి

ఇదిలా ఉండగా, శనివారం ఎర్రగుంట బస్తీ దవాఖానను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకస్మికంగా సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. తనిఖీ సమయంలో వైద్యులు అందుబాటులో లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యం కోసం వచ్చే పేద ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్యులు, సిబ్బందిపై ఉందని పేర్కొన్నారు.అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ ఆనంద్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసి, వైద్యులు క్రమం తప్పకుండా విధులకు హాజరయ్యేలా, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో మీడియా టుడే వెలుగులోకి తీసుకువచ్చిన సమస్యపై ప్రజాప్రతినిధి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది.

తనిఖీలతో సరిపెట్టవద్దు.. శాశ్వత పరిష్కారం కావాలి!

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం మీడియా బాధ్యత అయితే, వాటికి శాశ్వత పరిష్కారం చూపడం సంబంధిత ప్రభుత్వ శాఖల బాధ్యత. ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీతో ఎర్రగుంట బస్తీ దవాఖాన సమస్యపై మరోసారి అధికారుల దృష్టి పడింది. అయితే ఒక్కరోజు తనిఖీతోనే సమస్య పూర్తిగా



పరిష్కారమైనట్లు భావించకూడదు. వైద్యులు ప్రతిరోజూ విధులకు హాజరవుతున్నారా? రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా? నర్సింగ్, ఇతర సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్నారా? అనే అంశాలపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాల్సిన అవసరం ఉంది.

పేదలకు మెరుగైన వైద్యం అందేదెప్పుడు

ఎర్రగుంట బస్తీ దవాఖాన సమస్యపై వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో ఎప్పుడు స్పందిస్తారు? ఎమ్మెల్యే చేసిన ఫిర్యాదుపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు? పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ఎప్పటి నుంచి అందుబాటులోకి వస్తాయి? అనే ప్రశ్నలు స్థానిక ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. దవాఖానలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, అవసరమైన మందులు నిరంతరం అందుబాటులో ఉండేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజల సమస్యలను ముందుగానే గుర్తించి వెలుగులోకి తీసుకురావడం, వాటి పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లడం మీడియా టుడే లక్ష్యం. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే వరకు ఎర్రగుంట బస్తీ దవాఖాన సమస్యపై మీడియా టుడే తన దృష్టిని కొనసాగించనుంది.

పెన్షనర్స్ భవన్‌లో 42వ సామూహిక జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గాయత్రి బ్యాంక్ ప్రతినిధులు

కోదాడ, అక్టోబర్ 31 (మీడియా టుడే)-:

కోదాడ పెన్షనర్స్ భవన్‌లో టి ఎస్ జి ఆర్ ఈ ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన 42వ సామూహిక జన్మదిన వేడుకల్లో గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన గాయత్రి బ్యాంక్ రీజినల్ హెడ్ శ్రీ పున్న సత్యం కోదాడ బ్రాంచ్ మేనేజర్ కుర్ర కిషోర్ ,మరియు బ్యాంక్ సిబ్బంది జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న పెన్షనర్లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రీజినల్ హెడ్ శ్రీ పున్న సత్యం మాట్లాడుతూ, గాయత్రి బ్యాంక్ అందిస్తున్న వివిధ బ్యాంకింగ్ సేవలు, సేవింగ్స్ ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు మరియు వాటి ప్రయోజనాల గురించి పెన్షనర్లకు వివరించారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు తమ పొదుపు మొత్తాలను సురక్షితంగా ఉంచుకోవడంతో పాటు, బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల ప్రయోజనాలను వినియోగించుకోవాలని సూచించారు .అలాగే ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే గాయత్రి బ్యాంక్ ప్రధాన లక్ష్యమని, పెన్షనర్లు మరియు సీనియర్ సిటిజన్లకు బ్యాంకింగ్ సేవల విషయంలో ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ జి ఆర్ ఈ ఏ కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు కార్యదర్శి పందిరి రఘు వర ప్రసాద్,

ఆర్థిక కార్యదర్శి శ్రీ తమ్మనబోయిన వీరబాబు, ఇతర ప్రతినిధులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

నవంబర్ 1 నుండి 9 వరకు నిర్వహించనున్న అమరవీరుల సంస్కరణ సభలో భాగంగా అన్ని గ్రామాలలో అమరవీరులకు నివాళులు అర్పిస్తూ గ్రామ గ్రామాన ఎర్రజెండాలు ఎగరవేయండి

మీడియా టుడే టీవీ రమణ 1/11/2026



సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పోట్ల రామనర్సయ్య 50వ వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ లో జరిగే సభను జయప్రదం చేయండి. మండల కేంద్రంతో పాటు సత్యనారాయణపురం, ముల్కనూరు, చిన్న కిస్టాపురం గ్రామాలలో అమరవీరుల సంస్కరణ సభల పోస్టర్ల ఆవిష్కరణ. న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకులు జడ సత్యనారాయణ, గార్ల మండల కార్యదర్శి జి సక్రుపోస్టర్ల ఆవిష్కరణ అనంతరం వారు మాట్లాడుతూ దోపిడి పీడన అసమానతలు లేని నూతన సమాజం కోసం భారత విప్లవ ఉద్యమంలో అనేకమంది అమరులు అయ్యారు అని వారన్నారు, ఈ సందర్భంగా నవంబర్ 1 నుంచి 9 వరకు గ్రామ గ్రామాన సంస్కరణ సభలను నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు సూత్రపు మనోహర్, జడ ఐలమ్మ, మాలోత్ మాన్య, వాంకుడోత్ కొండయ్య, శ్రీను, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బి మధు, పి ఓ డబ్ల్యు నాయకులు బి రాధ, ఎం భారతి, ఏఐకేఎంఎస్ నాయకులు వి సక్రు, జి రమణ, కె యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే
అక్టోబర్ 31:రామన్నపేట,ప్రతినిధి



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. జాతీయ సేవా పథకం,మై భారత్ కేంద్రం,యాదాద్రి భువనగిరి జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్.రత్న మంజుల మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులుగా, భారత తొలి ప్రధానిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ నిర్వహించిన పాత్ర ఎప్పటికీ మరువలేనిదని అన్నారు.అకడమిక్ కోఆర్డినేటర్,చరిత్ర విభాగాధిపతి డాక్టర్ డి.కిషన్ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో చెప్పుకోదగిన బార్డోలి ఉద్యమం విజయవంతం కావడానికి పటేల్ గావించిన కృషి చాలా గొప్పదని, భారతదేశంలోని 500 పైగా సంస్థానాలను విలీనం గావించడంతోపాటు హైదరాబాద్ సంస్థానం విలీనం కావడానికి కూడా ఎంతో కృషి చేసిన మహనీయుడని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతుల్ని ప్రదానం చేశారు.పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకందరికీ ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్.జె.చిన్నబాబు, డాక్టర్.జి. సునీతతో పాటు అధ్యాపకులు డాక్టర్ పి. వెంకటేశ్వరరావు,డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, డాక్టర్ సిహెచ్.వెంకట్ గౌడ్, ఎం.అనిత,డాక్టర్ ఎం. రవీందర్ రావు,డాక్టర్ రాచమళ్ల శ్రీను,అమర్, నరేష్,రాంబాబు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మహేశ్వరంలో ఘనంగా ఏఐటీయూసీ

106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సన్నాయి హనుమంతరావు ।
జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే



మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పి. దేవేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెండా ఆవిష్కరణతో పాటు కార్మికుల సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దత్తు నాయక్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. కార్మికులంతా ఐక్యంగా ఉండి తమ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. దేవేందర్ గౌడ్, కొమ్మగల రాజు, సీనియర్ నాయకులు బ్రహ్మచారి, మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీశైలం, కోటేష్, రాజు, యాదగిరి, ప్రవీణ్, మల్లేష్, పప్పు అలీ, బాలరాజు, ఎన్. రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కు కంప్యూటర్లు అందచేత

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 31:రామన్నపేట,ప్రతినిధి



గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించాలనే లక్ష్యంతో హైదరాబాద్ యూత్ అసెంబ్లీ ఎక్స్ వై ఏ ఎక్స్ వి క్వాలిటీ (ఇూూ ఱఒ× లోని ూుఖూూ×ర్)వారి ఆధ్వర్యంలో పాఠశాలకు రెండు కంప్యూటర్ లు అందచేశారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ గర్ధాస్ విక్రమ్, ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, పంచాయతి కార్యదర్శి వి. నరేందర్,సంస్థ ప్రతినిధులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు,మాజీ ఉపసర్పంచ్ గర్ధాస్ వెంకటేష్,మెకల నరేందర్, గర్ధాస్ శ్రీకాంత్,గర్ధాస్ సాయి తదితరులు పాల్గొన్నారు.

15 మందితో ప్రారంభమై 170 మందికి ఉపాధి

విశ్వాస్ సెక్యూరిటీ ఫోర్స్ ప్రస్థానం




మణుగూరు ,అక్టోబర్ 31(మీడియా టుడే):

సింగరేణి మణుగూరు ఏరియా సెక్యూరిటీ విభాగానికి అనుబంధంగా పనిచేస్తున్న విశ్వాస్ సెక్యూరిటీ ఫోర్స్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు శనివారం సెక్యూరిటీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కట్ల శ్రీనివాస్, అధికారులు, పర్మినెంట్, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు, సూపర్‌వైజర్ల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.2003లో అప్పటి జీఎం, మాజీ డైరెక్టర్ (ఆపరేషన్స్) జె.వి. దత్తాత్రేయులు ప్రోత్సాహంతో, అప్పటి పర్సనల్ మేనేజర్ వి.ఎస్.ఆర్. మూర్తి సహకారంతో ఎస్.డి. నాసర్ పాషా, జట్టి నాగమల్లేశ్వరరావు ఆలోచనల మేరకు విశ్వాస్ యూత్ వెల్ఫేర్ సొసైటీగా ఈ సంస్థ ప్రారంభమైంది. సింగరేణి కార్మికుల సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమం, ఉచిత వైద్య శిబిరాలు వంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యమైన సంస్థ అనంతరం విశ్వాస్ సెక్యూరిటీ ఫోర్స్‌గా రూపాంతరం చెందింది.15 మందితో ప్రారంభమైన ఈ సంస్థలో ప్రస్తుతం సింగరేణి భూ నిర్వాసితులు, కార్మికుల పిల్లలు, స్థానికులు కలిపి సుమారు 170 మంది సెక్యూరిటీ గార్డులుగా ఉపాధి పొందుతున్నారు. ప్రారంభ దశలో సహకరించిన సెక్యూరిటీ అధికారి బానయ్య, కార్మిక సంఘాల నాయకులు, అప్పటి కమిటీ సభ్యులు, నీనియర్లకు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఖాకీ యూనిఫాంలో ఈసారి వ్యవస్థాపక దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సింగరేణి ఆస్తుల పరిరక్షణలో పర్మినెంట్ గార్డులతో పాటు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సేవలు కూడా ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రతి గార్డు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. విశ్రాంత డైరెక్టర్ (ఆపరేషన్స్) జె.వి. దత్తాత్రేయులు, వి.ఎస్.ఆర్. మూర్తి ఫోన్ ద్వారా సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో జూనియర్ ఇన్‌స్పెక్టర్ విజేందర్, జమేదార్ రాజశేఖర్, సూపర్‌వైజర్లు డి. సుధాకర్, రామ్ అవతార్, షేక్ రబ్బాని, పర్మినెంట్, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు, తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్టలో ఘనంగా స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర అక్టోబర్ 31



ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించి ప్రసిద్ధ శైవ క్షేత్రమైన కీసరగుట్ట శ్రీ భవాని శివ దుర్గ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమ్రోగింది.

పౌర హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి

అనంతగిరి అక్టోబర్ 31 మీడియా టుడే-:




అనంతగిరి: మండలంలోని వెంకటరామపురం గ్రామ నాలుగో వార్డులో సివిల్ రైట్స్ యాక్ట్ సందర్భంగా పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోల్లి కొండ జయరాజు, డిప్యూటీ తహశీల్దార్, అనంతగిరి ఏఎస్ఐ జానీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కుల, మత, వర్గ వివక్షకు తావులేకుండా సమానత్వం, సామాజిక న్యాయం పాటించాలని తెలిపారు. పౌర హక్కులకు భంగం కలిగితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. చట్టాలపై అవగాహనతోనే సమాజంలో సమానత్వం, సామరస్యం సాధ్యమవుతాయని పేర్కొన్నారు.

భారతదేశ ఉక్కు మహిళ ఇందిరాగాంధీ

సంక్షేమం, అభివృద్ధికి మారుపేరు ఇందిర పాలన..

ఇందిరా గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో కాంగ్రెస్ పాలన : నీలం మధు ముదిరాజ్..

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 31 :



తన పరిపాలన దక్షతతో భారత దేశ ఉక్కుమహిళగా పేరుగాంచిన వీరవనిత మాజీ ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం ఇందిరాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని చిట్కూల్ లోని ఆయన నివాసంలో, దేశ ప్రజలకు ఆమె అందించిన సంక్షేమాని స్మరించుకుంటూ ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పేదలకు సంక్షేమం, అభివృద్ధిని దగ్గరికి చేసి భారతీయుల గుండెలో పదిలంగా నిలిచిపోయారని తెలిపారు. ఆనాడు ఆ మహానేత ముందు చూపుతో చేపట్టిన సంక్షేమ పథకాల ఫలితంగా దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఇందిరమ్మ పాలన స్ఫూర్తితో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తుందని వివరించారు.

ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

రైతు వేదికలో ఆయిల్ ఫామ్ రైతుల సమావేశం

కోదాడ, అక్టోబర్ 31 (మీడియా టుడే):



కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామ పంచాయతీ రైతు వేదికలో కోరమాండల్ సంస్థ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ రైతుల సమావేశం నిర్వహించారు. గ్రామ వీఈవో అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ అధికారులు, వివిధ మండలాలకు చెందిన ఆయిల్ ఫామ్ రైతులు, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గుడిబండ గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు చేపట్టే రైతులు ప్రారంభ దశ నుంచే వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని తెలిపారు. ముందుగా భూసార పరీక్షలు చేయించుకొని, సాగుకు అనుకూలమైన భూమిలోనే మొక్కలు నాటుకోవాలని సూచించారు. మొక్కలు నాటిన తర్వాత వాటిని సరైన పద్ధతిలో సంరక్షిస్తూ, అధికారుల సూచనలను పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. పంటకు వచ్చే తెగుళ్లు, ఇతర సమస్యలపై ఎప్పటికప్పుడు ఆయిల్ ఫామ్, వ్యవసాయ అధికారులను సంప్రదించి తగిన సలహాలు తీసుకోవాలని రైతులకు సూచించారు. పంట నష్టాలను నివారించుకొని అధిక దిగుబడులు సాధించడం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సర్పంచ్ ఆకాంక్షించారు.

శీలంనర్సింహారావుపార్థీవదేహానికి నివాళులర్పించినకందాళ ఉపేందర్ రెడ్డి

నేలకొండపల్లి అక్టోబర్ 31 మీడియా టుడే ప్రతినిధి



నేలకొండపల్లిగ్రామ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి భర్త నర్సింహారావు పార్థీవదేహానికి నివాళులర్పించి, పూలమాలలు వేసి,ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ ఖమ్మంజిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధుసూదన్. సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య.పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి. నేలకొండపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య. పైనంపల్లి సొసైటీ చైర్మన్ డాక్టర్ నాగు బండి శ్రీనివాసరావు. నాయకులు హుస్సేన్. మరి కంటి ధనలక్ష్మి. బి ఆర్ ఎస్ పార్టీ కార్మిక విభాగం ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు కాసాని నాగేశ్వరరావు. తిరుమలాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మదనపు ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు.

ముటాపురంలో మహిళ సమైక్య.రెండవభవనానికి శంకుస్థాపన

నేలకొండపల్లి అక్టోబర్ 31 మీడియా టుడే ప్రతినిధి



నేలకొండపల్లిమండల పరిధిలోనిమోటాపురం గ్రామంలోశనివారం మహిళా సమైక్య రెండవ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ ప్రసాద్. మోటాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి పిట్ట నాగ స్వరూపరెడ్డి. మోటాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ ఏలూరు రామారావు. కాంగ్రెస్ పార్టీ మోటాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లినేని వెంకటేశ్వర్లు. మోటాపురం లిఫ్ట్ చైర్మన్ నంబూరి ప్రసాద్. కట్ట రాజేష్. గ్రామ దీపికలు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

- వనం ఉపేందర్ - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 31:రామన్నపేట,ప్రతినిధి



నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండలో జరిగే అఖిలభారత 36వ రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కక్కిరేణి గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలతో రైతాంగం అనేక సమస్యలు ఎదుర్కొంటోందని,రైతుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం జరిగే జాతీయ మహాసభలకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు వేముల సైదులు, శాఖ కార్యదర్శి కన్నబోయిన యాదయ్య, రైతులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి,యాదయ్య, శ్రీను,భిక్షం,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

దేశ ఐక్యత, సమగ్రతకు పటేల్ చేసిన కృషి చిరస్మరణీయం

రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , అక్టోబర్ 31



సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని సంస్థానాలను విలీనం చేసి అఖండ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఆయన దూరదృష్టి, నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.పటేల్ ఆలోచనలు, ఆశయాలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, ముఖ్యంగా యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని దేశ ఐక్యత, సమగ్రత పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరూ భారతీయులమనే భావనతో ఐకమత్యంగా ఉండాలని, జాతి ఐక్యతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయడమే సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు అర్పించే నిజమైన నివాళి అని ఎస్పీ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, ఆర్.ఐ లు సురేష్, రమేష్ సిఐ లు శ్రీనివాస్, నాగేశ్వరరావు, మధుకర్, ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో 5 వేల మంది విద్యార్థులతో భారీ ర్యాలీ



కూకట్‌పల్లి, అక్టోబర్ 31మీడియా టుడే ప్రతినిధి

భారతరత్న, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛ భారత్ అభియాన్ చైర్మన్ మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 5 వేల మంది పాఠశాల, కళాశాల విద్యార్థులతో భారీ దేశభక్తి ర్యాలీ నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం నుంచి స్వామి వివేకానంద విగ్రహం వరకు జాతీయ జెండాలు చేతబట్టి, భారత్ మాతాకీ జై నినాదాలతో విద్యార్థులు ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథులుగా హాజరై సర్దార్ పటేల్ దేశ సమగ్రత, ఐక్యత కోసం చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వక్తలు అమోగ్ దేశపతి, నవత యువత బాధ్యతలు, పటేల్ ఆశయాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మాధవరం కాంతారావు మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయుల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని, విద్యార్థుల్లో దేశభక్తి, సేవాభావం పెంపొందించడమే తమ లక్ష్యమని తెలిపారు.

ఉత్తమ్ దంపతుల సహకారంతో గ్రంథాలయ అభివృద్ధి కృషి చేస్తా

జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి

నడిగూడెం, అక్టోబర్31 మీడియా టుడే;



రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల సహకారంతో నడిగూడెం గ్రంథాలయ అభివృద్ధికి సహకరి స్తారని సూర్యాపేట జిల్లా గ్రంథా లయ చైర్మన్ వంగవీటి రామా రావు అన్నారు.శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను,గ్రంథాలయ పరిసర ప్రాంతాలను,రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం స్థానిక సర్పంచి దున్నా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రంథాలయంలో మౌలిక వసతుల ఏర్పాటు,ప్రహరీ గోడ నిర్మాణం వంటి అంశాలను మంత్రి ఉత్తమ్ దంపతుల దృష్టికి తీసుకువెళ్ళి గ్రంథాలయ అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు.అనంతరం భారతదేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని సర్పంచ్ దున్నా శ్రీనివాస్,స్థానిక నాయకులతో కలిసి పూలమాలలేసి నివాళు లర్పించారు. గ్రంథాలయ పరిశీలనకు వచ్చిన చైర్మన్ ను సర్పంచ్,స్థానిక నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రంథాలయంలో బాలిక వసతులు కల్పించాలని సర్పంచ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు చైర్మన్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి, సర్పంచుల పోరం మండల కన్వీనర్ బూత్కూరి వెంకటరెడ్డి, వేణుగోపాలపురం సర్పంచ్ వేల్పుల సోమయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,పల్లపు శ్రీనివాస్, బడేటి వెంకటేశ్వర్లు, చిల్లంచర్ల సత్యనారాయణ, బాణాల నాగరాజ్,గుండు విజయ రామారావు,దున్నా లింగయ్య,కత్తి విజయ్,కాసాని గోపీనాథ్, శ్రీరాముల శ్రీనివాస్,బీరవల్లి తరుణ్ రెడ్డి,అల్తాఫ్ హుస్సేన్, శ్రీరాముల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మునగాల సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన పందిరి నాగిరెడ్డి


శాంతిభద్రతల పరిరక్షణకు, మత్తు పదార్థాల నియంత్రణకు కృషి చేయాలని విజ్ఞప్తి

మునగాల,అక్టోబర్ 31 (మీడియా టుడే):



ఇటీవల మునగాల సీఐగా బాధ్యతలు స్వీకరించిన కె. ప్రతాప లింగంను శనివారం మునగాల పోలీస్ స్టేషన్‌లో కోదాడ ఎంఎస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీఈఓ ఎస్.ఎస్. రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, యువతను పెడదారి పట్టిస్తున్న గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, సరఫరా నియంత్రణకు కృషి చేయాలని సీఐని కోరారు.అదేవిధంగా 2027లో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క పట్టభద్రుడు ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని కోరుతూ కరపత్రాన్ని సీఐకి అందజేశారు.

కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి



కూకట్‌పల్లి, అక్టోబర్ 31 (మీడియా టుడే ప్రతినిధి)

సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ-2 శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్, వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, నిర్వహణ, రికార్డులు, అధికారుల పనితీరు, ట్రాఫిక్ విధుల అమలు తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. విధుల నిర్వహణలో సిబ్బంది క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా రహదారులపై వాహనాల రాకపోకలు సాఫీగా సాగేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీసీపీ ట్రాఫిక్-2 వీరన్న, కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీ గిరిప్రసాద్, ట్రాఫిక్ సీఐ తిమ్మప్ప, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దేశ ఐకమత్యం, సమగ్రతకు పటేల్ కృషి చిరస్మరణీయం

రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా

ప్రతిజ్ఞ చేయించిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి,(పన్నాల. వివేకానంద రెడ్డి)అక్టోబర్ 31:

దేశ ఐకమత్యం, సమగ్రతను కాపాడటంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మరువలేనిదని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా శనివారం కలెక్టరేట్‌లో అధికారులు, సిబ్బందితో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు.

దేశ సమగ్రతకు కట్టుబడి ఉండాలి:

కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి మాలతితో కలిసి అదనపు కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడేందుకు అంకితభావంతో కృషి చేస్తామని, తోటి వారిలోనూ ఐక్యతా భావాన్ని పెంపొందించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తామని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దార్శనికతతో దేశానికి సమకూరిన అంతర్గత భద్రతను మరింత పటిష్టం చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి సీతారాం, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలి : మొక్క బిక్షపతి.

నడిగూడెం, అక్టోబర్31. మీడియా టుడే:



2023 సంవత్సరం లోపు డిగ్రీ పూర్తి చేసుకున్న పట్టభద్రులందరూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదు చేసుకోవాలని నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి కోరారు.శనివారం నడిగూడెం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో పాత్రికే యులతో సమావేశంలో మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటును సద్వినియోగం చేసుకు నేందుకు గ్రాడ్యుయేట్స్ అందరూ ఈ నెల ఆరవ తేదీ లోపు ఓటు నమోదు చేసుకోవాలని కొరారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు సుమారు 70 వేల పైన ఉద్యోగాల నియామకాలు చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వానికి అండగా గ్రాడ్యుయేట్స్ నిలబడి నల్లగొండ, ఖమ్మం,వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో పోటీ చేస్తున్న రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని గ్రాడ్యుయేట్లను కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు దున్నా శ్రీనివాస్,భూత్కూరి వెంకటరెడ్డి,వేల్పుల సోమయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, పల్లపు శ్రీనివాస్, బడేటి వెంకటేశ్వర్లు, దున్నా లింగయ్య,బాణాల సతీష్ కుమార్,గుండు విజయ రామారావు,కత్తి విజయ్,బీరవల్లి తరుణ్ రెడ్డి, శ్రీరాముల ఈశ్వర్,మాతంగి మాధవరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కన్నీటి కష్టాల్లో కలం యోధుడు

ఎన్నో కథనాలు రాసిన కలం యోధుడికి ఎన్ని కష్టాలో

కోదాడ, అక్టోబర్ 31 (మీడియా టుడే)-:



ఎనిమిదేళ్లుగా కిడ్నీ వ్యాధితో పోరాటం.. ◊గుండెకు శస్త్రచికిత్స పూర్తయినా.. ◊కిడ్నీ మార్పిడి కోసం ఎదురుచూపు ఆపరేషన్‌కు ◊రూ.20 లక్షలు అవసరం.. దాతల సాయం కోసం వేడుకోలునిత్యం ప్రజా సమస్యలపై కలం కదిపే ఓ జర్నలిస్ట్ నేడు తన ప్రాణాలను కాపాడుకునేందుకు దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నాడు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండాల్సిన వ్యక్తి.. ఎనిమిదేళ్లుగా కిడ్నీ వ్యాధితో పోరాడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమ వుతున్నాడు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన ఆవుల మల్లికార్జునరావు దీనస్థితి పలువురిని కలచివేస్తోంది.మధ్యతరగతి కుటుంబానికి చెందిన మల్లికార్జునరావు జర్నలిస్టుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. సుమారు ఎనిమిదేళ్ల క్రితం కిడ్నీ వ్యాధి బారిన పడటంతో ఆయన జీవితం ఒక్కసారిగా తలకిందులైంది. కిడ్నీ ఫెయిల్యూర్‌తో ఆరోగ్యం క్షీణించడంతోపాటు అదే సమయంలో గుండెలో రంధ్రం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. కిడ్నీ మార్పిడి కోసం జీవన్‌దాన్ పథకం కింద దరఖాస్తు చేసుకున్నప్పటికీ గుండె సంబంధిత సమస్య కారణంగా రిజిస్ట్రేషన్ సాధ్యం కాలేదు.

ఒక ఆపరేషన్ పూర్తయింది.. మరో పరీక్ష ఎదురైంది

గుండె సమస్యకు ఇటీవల శస్త్రచికిత్స చేయించుకోగా సుమారు రూ.3 లక్షలు ఖర్చయ్యాయి. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని గుండె ఆపరేషన్ పూర్తి చేసుకున్న ఆయనకు ఇప్పుడు కిడ్నీ మార్పిడి రూపంలో మరో పెద్ద సవాలు ఎదురైంది. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సకు సుమారు రూ.20 లక్షలు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే వైద్య ఖర్చులతో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబానికి ఇంతటి భారీ మొత్తాన్ని సమకూర్చుకోవడం భారంగా మారింది.

నాన్న కోసం ఎదురుచూస్తున్న చిన్నారులు..

మల్లికార్జునరావు తల్లి, భార్య, ఇద్దరు చిన్నారులు ఆయనపైనే ఆధారపడి జీవిస్తున్నారు. కుటుంబానికి అండగా నిలవాల్సిన ఆయన అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓవైపు ఆరోగ్య సమస్యలు.. మరోవైపు ఆర్థిక ఇబ్బందులు.. ఇంకోవైపు తనపై ఆధారపడిన కుటుంబ భవిష్యత్తు ఆయనను కలవరపెడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో దాతలు, దయార్ద్ర హృదయులు స్పందించి కిడ్నీ మార్పిడి చికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని మల్లికార్జునరావు వేడుకుంటున్నారు.దాతలు తమకు తోచిన సహాయాన్ని గూగుల్ పే నంబర్ 9010201870కు లేదా ఎస్‌బీఐ కోదాడ మెయిన్ బ్రాంచ్ ఖాతా నంబర్ 20070785532, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ ఎస్‌బీఐఎన్0006315 ద్వారా పంపించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.


నిండు ప్రాణానికి అండగా ఉందాం..

ఒక్కొక్కరి చిన్న సహాయం సైతం ఓ నిండు ప్రాణానికి అండగా నిలవగలదు. మల్లికార్జునరావుకు అండగా నిలిచి ఆయన తిరిగి ఆరోగ్యంగా కుటుంబంతో కలిసి జీవించేలా చేయూతనివ్వాలని మానవతావాదులు, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలకు విజ్ఞప్తి. మీ సాయం ఆయన కుటుంబానికి కొండంత ధైర్యం.. ఆయన జీవితానికి కొత్త ఆశ!

మణుగూరు ఏరియాలో 134 శాతం బొగ్గు ఉత్పత్తి

- లక్ష్యానికి మించి ఉత్పత్తి.. మార్చి నాటికి 122.10 లక్షల టన్నుల లక్ష్యం

మణుగూరు,అక్టోబర్ 31(మీడియా టుడే):



సింగరేణి మణుగూరు ఏరియా బొగ్గు ఉత్పత్తిలో మంచి ప్రగతి కనబరిచింది. అక్టోబర్ నెలకు 8.78 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యం కాగా, 9.94 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 113 శాతం లక్ష్యాన్ని చేరుకుంది. ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు ఏడు నెలల కాలంలోనూ లక్ష్యాన్ని మించి బొగ్గు ఉత్పత్తి చేసింది. ఈ కాలానికి 53.46 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 71.74 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 134 శాతం ప్రగతి సాధించింది. ఈ వివరాలను ఏరియా జీఎం దుర్గం రామచందర్ వెల్లడించారు. అలాగే అక్టోబర్‌లో 9,60,638 టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు జీఎం పేర్కొన్నారు. ఓవర్‌బర్డెన్ తొలగింపులో నెలకు 13 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 10 లక్షల 79 వేల క్యూబిక్ మీటర్లు తొలగించి 83 శాతం సాధించినట్లు తెలిపారు. ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు 77 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 64 లక్షల 10 వేల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించినట్లు వివరించారు. ఉత్పత్తితో పాటు కార్మికుల సంక్షేమానికి సంబంధించిన పెండింగ్ కేసుల పరిష్కారంపైనా ఏరియా దృష్టి సారించింది. అక్టోబర్‌లో సీఎంపీఎఫ్, పెన్షన్‌కు సంబంధించి 7, గ్రాట్యుటీ 12, జీఐఎస్ 3, ఎఫ్‌బీఐఎస్ (డి) 2, ఎఫ్‌బీఐఎస్ అక్యుములేషన్స్ కింద 26 కేసులు పరిష్కారమయ్యాయి. హెచ్‌బీఎల్ఆర్ఎస్ కింద 3, కొత్త సీపీఆర్ఎంఎస్-ఎన్ఈ సభ్యత్వ కార్డులు 9 జారీ చేశారు. ఐబీటీ మెరిట్ స్కాలర్‌షిప్ ఒకరికి అందించారు. కారుణ్య నియామకాలకు సంబంధించి 14 కేసుల ఓఎస్ఎల్‌ను కార్పొరేట్ కార్యాలయానికి పంపగా, నాలుగు కేసులకు సంబంధించి ఉత్తర్వులు జారీ కావాల్సి ఉంది. మరో 14 మందికి ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం డి. వెంకట రామారావు, ఏజీఎం (ఐఈడీ) సిహెచ్. రాంబాబు, ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేశ్, ఏరియా ఇంజినీర్ వి. మధన్ నాయక్, పీకేఓసీ ప్రాజెక్ట్ అధికారి బి. శ్రీనివాస చారి,ఏరియా సెక్యూరిటీ అధికారి కె. శ్రీనివాస్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి కె. స్వప్న, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ బి. శ్యామ్ ప్రసాద్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జే.వి.యర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్‌కి ఘన వీడ్కోలు

సింగరేణి కాంట్రాక్ట్స్ డ్రైవర్స్ అసోసియేషన్



మీడియా టుడే/ సత్తుపల్లి – అక్టోబర్ 31 స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి జే.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ పదవి విరమణ పొందుతున్న సందర్భంగా సత్తుపల్లి సింగరేణి కాంట్రాక్ట్స్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలమాలతో , శాలువాలతో ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేశారని తెలియజేస్తూ పదవి విరమణ అనంతరం వారి కుటుంబ సభ్యులతో కలిసి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు , కాంట్రాక్ట్ ఉద్యోగులు , ఇతరులు పాల్గొన్నారు.

ఖమ్మంజిల్లాఎస్సీసెల్.అధ్యక్షుడు బొడ్డుబొందయ్యఆధ్వర్యంలో

నేలకొండపల్లిలోఘనంగాఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

నేలకొండపల్లి అక్టోబర్ 31 మీడియా టుడే ప్రతినిధి



నేలకొండపల్లి లోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు.ఈ సందర్భంగా దేశానికి ఇందిరా గాంధీ చేసిన సేవలను ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో వెన్నపూసల సీతారాములు .జిల్లా అధికార ప్రతినిధి బచ్చలి కూర నాగరాజు. జిల్లా కార్యదర్శి మామిడి వెంకన్న. నేలకొండపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్.నెల్లూరిభద్రయ్య.శాఖమురి రమేష్. అజయ్ తండ గ్రామపంచాయతీ సర్పంచ్ తేజవత్ శివాజీ. పైనంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కుక్కల నరేష్. కొలికపొంగు సీతారాములు. అనుబంధ సంఘాల అధ్యక్షులుబీసీ సెల్ గుడిబోయిన వెంకటేశ్వర్లు మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఖాజా.సీనియర్ నాయకులు బోయపాటి రాంబాబు చెరుకు రంగయ్య యడవల్లి సైదులు పసుపులేటి ఉపేందర్. షేక్ మస్తాన్.మక్తల రామకృష్ణ. వార్డు సభ్యులు కోడిరెక్క వినోద్ కూరాకుల నాగేశ్వర్ రావుతోట వాసు.సామల కోటేశ్వరరావు.కాంగ్రెస్ నాయకులు కన్నారెడ్డి. అంజయ్య.రాంబాబు.చిట్ల సైదారెడ్డి.పొన్నగాని రాంభాస్కర్.మండవ మురళీ. యువజన కాంగ్రెస్ నాయకుడు మొలఅఖిలేష్. తదితరులు పాల్గొనిఇందిరాగాంధీకి ఘనంగనివాళు లర్పించారు.

బొమ్మకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై

బాధితులకు బీఆర్ఎస్ నాయకుల సంఘీభావం

మీడియా టుడే న్యూస్ సైదాపూర్
ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 31



సైదాపూర్ మండల కేంద్రంలోని బొమ్మకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల విషయంలో తలెత్తిన సమస్యలపై బాధితులకు బీఆర్ఎస్ నాయకులు తమ సంఘీభావాన్ని తెలియజేశారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్ బొమ్మకల్ గ్రామ మాజీ సర్పంచులు ప్రకాశ్ రెడ్డి, సుధీర్ , బొమ్మకల్ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శ్రావణ్, రాకేష్, అంజి, రంజిత్ తదితరులు పాల్గొని బాధితులకు తమ మద్దతునుతెలియజేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు న్యాయం జరగాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఇళ్ల కేటాయింపుల విషయంలో తలెత్తిన సమస్యలను సంబంధిత అధికారులు పరిశీలించి, పారదర్శకంగా విచారణ జరిపి అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనికోరారు .బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా తమ వంతు కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

కేరళ మోడల్ స్కూల్‌లో ఫ్రూట్స్ డే వేడుకలు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి
వైష్ణవ్ అక్టోబర్ 31



సైదాపూర్ మండల కేంద్రంలోని కేరళ మోడల్ స్కూల్ లో ఫ్రూట్స్ డే పాఠశాల విద్యార్థుల పోషకహారాల భద్రతను మెరుగుపరచడానికి విద్యార్థులకు పండ్ల మామిడి, పనస, జామ, ఉసిరి, సపోటా, ఆపిల్, విద్యార్థులను పౌష్టికాహారం విలువలను పెంపొందించడం మాత్రం కాకుండావంటి వ్యవస్థలకు దూరంగా ఉంచడం అరటి మామిడి బొప్పాయి వంటి పండ్లను కూడా విద్యార్థులకు పంపిణీ చేస్తూ ఆదర్శంగా తెలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనగోని తిరుపతి గౌడ్ ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం



మంథని, అక్టోబర్ 31 (మీడియా టుడే)

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పరిశయ్య సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పరిశయ్య మాట్లాడుతూ, భారతదేశ సార్వభౌమాధికారం, సమగ్రతను కాపాడటంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. దేశ తొలి ఉప ప్రధానిగా, హోం మంత్రిగా సేవలందించిన ఆయన భారతదేశ సంస్థానాల విలీనానికి కృషి చేసి, దేశ ఐక్యతకు బలమైన పునాది వేశారని కొనియాడారు. అందుకే ఆయనను భారత ఉక్కుమనిషిగా పిలుస్తారని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ సంస్థానాల విలీనంతో పాటు దేశ నిర్మాణంలో విశేష కృషి చేసిన గొప్ప మేధావి అని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కార్నాటి కృష్ణ, అధ్యాపకులు ముకుందం, ఫర్జానా, రామకృష్ణ, దుర్గం కృష్ణ, శేఖర్, సందీప్‌తో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లాలో పదో తరగతి జవాబు పత్రాల వేలం

నవంబర్ 3న టెండర్ల స్వీకరణ.. రూ.10 వేల డీడీతో సీల్డ్ కోటేషన్లు

మీడియా టుడే । మేడ్చల్ జిల్లా ప్రతినిధి, పన్నాల వివేకానంద రెడ్డి (అక్టోబర్ 31):

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మార్చి 2026లో నిర్వహించిన పదో తరగతి ప్రభుత్వ పరీక్షలకు సంబంధించిన జవాబు పత్రాలను వేలం వేయనున్నారు. ఈ వేలం ప్రక్రియలో పాల్గొనదలచిన జిల్లాలోని రద్దీ వ్యాపారులు తమ ధరల వివరాలతో కూడిన సీల్డ్ కోటేషన్లు సమర్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఒక ప్రకటనలో శనివారం తెలిపింది.

రూ.10 వేల డీడీ తప్పనిసరి

ఆసక్తి కలిగిన వ్యాపారులు జిల్లా విద్యాశాఖాధికారి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పేరున రూ.10,000 డిమాండ్ డ్రాఫ్ట్ తీసి, తమ ధరల వివరాలతో కూడిన సీల్డ్ కోటేషన్లను నవంబర్ 3వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలలోపు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలి. అదే రోజు సాయంత్రం 4 గంటలకు టెండర్లను తెరవనున్నట్లు కార్యాలయం వెల్లడించింది.

తరగతి గదిలో నేర్చుకున్న జ్ఞానాన్ని సమాజ హితం కోసం ఉపయోగించాలి

జగిత్యాల జేఎన్టీయూ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ బి. సతీష్ కుమార్

బిట్స్ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



వరంగల్/నర్సంపేట, అక్టోబర్ 31, మీడియా టుడే :

విద్యార్థులు తాము తరగతి గదిలో నేర్చుకున్న జ్ఞానాన్ని సమాజ హితం కోసం ఉపయోగించాలని, కొత్త కొత్త ఆవిష్కరణలకు నాంది పలగాలని జగిత్యాల జేఎన్టీయూ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ బి సతీష్ కుమార్ అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నపల్లి గ్రామంలోని బిట్స్ కళాశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ చదువు నేర్పిన గురువులను, కళాశాలను మరవకుండా భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలను ప్రారంభించి 25 సంవత్సరాలు గడిచిన సందర్భంగా, గడిచిన 25 ఏళ్లుగా సాధించిన విజయాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. కళాశాల కోశాధికారి డాక్టర ఏ. వనజ మాట్లాడుతూ అంకిత భావం మాత్రమే విద్యార్థుల ఎదుగుదలకు తోడ్పడతాయని తెలిపారు. కళాశాల సెక్రెటరి డాక్టర్ జి. రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు కొత్త ఆవిష్కరణల ద్వారా ఎంతో మందికి ఈ కళాశాల అండగా ఉండాలన్నారు. ఈ కళాశాల నుండి ఇప్పటివరకు 10 వేల మంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉండటం గర్వంగా ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. ఎస్. హరిహరన్ మాట్లాడుతూ విద్యతో సంతృప్తి చెందకుండా కొత్త సామర్థ్యాలు ఆలోచనల వైపు అడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసి ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. శ్యాంసుందర్, ఎల్. సంపత్, నర్సింగ్ ప్రిన్సిపాల్ ఎం. భాసురేఖ మాట్లాడుతూ ఆలోచనలను మళ్లించాలన్నారు. అనంతరం 2025-26 సంవత్సరానికి గాను ఫార్మసీ, నర్సింగ్, ఇంజనీరింగ్ విభాగాల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు, వెండి పథకాలు, పట్టాలను బహుకరించారు.అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి. నారాయణ, అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ ఎస్. సురేష్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన కల్పించిన జడ్జి

- బాలల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత: జూనియర్ సివిల్ జడ్జి ఆర్.కె. వెంకటరమణ సుహాస్

భైంసా అక్టోబర్ 31 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:

విద్యార్థులు తమ హక్కులు, భద్రతపై అవగాహన కలిగి ఉండాలని భైంసా జూనియర్ సివిల్ జడ్జి ఆర్.కె. వెంకటరమణ సుహాస్ సూచించారు. సురక్షా బచ్పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా భైంసా మండలం దేగాం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కె. వెంకటరమణ సుహాస్ మాట్లాడుతూ బాలల హక్కులు, వారి రక్షణ, లైంగిక వేధింపుల నుంచి కాపాడుకోవాల్సిన జాగ్రత్తలు, బాలలపై జరిగే నేరాలకు సంబంధించిన అంశాలను వారు వివరించారు. చిన్నారులపై ఎలాంటి వేధింపులు జరిగినా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి చిన్నారికి విద్య అందడం వారి హక్కు అని, చదువును మధ్యలో ఆపకుండా కొనసాగించాలని తెలిపారు. బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించకూడదని, అలాంటి ఘటనలు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని వారు సూచించారు.ఎస్సై సుప్రియ మాట్లాడుతూ బాలల భద్రత విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, వేధింపులకు గురిచేసినా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు తెలియజేయాలని అన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, ఆన్‌లైన్‌లో గుర్తుతెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు.



బాలల హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భైంసా కోర్టు న్యాయవాదులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డిసిసి కార్యాలయంలో భారతదేశ మొదటి మహిళా ప్రధాని 42వ వర్ధంతి వేడుకలు



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఉక్కు మహిళ భారతదేశ మొదటి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 42 వ వర్ధంతి వేడుకలు మరియు ఉక్కు మనిషి భారతదేశ తొలి ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి వేడుకలుఘనంగానిర్వహిం చనైనది.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఉక్కు మహిళ భారతదేశ మొదటి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ స్వర్గీయ ఇందిర గాంధీ మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ ల చిత్ర పటాలకు శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు మరియు శ్రేణులతో కలిసి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరా గాంధీ భారతదేశ ఆత్మగౌరవాన్ని కాపాడటం కోసం మరియు దేశ సమగ్రత కోసం తన ప్రాణాలను సైతం అర్పించారని, వారి త్యాగం భారతదేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిందని,దేశాన్ని ఐక్యంగా ఆమె చూపిన అచంచలమైన ధైర్యం,పేదరిక నిర్మూలనకు ఆమె తీసుకొన్న విప్లవాత్మక నిర్ణయాలు నేటికి ఆదర్శప్రాయమని శ్లాఘించారు అదేవిధంగా ఆమె చూపిన ధృడ నిచ్చయం ఎప్పటికీ కాంగ్రెస్ శ్రేణులకు మరియు దేశ ప్రజలకు మార్గదర్శకంగా ఉంటుందని అన్నారు.మనం అందరం ఆమె చూపిన బాటలో నడుస్తూ ఆమె ఆశయాలను కొనసాగించటమే మనం స్వర్గీయ ఇందిరా గాంధీ ఇచ్చే నిజమైన నివాళులు అని అన్నారు. అదే విధంగా భారతదేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దివస్ గా నిర్వహిస్తామని, భారతదేశంలోని 560 పైగా సంస్థానాలను భారత్ యూనియన్ లో విలీనం చేయడంలో ఆయన చారిత్రాత్మక పాత్ర పోషించారని అందుకే ఆయనను ఉక్కు మనిషి అంటారని మనందరంఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్దన్, కొట్టే రాజశేఖర్ ఖాజా మురళి, గజ్జి సూర్యనారాయణ, ఐ యన్ టి యు సి నాయకులు ఫజల్,రమణ, నగర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధోన్ వాన్ వెంకట్రావు, తలారి నాగభూషణం, తీగల రాము తదితర నాయకులు పాల్గొన్నారు.

నవంబర్ 5న ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగే ఎస్.ఐ,కానిస్టేబుల్ జిల్లా స్థాయి మోడల్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోండి

- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చింతల.రమేష్ పిలుపు

ప్రచురణార్థకం/మీడియా టుడే నోట్.ది.31-10-2026.

ఖమ్మం(నవంబర్ 31):రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించే ఎస్.ఐ,కానిస్టేబుల్ పరీక్షకు ధీటుగా అదే స్థాయిలో జిల్లా స్థాయిలో నవంబర్ 5న ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మోడల్ ఎస్.ఐ,కానిస్టేబుల్ టెస్టును ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు,ఈ టెస్టును అభ్యర్థులందరు తప్పకుండా సద్వినియోగం చేసుకోగలరని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చింతల.రమేష్ పిలుపునిచ్చారు.స్థానిక గిరి ప్రసాద్ భవన్ లో అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్)జిల్లా అధ్యక్షులు మామిండ్ల. శ్రీనాథ్ రెడ్డి అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నిరుద్యోగ సమస్యపై డిసెంబర్ 7న ఏఐవైఎఫ్ ఛలో డిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనీ,జిల్లాలో నిరుద్యోగ భృతి, నోటిఫికేషన్ల అమలుకై అనేక కార్యక్రమాలను రూపొందించుకొని భవిష్యత్ కార్యక్ర మాలను చేర్చించడం జరిగిందని ఆయన తెలిపారు.ముఖ్యంగా త్వరలో జరగబోతున్న ఎస్.ఐ,కానిస్టేబుల్ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులకు రాష్ట్ర స్థాయిలో ప్రముఖ మేధావులతో,విద్యావేత్తలతో తయారుచేసిన మోడల్ పేపర్ తో నవంబర్ 5న ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మోడల్ ఎస్.ఐ,కానిస్టేబుల్ టెస్టును నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ టెస్ట్ ప్రధానంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో వివిధ చోట్ల పరీక్ష కేంద్రాలను పెట్టి నిర్వహించడం జరుగుతుందనీ,కావున ఖమ్మం జిల్లాలో కానిస్టేబుల్,ఎస్.ఐ కి ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులందరూ తప్పకుండా మోడల్ టెస్ట్ వ్రాసి జిల్లా స్థాయిలో వాళ్ళ టాలెంట్ ను, ర్యాంక్ ను తెలుసుకొని,ఇంకా భవిష్యత్ లో వ్రాసే ప్రభుత్వ పరీక్షకు ఇంకా బాగా ప్రిపేర్ కావడానికి ఈ టెస్ట్ చాలా ఉపయోగపడుతుందని అభ్యర్థులందరూ సద్వినియోగం చేసుకోగలరని వారు కోరారు. టెస్ట్‌కి సంబంధించిన వివరాలను ఈ నెంబర్ లను



సెల్.9908842328, 9490469559 ,9963918170 సంప్రదించగలరని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దోజు.శ్రావణ్, యంగ్ ఉమెన్ నాయకులు కౌన్సిలర్ దండి. శ్రీజ, కాంపాటి. యమున,బొప్పి.ఉమా,జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల. కిరణ్,సైదులు, సహాయ కార్యదర్శులు తుపాకుల. శ్రీకాంత్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

సైదాపూర్ లో ఘనంగా మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 42 వ వర్ధంతి వేడుకలు



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 31

సైదాపూర్ మండలం కేంద్రంలో పార్టీ అధ్యక్షులు చాట కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో దేశంలో మొదటి మహిళా ప్రధానమంత్రి అయినటువంటి ఇందిరా గాంధీ 42వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కిష్టయ్య గుండారం శ్రీనివాస్ దొంత సుధాకర్, మేకల రవీందర్, రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. భారతదేశమంటేనే ఇందిరా గాంధీ,ఇందిరా గాంధీ అంటేనే భారతదేశం అనే విధంగా గతంలోనే అనేక మంది మేధావులు కొనియాడిన గొప్ప నాయకురాలు అని గుర్తుచేశారు. దేశానికి మరపురాని సేవలందించిన ఆమెను కొనియాడారు. దేశంలో బ్యాంకుల జాతీయకరణ తో పాటు ప్రధానిగా అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి, పేదలు, దళితులు, మైనారిటీల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించారని కొనియాడారు. ఆమె తీసుకువచ్చిన ఫలాలను నేడు దేశ ప్రజలు అనుభవిస్తున్నారని తెలిపారు. ?జవహర్‌లాల్ నెహ్రూ నుంచి నేటి రాహుల్ గాంధీ వరకు, వాళ్ల కుటుంబ నేపథ్యమంతా దేశాభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే పరితపించిందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే ఏకైక లక్ష్యమని, ఇందిరాగాంధీ ఆశయాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అలాగే, దేశ రక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. ?ఈ కార్యక్రమంలో మునిపాల సునీత రవీందర్,మాజీ ఎంపీపీ వీరేశం, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజకుమార్, సింగిల్ విండో అధ్యక్షులు సార బుద్ద రాజిరెడ్డి, తాళ్లపల్లి చిన్న వెంకటేశం, పెద్ది తిరుపతి, ఎర్రల శ్రీనివాస్, కూతురు విధ్వాన్ రెడ్డి, లంక దాసరి మల్లయ్య, మండల కొమురయ్య, గుండేటి లక్ష్మణ్, అందె వెంకటేశ్వరరావు, జంపాల చంద్రయ్య, మల్లయ్య, వెల్దిరాజు, గొల్లపల్లి యాదగిరి, తాళ్లపల్లి రవీందర్, తొంట ఇంద్రసేన, కొండ మల్లయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

పట్టభద్రులారా.. మీ ఓటు హక్కును వినియోగించుకోండి


ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి పట్టభద్రుడి ఓటు కీలకం:

పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు, పట్టభద్రులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విజ్ఞప్తి..

నవంబర్ 6లోగా పట్టభద్రుల ఓటరు నమోదును పూర్తి చేసుకోండి..

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం
మీడియా టుడే అక్టోబర్ 31:

వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదుకు 2026 నవంబర్ 6 చివరి గడువు అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. అర్హులైన పట్టభద్రులందరూ నిర్ణీత గడువులోగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గతంలో పట్టభద్రుల ఓటరుగా నమోదైన వారు సైతం ఈసారి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, ఎవరూ ఈ అవకాశాన్ని కోల్పోవద్దని విజ్ఞప్తి చేశారు.పాలకుర్తి నియోజకవర్గంలోని



పట్టభద్రు లందరూ ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని, తమ అమూల్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియో గించుకోవాలని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి కోరారు .పట్టభద్రుల ఓటు కేవలం ఒక ఎన్నికకే పరిమితం కాదని, విద్యావంతుల అభిప్రాయాలకు, యువత భవిష్యత్తుకు, నిరుద్యోగుల ఆశలకు, సమాజ అభివృద్ధికి ప్రతిబింబమని ఆమె పేర్కొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం రేవంత్ అన్న తోనే సాధ్యం

- సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే అక్టోబర్ 31:

పేదల సంక్షేమ పాలన అంటేనే ఇందిరమ్మ పాలన అని అలాంటి ఇందిరమ్మ రాజ్యం మన ముఖ్య మంత్రి రేవంత రెడ్డి తోనే సాధ్యం అవుతుందని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శనివారం రోజు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పార్టీ ప్రధాన కార్యదర్శి దేశగాని నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఇందిరమ్మ వర్ధంతి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కి బాటలు వేసిన ధీర వనిత ఇందిర గాంధీ అని ఆమె సేవలను గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

నల్ల దుస్తులతో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరసన

- 19వ రోజుకు చేరిన ఆందోళన విధులు బహిష్కరించి నిరసన

నిర్మల్ అక్టోబర్ 31 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 19వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో ఉద్యోగులు నల్ల దుస్తులు ధరించి వినూత్నంగా నిరసన తెలిపారు. విధులను బహిష్కరించి నల్ల దుస్తులతో ఆందోళన చేపట్టి ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. ఇప్పటికే పలు రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, ఉద్యోగులకు న్యాయం చేయాలని వారు కోరారు. ప్రభుత్వం స్పందించే వరకు ఆందోళన కొనసాగిస్తామని ఉద్యోగులు స్పష్టం చేశారు.

గురుకులాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలి

విద్యార్థి ఆత్మహత్యాయత్నం ఘటనపై పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేయాలి

గురుకులాలను ఉన్నతాధికారులు నిరంతరం సందర్శించాలి



నారాయణఖేడ్, అక్టోబర్ 31

మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సాపూర్ శంకర్, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి రమేష్ కోరారు. ఈ మేరకు సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న హర్షిత్ గౌడ్ హాస్టల్‌లోకి మొబైల్ ఫోన్ తీసుకురాగా, ప్రిన్సిపాల్‌కు అది దొరకడంతో భయపడి ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి ఆరోగ్యం నిలకడగా ఉందని పేర్కొన్నారు.విద్యార్థులు ఒత్తిడికి గురై ఇలాంటి తీవ్ర నిర్ణయాలు తీసుకోకుండా ప్రతి గురుకుల పాఠశాలలో పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. నెలకు రెండుసార్లు విద్యార్థులకు అవగాహన సదస్సులు, ప్రతి నెలా పేరెంట్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని కోరారు. విద్యార్థులకు మానసిక ధైర్యం కల్పిస్తూ, సమస్యలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో పంచుకునేలా ప్రోత్సహించాలని అన్నారు.అలాగే, గురుకుల పాఠశాలలను ఉన్నతాధికారులు తరచూ సందర్శించి విద్యార్థుల పరిస్థితులను సమీక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ డివిజన్ నాయకుడు మోహన్, తల్లిదండ్రుల సంఘం జిల్లా కమిటీ సభ్యుడు అశోక్ గౌడ్, నాయకుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

ఖేడ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీశైలం



ప్రతి ఒక్కరూ ఇంటర్నెట్ ఉపయోగించి సోషల్ మీడియాను బాగా వాడుతున్నారని అందులో కూడా విద్యార్థులు ఎంతగానో ఉపయోగి స్తున్నందున వారందరూ సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని నారాయణ ఖేడ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీశైలం అన్నారు. శనివారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణఖేడ్లో ఏర్పాటు చేసిన సైబర్ భద్రత సురక్షిత ఇంటర్నెట్ సురక్షిత విద్యార్థి అనే అంశంపై వారు మాట్లాడుతు ప్రతి ఒక్కరూ ఆండ్రాయిడ్ సెల్ వాడుతున్నందున ప్రస్తుతం ఏపీకే ఫైల్ లాంటివి అనేకం వస్తున్నాయని వాటిని ఓపెన్ చేయకుండా జాగ్రత్తపడాలన్నారు . అదేవిధంగా సైబర్ మోసగాళ్లు వివిధ రకాలుగా కాళ్లు చేసి అందర్నీ ఇబ్బందులు గురి చేస్తున్నారని దీని పట్ల కూడా జాగ్రత్త ఉండాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులను కానీ మహిళలు కానీ ఎవరైనా వేధిస్తే ఫోక్సు చట్టం అమలు ఉందని విద్యార్థులు భయపడకుండా తమకు ఎవరైనా ఇబ్బందులు గురి చేస్తే చెప్పాలన్నారు . ఎవరికైనా ఎలాంటి సహాయం అవసరం ఉన్న 100 కు కాల్ చేయాలని , సైబర్ క్రైమ్ కు గురైతే 1930 కు కాల్ చేసి వివరాలను చెప్పాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతమన్నారు . ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం యాదగిరి, ఉపాధ్యాయులు సునంద, బసమ్మ, అశోక్ గౌడ్ చంద్రశేఖర్ భరోసా సభ్యులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు

ప్రతి ఒక్కరిని సమాన గౌరవంతో చూడాలి

తహసీల్దార్ విజయసాగర్



వర్ధన్నపేట, అక్టోబర్ 31, మీడియా టుడే

సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సమానమేనని, కుల, మత, వర్గ భేదాలకు తావులేకుండా ప్రతి ఒక్కరినీ సమాన గౌరవంతో చూడాలని వర్ధన్నపేట తహసీల్దార్ విజయసాగర్ అన్నారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎలాంటి వివక్ష, అసమానతలు లేకుండా ప్రతి పౌరుడికి సమాన హక్కులు, గౌరవం కల్పించడమే ప్రజాస్వామ్య స్ఫూర్తి అని కులం, మతం, ఆర్థిక స్థితిగతుల ఆధారంగా ఎవరిపైనా వివక్ష చూపకూడదని, రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమానత్వం అనేది కేవలం చట్టాలకే పరిమితం కాకుండా ప్రతి ఒక్కరి ఆచరణలో కనిపించినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందన్నారు. వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, ఆ లక్ష్యం నెరవేరాలంటే ప్రజల్లో కూడా సామాజిక బాధ్యత, పరస్పర గౌరవం పెరగాలని తెలిపారు. పౌర హక్కులను గౌరవిస్తూ ఇతరుల హక్కులకు భంగం కలగకుండా వ్యవహరించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తహసీల్దార్ విజయసాగర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.సిడఎస్.టి మానిటరింగ్ కమిటీ ఛైర్మన్ బిర్రు మహేందర్ మాదిగ,వర్ధన్నపేట ఎస్.ఐ భోగం ప్రవీణ్,ఎంపీఓ జుమ్మిలాల్,డి.టి బిక్కులాల్,సర్పంచ్ సాంబయ్య,సెక్రటరీ శ్రీనివాస్ పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,గడ్డం సమ్మయ్య,బీజేపీ ఎస్.సి మోర్చా మండల అధ్యక్షుడు మల్లెపాక రాకేష్,శక్తి కేంద్రం ఇంచార్జ్ సట్ల అనిల్,వేల్పుల కార్తీక్,ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు, మహిళ సంఘాల ప్రతినిధులు, యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు కలెక్టర్ సందేశం

నీటిని పొదుపుగా వినియోగించాలి -తాగునీటి అవసరాలకు ప్రాధాన్యమివ్వాలి

యాసంగి సాగుకు ముందు నీటి లభ్యతపై అధికారులను సంప్రదించాలి

జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



ములుగు జిల్లా అక్టోబర్31(మీడియా టుడే)

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో అందుబాటులో ఉన్న జలవనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ప్రజలకు సూచించారు. రానున్న వేసవి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి నీటి చుక్కను పొదుపు చేయాలని కోరారు.జిల్లాలో వానాకాలం పంటలకు రామప్ప సరస్సు ద్వారా 5,180 ఎకరాలు, లక్నవరం సరస్సు ద్వారా 4,500 ఎకరాలు, పాలెంవాగు ప్రాజెక్టు ద్వారా 7,500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించినట్లు తెలిపారు. కన్నాయిగూడెం మండలం గంగారం గ్రామంలోని దేవాదుల పంపుహౌస్ ద్వారా జూలై 2026 నుంచి ఇప్పటివరకు సుమారు 16.50 టీఎంసీల నీటిని ఎత్తిపోసి, ఎత్తైన ప్రాంతాల సాగు, తాగునీటి అవసరాలకు మళ్లించినట్లు పేర్కొన్నారు. ఇకపై నీటి ఎత్తిపోతలు గోదావరిలో నీటి లభ్యతపై ఆధారపడి ఉంటాయని వివరించారు.ప్రాజెక్టు కట్టల పటిష్టత, కాలువల నిర్వహణ, తూముల మరమ్మతులను నీటిపారుదల శాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. సరఫరా చేస్తున్న నీరు ఆయకట్టు చివరి భూములకు చేరేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

యాసంగి సాగుపై రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున యాసంగి పంటలకు సాగునీరు విడుదల చేయడం కష్టతరంగా మారిందని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని పేర్కొన్నారు. రైతులు ఈ పరిస్థితిని అర్థం చేసుకొని సహకరించాలని కోరారు.యాసంగి సాగుకు సన్నద్ధమయ్యే ముందు నీటిపారుదల శాఖ అధికారులను సంప్రదించి, నీటి లభ్యత, విడుదల వివరాలను తెలుసుకోవాలని సూచించారు. దేవాదుల పంపుహౌస్‌ల నిర్వహణను పర్యవేక్షిస్తూ, గోదావరిలో నీటి లభ్యతకు అనుగుణంగా జలాశయాలు, చెరువులను నింపేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రానున్న వేసవిలో ఎత్తైన ప్రాంతాల్లో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని కోరారు. పైపులైన్లలో లీకేజీలను గుర్తిస్తే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

సమాచారం కోసం సంప్రదించాల్సిన అధికారులు:

యాసంగికి నీటి విడుదల మరియు ఆయకట్టుకు సరఫరా వివరాలు: సాగునీటికి సంబంధించిన సలహాల కోసం స్థానిక సహాయ ఇంజినీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లను సంప్రదించాలని సూచించారు. జిల్లా స్థాయిలో కింది అధికారులను సంప్రదించవచ్చని తెలిపారు.బి. అప్పల నాయుడు, జిల్లా నీటిపారుదల అధికారి, ములుగు, ఫోన్: 9704678210సీహెచ్. శంకరయ్య ,కార్యనిర్వాహక ఇంజినీర్, ఏటూరునాగారం, ఫోన్: 9441653031 కె. నారాయణ, కార్యనిర్వాహక ఇంజినీర్, ములుగు, ఫోన్: 9492643623.

సత్తుపల్లిలో క్రీడా సంబరం

మంత్రి పొంగులేటి,ఎమ్మెల్యే మట్టా సందడి -మహిళా కబడ్డీ క్రీడాకారిణుల్లో ఉత్సాహం నింపిన మంత్రి దంపతులు

ముప్వా విజయబాబు ఆధ్వర్యంలో -అట్టహాసంగా 73వ రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ ఛాంపియన్‌షిప్



మీడియా టుడే / సత్తుపల్లి - అక్టోబర్ 31

సత్తుపల్లి పట్టణం క్రీడా సందడితో మార్మోగింది.మహిళా క్రీడాకారిణుల కూతలు, కేరింతలు, హోరాహోరీ పోరుతో కబడ్డీ మైదానం ఉత్సాహభరితంగా మారింది. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ టీజీఐడీసీ చైర్మన్ ముప్వా విజయబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన 73వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన సతీమణితో కలిసి హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు సైతం కార్యక్రమంలో పాల్గొని క్రీడాకారిణుల్లో ఉత్సాహాన్ని నింపారు.క్రీడాకారిణుల ప్రతిభకు మంత్రి అభినందనలువివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన మహిళా క్రీడాకారిణులు మైదానంలో ప్రదర్శించిన పోరాట పటిమ, పట్టుదల, క్రీడా నైపుణ్యం మంత్రి పొంగులేటి దంపతులను ఆకట్టుకున్నాయి. ప్రతి మ్యాచ్‌ను ఆసక్తిగా వీక్షిస్తూ క్రీడాకారిణులను మంత్రి అభినందించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజ వేస్తున్న తరుణంలో క్రీడారంగంలోనూ తమ ప్రతిభను చాటుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని క్రీడాకారిణులకు ప్రోత్సాహాన్నిచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు ప్రత్యేక ఆకర్షణ సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తన సతీమణితో కలిసి వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి స్వాగతం పలికి క్రీడా పోటీలను వీక్షించారు. మహిళా క్రీడాకారిణుల ప్రతిభను అభినందిస్తూ వారికి ప్రోత్సాహం అందించారు. సత్తుపల్లి పట్టణంలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం స్థానిక క్రీడాకారులకు, యువతకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. మహిళలు క్రీడల్లో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ముప్వా విజయబాబు కృషికి మంత్రి అభినందనలుమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని ఒక ప్రత్యేక క్రీడా వేడుకగా మలుస్తూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల మహిళా క్రీడాకారిణులకు సత్తుపల్లిలో వేదిక కల్పించడం అభినందనీయమని మంత్రి దంపతులు పేర్కొన్నారు. పోటీలను అట్టహాసంగా, విజయవంతంగా నిర్వహించిన మాజీ టీజీఐడీసీ చైర్మన్ ముప్వా విజయబాబును ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విజేత జట్లకు బహుమతులు అందజేసి క్రీడాకారిణులను అభినందించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.రాష్ట్రస్థాయి క్రీడా వేదికగా సత్తుపల్లి ఒకవైపు మంత్రి పొంగులేటి జన్మదినోత్సవ సందడి.. మరోవైపు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన మహిళా క్రీడాకారిణుల క్రీడా ప్రతిభ.. ప్రజాప్రతినిధుల హాజరు.. క్రీడాభిమానుల ఉత్సాహం.. వెరసి సత్తుపల్లిలో కబడ్డీ పోటీలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. రాష్ట్రస్థాయి క్రీడా పోటీల నిర్వహణతో సత్తుపల్లి పట్టణానికి క్రీడారంగంలో ప్రత్యేక గుర్తింపు లభించింది.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఖమ్మం డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, కటికాల క్రిస్టఫర్ బాబు, కె. స్వాతిముత్యం, చి. సుధాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం.డి. రహీన కమల్ పాషా, వైస్ చైర్‌పర్సన్ బొంతు సుమలత, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో భాగంగా

వన్ నేషన్ - వన్ ఎలక్షన్ అంశంపై ఎలక్యూషన్ పోటీలు



ములుగు జిల్లా అక్టోబర్31(మీడియా టుడే)

యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించి, ప్రజాస్వామ్య వ్యవస్థపై సంపూర్ణ అవగాహన కల్పించడంతో పాటు దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువతను భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మేరా యువ భారత్ సంస్థ ద్వారా వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా ఏటూరునాగారంలోని టీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీ కళాశాలలో 31-10-2026న వన్ నేషన్ -- వన్ ఎలక్షన్ అనే ప్రధాన అంశంపై విద్యార్థినీ విద్యార్థులకు, యువతకు ఎలక్యూషన్ (వక్తృత్వ) పోటీలు నిర్వహించడం జరిగింది. వరంగల్ జిల్లా యువజన అధికారి భూక్య సంజీవ్ గారి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేరా యువ భారత్ సూపరింటెండెంట్ బానోతు దేవిలాల్ గారు, ణ జ ూ రాజు నాయక్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ విలువలు, ఎన్నికల ప్రక్రియ, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే సామాజిక, రాజకీయ, ప్రజాస్వామ్య అంశాలపై సరైన అవగాహన కలిగి ఉండటం భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రమీల గారు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాధిక గారు, కళాశాల అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.వన్ నేషన్ -- వన్ ఎలక్షన్ అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీలలో విద్యార్థులు ఎంతో ఆసక్తితో పాల్గొని తమ అభిప్రాయాలను, ఆలోచనలను, విశ్లేషణలను స్పష్టంగా వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమ న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్ రాజేందర్ నాయక్, డాక్టర్ సంధ్య, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ రాధిక పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎన్నుకోవడం జరిగింది

బాలల హక్కులు, రక్షణపై విద్యార్థులకు అవగాహన

పోక్సో చట్టం, సైబర్ నేరాలు, బాల్యవివాహాల నివారణపై ప్రత్యేక కార్యక్రమం



పర్వతగిరి, అక్టోబర్ 31, మీడియా టుడే

బాలల హక్కుల పరిరక్షణ, బాలలపై జరిగే నేరాల నివారణ లక్ష్యంగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పర్వతగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 'సురక్షిత్ బచ్పన్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులకు బాలల హక్కులు, బాలల భద్రత, లైంగిక నేరాల నుంచి రక్షణ, సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించారు.వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ వి.బి. నిర్మల గీతాంబ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, బాలల హక్కుల పరిరక్షణ, విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పిల్లలు ఎలాంటి వేధింపులకు గురికాకుండా సురక్షిత వాతావరణంలో విద్యను అభ్యసించేలా సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. బాలలపై లైంగిక వేధింపులు, దాడులు, బాల్యవివాహాలు వంటి సామాజిక సమస్యలను అరికట్టేందుకు చట్టాలపై అవగాహన అవసరమన్నారు. విద్యార్థులు తమకు ఎదురయ్యే సమస్యలను భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కందుకూరి పూజ మాట్లాడుతూ, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ ప్రచార కార్యక్రమం ద్వారా బాలలపై జరిగే లైంగిక నేరాలను నివారించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. పోక్సో చట్టం-2012 ప్రకారం 18 ఏళ్లలోపు పిల్లలకు కల్పించిన రక్షణ, లైంగిక నేరాలకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలు, బాధితులకు అందించే న్యాయ సహాయం గురించి వివరించారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినా, వేధింపులకు గురిచేసినా మౌనంగా ఉండకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులకు లేదా న్యాయ సేవాధికార సంస్థకు సమాచారం అందించాలని సూచించారు. బాధిత పిల్లలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు.పర్వతగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ, బాలలపై జరిగే నేరాలు, బాల్యవివాహాలు, అక్రమ రవాణా వంటి ఘటనలను అరికట్టేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. ఇలాంటి ఘటనలు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. విద్యార్థులు సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని, అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలను పంచుకోవద్దని సూచించారు.షీ టీమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ రామారావు మాట్లాడుతూ, బాలికలు ఎదుర్కొనే వేధింపులు, ఈవ్‌టీజింగ్, అసభ్యకర ప్రవర్తన వంటి సమస్యలపై అవగాహన కల్పించారు. ఎవరైనా వేధింపులకు పాల్పడితే భయపడకుండా ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళలు, బాలికల రక్షణ కోసం పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను, షీ టీమ్ విధులను స్పష్టంగా వివరించారు.సైబర్ క్రైమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ మాట్లాడుతూ, ఆన్‌లైన్ మోసాలు, సైబర్ వేధింపులు, నకిలీ సోషల్ మీడియా ఖాతాలు, వ్యక్తిగత ఫొటోలు, సమాచార దుర్వినియోగం వంటి సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అపరిచితులు పంపే లింకులను క్లిక్ చేయకూడదని, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత వివరాలను ఇతరులకు తెలియజేయవద్దని సూచించారు. ఆన్‌లైన్‌లో వేధింపులు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు లేదా పోలీసుల సహాయం తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ఆర్. సురేష్, పి. శ్రీనివాసరావు, ఆర్. రజినీతో పాటు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, తెలంగాణ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఆయా విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరయ్యారు.బాలల హక్కులు, పోక్సో చట్టం, బాల్యవివాహాల నిషేధం, లైంగిక నేరాల నివారణ, సైబర్ భద్రత, మహిళలు, బాలికల రక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో కార్యక్రమం ముగిసింది.

కరువుకాటకాల్లో కొడకండ్ల మండలం కొడకండ్ల మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలి.!

రైతుల ఆరోగోసలు ఎమ్మెల్యే కి తెలియట్లేదా..!

-కొడకండ్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సింధే. రామోజీ



జనగామ జిల్లా కొడకండ్ల
మీడియా టుడే అక్టోబర్ 31:

కొడకండ్ల మండలంలో నెలకొన్న కరువు పరిస్థితులపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కొడకండ్ల ఎమ్మార్వో ఆఫీస్ ముందు బీఆర్ఎస్ శ్రేణులతో ధర్నా చేసి తహసిల్దారు కి వినతి పత్రం సమర్పించారు మాట్లాడుతూమా మీద కోపం ఉంటే ఎన్ని కేసులు అయిన పెట్టండి ఎమ్మెల్యే కానీ రైతులకు మాత్రం నీళ్లు ఇవ్వండి పక్క నియోజకవర్గంలో చూసైన కండ్లు తెరవండిరైతులు సాగునీరు లేక, పంటలు ఎండిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటుకొడకండ్ల మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారులిరైతుల కన్నీళ్లు తుడవాల్సిన పాలకులు ప్రేక్షకపాత్ర వహించడం సిగ్గుచేటని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిపై, కాంగ్రెస్ నాయకులపై – ఆగ్రహం వ్యక్తం చేసిన కొడకండ్ల బీఆర్ఎస్ శ్రేణులులిరైతుల కష్టాలు కనిపించడం లేదా? ఎండిపోతున్న పంటలు కనిపించడం లేదా? అని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను నిలదీశారు.!లిరైతులను ఆదుకోకుండా కాలయాపన చేస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని తక్షణమే కొడకండ్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోతే స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు మరియు యూత్ సోషల్ మీడియా నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

చిన్నారుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

నర్సంపేట డఫోడిల్స్ హైస్కూల్లో 'సురక్షిత్ బచ్పన్ అభియాన్' అవగాహన సదస్సు

చైర్మన్ అండ్ కరస్పాండెంట్ చింతల నరేందర్



నర్సంపేట, అక్టోబర్ 31 (మీడియాటుడే న్యూస్)

నర్సంపేట మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో డఫోడిల్స్ హైస్కూల్లో శనివారం 'సురక్షిత్ బచ్పన్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారుల హక్కులు, బాలల రక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నివారణ, పిల్లలపై జరిగే అఘాయిత్యాలపై చట్టపరమైన అవగాహన కల్పించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమానికి లీగల్ అడిషనల్ కౌన్సిల్ నర్సంపేట శ్రీ డి. సాంబయ్య, ఏ ఐ ఎం మెంబర్ ఎం ఎల్ ఎస్ సి టి. సునీత, ప్యానెల్ అడ్వకేట్ శ్రీ ఎన్. రమేష్, అడ్వకేట్ ఏ. సుధీర్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డఫోడిల్స్ హైస్కూల్ చైర్మన్ అండ్ కరస్పాండెంట్ చింతల నరేందర్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి చిన్నారికి సురక్షితమైన బాల్యాన్ని అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పోక్సో చట్టం, బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు చట్టం తదితర చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.బాలలపై ఎలాంటి హింస, వేధింపులు జరిగినా, బాల కార్మికులు కనిపించినా వెంటనే 1098 చైల్డ్లైన్ను సంప్రదించాలని, అవసరమైనప్పుడు సమీపంలోని లీగల్ సర్వీస్ కమిటీని ఆశ్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ ఇందుమతి, ప్రధానోపాధ్యాయులు అజీం, ఉప ప్రధానోపాధ్యాయులు రిటా, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం శనివారం సంతలో పశువుల రద్దీతో ఇబ్బందులు!

ఒకేసారి వందలాది గేదెలు, బర్రెల రాకతో ట్రాఫిక్ సమస్య

పశువులకు ప్రత్యేక మార్గం ఏర్పాటు చేయాలని ప్రజల విజ్ఞప్తి

మీడియా టుడే, ఏటూరునాగారం:



ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించే వారపు సంతకు పశువుల రాకతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య సుమారు వందకు పైగా గేదెలు, బర్రెలు ఒకేసారి రోడ్లపైకి రావడంతో సంతకు వచ్చే వ్యాపారులు, కొనుగోలుదారులు, స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పశువులు రోడ్లపై గుంపులుగా కదలడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. సంతలో కొనుగోళ్లు, అమ్మకాలు చేసుకునేందుకు వచ్చే ప్రజలకు రాకపోకలు కష్టంగా మారుతున్నాయి.

పశువుల రాకతో సంతలో గందరగోళం

శనివారం సంత కావడంతో ఉదయం నుంచే ఏటూరునాగారం మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. కూరగాయలు, నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసేందుకు వచ్చే వారితో సంత పరిసరాలు రద్దీగా ఉంటాయి. ఇదే సమయంలో సాయంత్రం పశువులు గుంపులుగా రోడ్లపైకి రావడంతో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతోంది. ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ఇతర వాహనాల రాకపోకలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. పాదచారులు సైతం పశువుల మధ్య నుంచి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటోంది.

పశువులకు ప్రత్యేక మార్గం ఏర్పాటు చేయాలి

ప్రతి శనివారం ఇదే పరిస్థితి పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పశువులను ఒకవైపు నుంచి క్రమబద్ధంగా తీసుకెళ్లేలా ప్రత్యేక మార్గాన్ని ఏర్పాటు చేస్తే ప్రజలకు ఇబ్బందులు తగ్గుతాయని సూచిస్తున్నారు. సంతకు వచ్చే ప్రజలు, వ్యాపారులు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా పశువుల రాకపోకలను నియంత్రించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి

ఏటూరునాగారం వారపు సంతకు వచ్చే ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామపంచాయతీ, పోలీస్ అధికారులు సమన్వయంతో సమస్య పరిష్కారానికి కృషి చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. పశువులను ఒకవైపు నుంచి, ప్రజలు మరియు వాహనాలను మరోవైపు నుంచి వెళ్లేలా ఏర్పాట్లు చేస్తే సంతలో రద్దీ తగ్గడంతో పాటు ప్రమాదాల ముప్పు కూడా తగ్గే అవకాశం ఉంది.ప్రతి శనివారం ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యపై అధికారులు దృష్టి సారించి, పశువుల రాకపోకలకు ప్రత్యేక మార్గం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఘనంగా భారత మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ 42వ వర్ధంతి

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 31):

అచ్చంపేట పట్టణంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో దివంగత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ విగ్రహానికి వర్ధంతి సందర్భంగా శనివారం టిపిసిసి ఉపాధ్యక్షులు దిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పూల మాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూదేశ సమగ్రత, సార్వభౌమత్వం, ఆర్థికాభివృద్ధి, పేదల సంక్షేమం వంటి అంశాలకు తన పాలనలో ప్రాధాన్యమిస్తూ దేశ అభ్యున్నతికి ఇందిరా గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.భారతదేశ రాజకీయ చరిత్రలో ధైర్యానికి, దృఢ సంకల్పానికి, నాయకత్వ పటిమకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ గారని, ఎన్నో సవాళ్లు, ఒడిదుడుకులు ఎదురైనా దేశ ప్రయోజనాలే లక్ష్యంగా ఆమె సాగించిన ప్రస్థానం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.

ఏటూరునాగారంలో ఇసుక దందా జోరు

ప్రభుత్వ అనుమతుల పేరుతో బయట దందా సాగుతోందా?

ట్రాక్టర్ ఇసుకకు రూ.2,500 నుంచి రూ.3,500 వసూలు.. ప్రభుత్వ ఆదాయానికి గండి?



మీడియా టుడే, ఏటూరునాగారం:

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో ఇసుక రవాణా వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఇసుక అక్రమ రవాణా, డంపింగ్ వ్యవహారాలు యథేచ్ఛగా సాగుతున్నాయనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. పట్టపగలు ట్రాక్టర్లతో ఇసుక తరలింపు జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఏటూరునాగారం నుంచి తాడ్వాయి వరకు డంపింగ్..

అందిన సమాచారం ప్రకారం ఏటూరునాగారం నుంచి తాడ్వాయి వరకు ఇసుకను అక్రమంగా తరలించి, వివిధ ప్రాంతాల్లో డంపింగ్ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఒక ట్రాక్టర్ ఇసుకకు రూ.2,500 నుంచి రూ.3,500 వరకు వసూలు చేస్తున్నారని స్థానికులు బహిరంగంగానే చెబుతున్నారు.ఇసుక రవాణా చేసే వారు మాత్రం తమ వద్ద డీడీలు ఉన్నాయని చెబుతున్నారు. అయితే ఆ డీడీలు ఏ ప్రాంతానికి సంబంధించినవి? ఎంత పరిమాణంలో ఇసుక తరలించడానికి అనుమతి ఉంది? నిబంధనల ప్రకారం రవాణా జరుగుతోందా? అనే దానిపై మాత్రం ఎలాంటి స్పష్టత లేదు.

ఎమ్మార్వో నిర్లక్ష్యమా?

మండలంలో ఇసుక రవాణా జరుగుతున్న తీరుపై ఎమ్మార్వో కార్యాలయం ఏం చేస్తోంది? అనే ప్రశ్న ప్రజల్లో వ్యక్తమవుతోంది. అనుమతులకు విరుద్ధంగా ఇసుక తరలింపు జరిగితే అడ్డుకోవాల్సిన బాధ్యత రెవెన్యూ శాఖదే. కానీ క్షేత్రస్థాయిలో ఎలాంటి తనిఖీలు చేపట్టకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.వాహనాలను ఆపి పత్రాలు తనిఖీ చేస్తున్నారా? డీడీలను వెరిపై చేస్తున్నారా? అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? అనే దానిపై ఎమ్మార్వో స్పందించాల్సిన అవసరం ఉంది.

ప్రభుత్వ ఆదాయానికి గండి..

ప్రభుత్వ అనుమతుల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక వ్యాపారం జరుగుతుంటే, అది నేరుగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే. ప్రభుత్వ వనరులను కాపాడాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఏటూరునాగారం నుంచి తాడ్వాయి వరకు జరుగుతున్న ఇసుక రవాణా, డంపింగ్ పై సమగ్ర విచారణ చేపట్టాలి. ఇసుక రవాణాకు సంబంధించిన అనుమతులు, డీడీలు, వాహనాల వివరాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు మేల్కొంటారా? వాస్తవాలను వెలికితీస్తారా? లేక ఈ ఆరోపణలు ఇలాగే కొనసాగుతాయా? అన్నది వేచి చూడాలి.

లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం.



సూర్యాపేట, అక్టోబర్ 31. మీడియా టుడే:

పురపాలక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన 657 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించేందుకు సంబంధించిన మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నందలాల్ పవార్ ఐ.ఏ.ఎస్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి మొరిశెట్టి నివేదిత లక్ష్యాది పాల్గొని లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీ ఉల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ శ్రీ చి. హన్మంత రెడ్డి, హౌసింగ్ పీడీ జబ్బార్ అహ్మద్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ..పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. మొదటి విడతలో సూర్యాపేట నియోజకవర్గానికి మొత్తం 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, అందులో సూర్యాపేట మున్సిపాలిటీకి 319 ఇళ్లు కేటాయించారని గుర్తుచేశారు. తాజాగా 2 వ విడతలో మున్సిపాలిటీకి 657 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించడం ద్వారా ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాల కల సాకారమవుతోందని తెలిపారు. రాబోయే మూడో, నాలుగో విడతల్లో కూడా మరిన్ని ఇళ్లు మంజూరయ్యేలా ప్రభుత్వం కృషి చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పేదల ముఖాల్లో చిరునవ్వులు చూడటం, ప్రతి నిరుపేద కుటుంబానికి ఆత్మగౌరవంతో కూడిన సొంత నివాసం కల్పించడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తోందని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులు అందుకున్న 657 మంది లబ్ధిదారులకు ఈ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యతతో కూడిన సొంతింటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని పటేల్ రమేష్ రెడ్డి ఆకాంక్షించారు. పేదల సొంతింటి కల నెరవేరాలి... ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలి... ఇదే ప్రజా ప్రభుత్వ సంకల్పం.

ఏఐ వచ్చినా మానవ నైపుణ్యాలకు ఎప్పటికీ డిమాండ్ ఉంటుంది

జయేష్ రంజన్ ఐపిఎస్ -మీర్పేట్‌లో టీకేఆర్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా మెగా జాబ్ మేళా

- 150కి పైగా కంపెనీల భాగస్వామ్యం

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడేఅక్టోబర్ 31

న్యూస్: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) అందుబాటులోకి వచ్చిన తర్వాత మనుషులతో పనిలేదనే భావన కేవలం అపోహ మాత్రమేనని తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ ఐపిఎస్ స్పష్టం చేశారు.శనివారం హైదరాబాద్‌లోని మీర్పేట్ టీకేఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) ప్రాంగణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా–2026కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ ఉపాధి మేళాలో 150కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొని నిరుద్యోగ యువతకు నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించాయి.ఈ సందర్భంగా జయేష్ రంజన్ మాట్లాడుతూ.. యువత భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించుకోవడంతో పాటు వ్యక్తిగత నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు. టీమ్‌వర్క్, బాధ్యతాయుతమైన పనితీరు, సృజనాత్మకత ప్రతి ఒక్కరి కెరీర్ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందినా మానవ నైపుణ్యాలు, ప్రతిభకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. మార్కెట్‌లో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను యువత తమ ప్రతిభతో అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. 150కి పైగా కంపెనీలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న టీకేఆర్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని అన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులోనూ విద్యార్థుల ఉపాధి కోసం ఇలాంటి భారీ జాబ్ మేళాలను నిర్వహిస్తామని



వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ డాక్టర్ టి. హరినాథ్ రెడ్డి, ట్రెజరర్ టి. అమర్‌నాథ్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ తీగల అనితా రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. రామస్వామి రెడ్డి, జాబ్ మేళా కన్వీనర్ ఆర్. అయ్యప్ప శర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భద్రతకు భరోసా,నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యమే ధ్యేయం



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

"ప్రజల భద్రతకు భరోసా.. నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యమే ధ్యేయంగా కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమన్ని నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఇటీవల కాలంలో టేకులపల్లి లోని కేసీఆర్ టవర్ ప్రాంతంలో కొంతమంది గంజాయి సేవిస్తున్నారని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో ఖమ్మం డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సిఏఆర్ ఫోర్స్, టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, సెంట్రల్ క్రైమ్ స్టేషన్, ఈగల్ ఫోర్స్, క్లూస్ టీమ్, మొత్తం 286 మంది పోలీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేయడంతో పాటు కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 52 బ్లాక్ లలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సరైన ధ్రువపత్రాలు లేని 62 ద్విచక్ర వాహనాలు,5 ఆటోలు స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. అదేవిదంగా 105 మంది వేలిముద్రలు తీసుకొని పరిశీలించడం జరిగింది. గంజాయి అమ్ముతున్న ఇద్దరిని, గంజాయి సేవిస్తున్న 12 మంది, 50 గ్రాముల పొడి గంజాయి,ముగ్గురు చోరి నిందితులను, ఇద్దరు అనుమానితులు గుర్తించారు. సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ– నేరరహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.ఈ ప్రాతంలో స్థానిక ప్రజలు కోరుకున్నట్లు పోలీస్ పెట్రోలింగ్ మరింత ముమ్మరం చేస్తామని, బెల్ట్ షాపులపై ఎక్సైజ్ శాఖ మాట్లాడి చట్టపరమైన చర్యలు తీసుకోవడంజరుగుతు ందన్నారుప్రధానంగా యువత చెడు అలవాట్లకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దు సూచించారు.మీ కుటుంబం కోసం. మీ పిల్లల భవిష్యత్తు కోసం.మత్తు పదార్థాలకుదూరంగాఉండాలని, "నేటి మీ అప్రమత్తతే. రేపటి మీ పిల్లల భద్రమైనభవిష్యత్తన్నారు'గంజాయి విక్రయదారుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేసి గంజాయి రహిత సమాజ నిర్మాణంలో పోలీసులకు సహకరిస్తూ.యువత భవిష్యత్తును కాపాడటంలో భాగస్వాములు కావాలన్నారు.అదేవిదంగా స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాల వల్ల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు స్థానికులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలపై, నేరస్తుల కదలికపై నిరతరం నిఘా ఉంటుందన్నారు. స్థానికంగా ఏలాంటి గొడవలకు పోకుండా ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో వుండాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం,ఏసీపీలు రమణమూర్తి, ఎస్బీ ఏసీపీ మహేష్, సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణిందర్, సిసియస్ ఏసీపీ సర్వర్, సిఐలు సాదిక్ పాషా, చిట్టిబాబు, కరుణాకర్, శివప్రసాద్, నాగరాజు, ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, పాల్గొన్నారు.

ఉక్కు మహిళ ఇందిరా గాంధీ సేవలు, త్యాగాలు చిరస్మరణీయం

సూర్యాపేట, అక్టోబర్ 31. మీడియా టుడే:

భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా ఈరోజు సూర్యాపేటలోని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో ఇంద్ర గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారతదేశ రాజకీయ, సామాజిక చరిత్రలో ఇందిరా గాంధీ కి విశిష్టమైన స్థానం ఉందని, దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఎన్నో సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని దేశానికి సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించారని పేర్కొన్నారు. దేశ సమగ్రత, సమైక్యత, సార్వభౌమత్వ పరిరక్షణతో పాటు భారతదేశ అభివృద్ధి కోసం ఆమె చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. దేశ ఐక్యతను కాపాడేందుకు, ప్రజల సంక్షేమం కోసం ఆమె తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు భారత రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు.ముఖ్యంగా పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళల సాధికారతకు ఆమె అందించిన ప్రోత్సాహం, చేసిన కృషి ఎంతో గొప్పవని కొనియాడారు. దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసి, ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ఉక్కు మహిళగా నిలిచిన ఇందిరా గాంధీ ధైర్యసాహసాలు, దృఢ సంకల్పం, నాయకత్వ పటిమ నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. దేశ సమగ్రత, అభివృద్ధి కోసం ఆమె అందించిన సేవలు, దేశం కోసం చేసిన త్యాగాలు భారతీయుల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని అన్నారు. ఇందిరా గాంధీ ఆశయాలు, ప్రజాసేవ పట్ల ఆమెకున్న నిబద్ధత, దేశభక్తి భావితరాలకు నిరంతరం స్ఫూర్తినిస్తాయని పేర్కొంటూ ఆ



మహనీయురాలికి మనస్ఫూర్తిగా ఘన నివాళులు అర్పించారు.

పౌరహక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



- ఏఎస్ఐ మల్లేశం,ఆర్ఐ బాలయ్య

మర్కుక్ అక్టోబర్ 31మీడియా టూ డే

పౌరహక్కుల పరిరక్షణలో ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మర్కుక్ ఏఎస్ఐ మల్లేశం,ఆర్ఐ బాలయ్య అన్నారు.మండలంలోని నర్సన్నపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ బాల్ నర్సయ్య అధ్యక్షతన శనివారం పౌరహక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉండాలని అన్నారు.బాల్య వివాహాలు జరిపించడం,బడి ఈడు పిల్లలతో వెట్టిచాకిరీ చేయించడం చట్టరీత్యా నేరమని,అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.గ్రామంలో ప్రజలందరూ స్నేహపూర్వకంగా మెలగాలని, సమాజంలోని అంటరానితనాన్ని,సామాజిక అసమానతలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాంరెడ్డి,వార్డు సభ్యులు,నాయకులు తిరుపతిరెడ్డి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ స్థానాలను అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు కేటాయించాలి

సూర్యాపేట / హుజూర్ నగర్, అక్టోబర్ 31. మీడియా టుడే:



రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఎమ్మెల్సీ స్థానాలను బీసీలకు కేటాయించాలని హుజూర్ నగర్ బీసీ సంఘాల నాయకులు అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని పద్మశాలి భవనంలో బీసీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమ్మేళనంలో సంఘం నాయకులు మాట్లాడుతూబీసీ ల అభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీలు సహకారం అందించాలని జనాభాలో 52 శాతం ఉన్న బీసీలకు ప్రభుత్వం అనేక రంగాల్లో ఉపాధి కల్పించాలని జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని అన్ని రాజకీయ పక్షాలను ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. జాతీయ బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో అన్ని కుల సంఘాలను ఏకతాటి పై తెచ్చే కార్యక్రమానికి పూనుకోవడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో బీసీ ల ఐక్యత చాటాలని పిలుపునిస్తూ కార్తీకమాసంలో అన్ని బీసీ కులాలకు వనబోజన కార్యక్రమ ఏర్పాటుపై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కులసంఘాల నాయకులు గొట్టే రామయ్య, జక్కుల మల్లయ్య యాదవ్, ఎం వెంకటేశ్వర్లు, పాలకూరి బాబు, బొడ్డు గోవిందరావు, చిలక రాజు అజయ్ కుమార్, శెట్టి శ్రీనివాస్, కర్నే కృష్ణ, ఒట్టికూటి శ్రీనివాస్, చేపూరి నరసింహ చారి, గంజి శివ, కంటూ నాగరాజు, శీలం వెంకీ, గోపి గిరీష్, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, ఎస్ వెంకన్న, ఇందిరమ్మ, కంబాల సీతమ్మ, కంచు బ్రహ్మం, చామర్తి నాగ చారి, రుద్రోజు శ్రీనివాస్ ఆచారి, నెమోజు నవీన్ చారి, శ్రీపాద రంగాచారి, పెద్దోజు సూర్యనారాయణ చారి, ఎస్ వెంకటేశ్వర్లు, ములకలపల్లి సీతయ్య, చిలక రాజు లింగయ్య, ప్రభు, భీమిశెట్టి రవికుమార్, కాల్వ వెంకటేశ్వరరావు, మేకల సైదయ్య, రాళ్ల బండి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో పోలీసుల కమ్యూనిటీ కనెక్ట్

- 100 మంది చిన్నారులకు దుస్తుల పంపిణీ

- గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్న భద్రాచలం డీఎస్పీ.



చర్ల ,అక్టోబర్ 31(మీడియా టుడే):

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో చర్ల మండలంలోని చెన్నాపురం, ఎర్రంపాడు గిరిజన గ్రామాల్లో శనివారం కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాలకు చెందిన 100 మంది చిన్నారులకు దుస్తులను పంపిణీ చేశారు.అనంతరం డీఎస్పీ అరుణ్ కుమార్ గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన గ్రామాల సంక్షేమం, అభివృద్ధికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, ప్రజలకు అవసరమైన సమయంలో పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.చిన్నారుల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలని, వారికి నాణ్యమైన విద్య అందించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజు వర్మ, ఎస్ఐ నర్సిరెడ్డి, స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువ క్రీడాకారులకు ప్రోత్సాహం

క్రీడా రంగ అభివృద్ధికి పెద్దపీట



మీడియా టుడే అచ్చంపేట అక్టోబర్ 31

అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షించారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, యువతకు ప్రోత్సాహం.. క్రీడాకారులకు చేయూత అందిస్తుందన్నారు. అచ్చంపేట అభివృద్ధే లక్ష్యమని వారు తెలిపారు.

ఇందిరా గాంధీకి ఎమ్మెల్యే నాగరాజు

డీసీసీ అధ్యక్షుడు అయూబ్ నివాళులు




న్యూఢిల్లీ, అక్టోబర్ 31 మీడియా టుడే,

భారత మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ 42వ వర్ధంతి సందర్భంగా న్యూఢిల్లీలోని 'శక్తి స్థల్' వద్ద వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌తో కలిసి వారు ఇందిరా గాంధీ సమాధి వద్ద నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు దేశ తొలి మహిళా ప్రధానిగా ఇందిరా గాంధీ అందించిన సేవలను, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ఆమె చేసిన కృషిని స్మరించుకున్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు, చేసిన సేవలు భారత రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఆమె చేసిన కృషి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

శివారు వెంకటాపూర్‌లో భూ రీ-సర్వే పనుల పరిశీలించిన తహసీల్దార్ సరిత

మర్కుక్ అక్టోబర్ 31 మీడియా టూ డే



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం శివారు వెంకటాపూర్ గ్రామంలో శనివారం సేవియా నాయక్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను మర్కుక్ తహసీల్దార్ సరిత పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ-భారతి కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ శివారు హద్దుల గుర్తింపు రోవర్ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే సిబ్బందికి పలు సూచనలు చేశారు. సర్వే పనులు వేగవంతంగా పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది ఆర్ ఐ బాలయ్య జీపీ వో సర్వే బృందాలు,పోలీస్ సిబ్బంది గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

టిజిఐడిసి చైర్మన్ మువ్వా ఆధ్వర్యంలో

ఉత్కంఠభరితంగా సాగిన కబడ్డీ ఫైనల్ పోరు

- **నల్గొండ జట్టు రంగారెడ్డి జట్టుపై గెలుపు**
- **టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురి...**



మీడియా టుడే / సత్తుపల్లి అక్టోబర్ 31.

సత్తుపల్లి రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, టి జి ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబు ఆధ్వర్యంలో సత్తుపల్లిలో నిర్వహించిన 73వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది.ఆదినుంచి ఇరు జట్లు హోరాహోరీగా తలపడుతూ అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించాయి. చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో రంగారెడ్డి జట్టుపై నల్గొండ మహిళా జట్టు విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. విజయం సాధించిన నల్గొండ జట్టు క్రీడాకారిణులకు అభినందనలు వెల్లువెత్తాయి. అనంతరం విజేతగా నిలిచిన నల్గొండ, రన్నరప్‌గా నిలిచిన రంగారెడ్డి జట్లకు పొంగులేటి ట్రోఫీలను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్రీడాకారిణులను అభినందించి, మహిళలు క్రీడారంగంలో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాల మహిళా క్రీడాకారిణులకు తమ ప్రతిభను చాటుకునేందుకు గొప్ప వేదిక కల్పిస్తూ, ప్రతిష్ఠాత్మకమైన రాష్ట్రస్థాయి పోటీలను సత్తుపల్లిలో విజయవంతంగా నిర్వహించిన టి జి ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబు క్రీడా ప్రోత్సాహాన్ని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ , ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య , భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు , పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి సి సి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న , ఖమ్మం డి సి సి బి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య , పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్‌ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి , కటికాల క్రిస్టఫర్ బాబు (స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఖమ్మం జిల్లా సెక్రటరీ), కె. స్వాతిముత్యం (స్టేట్ జాయింట్ సెక్రటరీ -- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెక్రటరీ), చి. సుధాకర్ (ఖమ్మం జిల్లా జాయింట్ సెక్రటరీ), మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం.డి. రహేన కమల్ పాషా , మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ బొంతు సుమలత , ఎ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్ , సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు , సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుబ్బారెడ్డి , పట్టణ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా, మట్టా అభిమానులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ త్యాగాలు దేశానికి స్ఫూర్తిదాయకం

దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం

వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి/ రేగొండ మీడియా టుడే అక్టోబర్ 31

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ, భారతరత్న శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా రేగొండ మండల కేంద్రంలో ఆమె విగ్రహానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలను, ఆమె త్యాగాలను ఎమ్మెల్యే స్మరించుకున్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఇందిరాగాంధీ చేసిన కృషి భారత చరిత్రలో చెరగని ముద్ర వేసిందని అన్నారు. దేశ ప్రధానమంత్రిగా ఆమె తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాయని పేర్కొన్నారు.ప్రత్యేకంగా పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఇందిరాగాంధీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. సామాజిక, ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు ఆమె చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొచ్చాయని అన్నారు.దేశ ప్రయోజనాల కోసం ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొని, చివరకు దేశం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానేత ఇందిరాగాంధీ అని ఎమ్మెల్యే కొనియాడారు. ఆమె ధైర్యం, నాయకత్వ లక్షణాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఇందిరాగాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, లౌకికవాదం, దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్మరించుకున్నారు.



ఘనంగా భూపాలపల్లి లో రాష్ట్రీయ ఏక్తాదివస్ జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు

జిల్లా రెవెన్యూ అధికారి వసంత కుమారి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి

మీడియా టుడే అక్టోబర్ 31:



భారతదేశ ఉక్కు మనిషి,స్వతంత్ర భారత తొలి ఉప ప్రధానమంత్రి,హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకొని శనివారం ఐడీఓసీ కార్యాలయంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ ఐక్యతా దినోత్సవం) వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వసంత కుమారి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ, స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని అన్ని సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేసి, దేశ ఐక్యతకు, సమగ్రతకు బలమైన పునాది వేసిన మహనీయుడు సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అని కొనియాడారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వ పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి, చూపిన దూరదృష్టి భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి అధికారులతో, సిబ్బందితో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐక్యత, సమగ్రత, అంతర్గత భద్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసులు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటం ఆగదు

ఢిల్లీ మహాధర్నాకు భారీగా తరలిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ శ్రేణులు

- DCC అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో । రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే అక్టోబర్ 31

న్యూస్: దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను, ప్రజల ఓటు హక్కును పరిరక్షించాలనే లక్ష్యంతో నవంబర్ 1న న్యూఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించనున్న మహాధర్నాకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ూ×జజ, ఇండియా కూటమి పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి 800 మందికి పైగా కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరినట్లు రంగారెడ్డి జిల్లా ణజజ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి వెళ్లకుండా ప్రత్యేక రైళ్లను నిరాకరించి అడ్డంకులు సృష్టించిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేపట్టిన పోరాటం ఆగదని స్పష్టం చేశారు.కేంద్రం సృష్టించిన అడ్డంకులను అధిగమిస్తూ జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిన్న ప్రత్యేక బస్సులు, రైళ్ల ద్వారా ఢిల్లీకి బయలుదేరగా, ఈరోజు పలువురు ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు విమానాల ద్వారా ఢిల్లీకి చేరుకున్నారని తెలిపారు.షాద్‌నగర్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, ఎల్‌బీనగర్, చేవెళ్ల, కల్వకుర్తి నియోజకవర్గాల పరిధిలోని మండల, పట్టణ, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఇతర అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు ఈ మహాధర్నాలో పాల్గొనేందుకు తరలివెళ్లినట్లు వెల్లడించారు.ూ×జజ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ూజజ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు ఢిల్లీలో నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేస్తామని పారిజాత నర్సింహారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఓటు హక్కును కాపాడటమే లక్ష్యంగా సాగుతున్న ఈ పోరాటంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఐక్యతను, సత్తాను దేశ రాజధానిలో చాటిచెబుతామని ఆమె పేర్కొన్నారు.



ఎల్‌నినోపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

ప్రజలు, రైతులు అప్రమత్తం కావాలి!- గ్రామగ్రామానా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

- రైతులకు ముందస్తు హెచ్చరికలు, ప్రత్యామ్నాయ సాగుపై దిశానిర్దేశం చేయాలి



భద్రాద్రి కొత్తగూడెం ,అక్టోబర్ 31(మీడియా టుడే):

ఎల్‌నినో ప్రభావంతో రానున్న కాలంలో వర్షాభావం, అధిక ఉష్ణోగ్రతలు, నీటి ఎద్దడి వంటి పరిస్థితులు ఎదురయ్యే అవకాశాల నేపథ్యంలో జిల్లా ప్రజలను, ముఖ్యంగా రైతులను ముందుగానే అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉంది. ఈ అంశంపై అధికారులు కేవలం సమీక్షలకే పరిమితం కాకుండా ప్రతి గ్రామంలో, ప్రతి మండల కేంద్రంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలు, రైతు సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.రైతులకు ఎల్‌నినో ప్రభావం వ్యవసాయంపై ఎలా ఉండవచ్చు, నీటి లభ్యతను బట్టి ఏ పంటలు సాగు చేయాలి, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలు ఏమిటి, పంటలను నీటి ఎద్దడి నుంచి ఎలా కాపాడుకోవాలి అనే అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులు వివరించాలి. రైతు వేదికలు, గ్రామసభలు, పంచాయతీ సమావేశాల ద్వారా శాస్త్రీయ సాగు పద్ధతులు, నీటి పొదుపు విధానాలు, పంట మార్పిడి, సూక్ష్మ సేద్యం వంటి అంశాలపై అవగాహన కల్పించాలి.అదేవిధంగా ప్రజలకు తాగునీటి పొదుపు, వర్షపు నీటి నిల్వ, ఇంకుడు గుంతల నిర్మాణం, బోర్లు--బావుల నీటిని బాధ్యతాయుతంగా వినియోగించడం, చెరువులు--కుంటల సంరక్షణపై అవగాహన కల్పించాలి. వేసవిలో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్న గ్రామాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ తాగునీటి సరఫరా ప్రణాళికలను సిద్ధం చేయాలి. పశువులకు తాగునీరు, మేత కొరత తలెత్తకుండా పశుసంవర్ధక శాఖ కూడా ముందస్తు చర్యలు చేపట్టాలి.జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ, నీటిపారుదల, గ్రామీణ నీటిసరఫరా, పంచాయతీరాజ్, భూగర్భజలాల శాఖలు సమన్వయంతో కార్యాచరణ రూపొందించాలి. ప్రతి మండల కేంద్రంలో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు గ్రామాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి స్థానిక నీటి వనరుల పరిస్థితి, రైతుల సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలి. ఎల్‌నినోపై వాతావరణ శాఖ తాజా సూచనలను స్థానిక భాషలో ప్రజలకు చేరవేయాలి.సంక్షోభం వచ్చిన తర్వాత స్పందించడం కంటే.. ముందుగానే ప్రజలను, రైతులను అప్రమత్తం చేసి సిద్ధం చేయడం ఎంతో ముఖ్యం. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం ముందస్తు కార్యాచరణతో పాటు ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించాలని, నీటి సంరక్షణను ప్రతి గ్రామంలో ప్రజా ఉద్యమంగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 31):

తొలి మహిళ భారత ప్రధాని ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరాగాంధీ 42వ వర్ధంతి ని శనివారం అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా దేశానికి విశిష్ట సేవలందించి,దేశ సమగ్రత మరియు ఐక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేశారని, శ్రీమతి ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలను, ప్రజాసంక్షేమం మరియు దేశాభివృద్ధి కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నార

గజ్వేల్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

- ఘనంగా నివాళులర్పించిన టిఆర్ఎస్ నాయకులు సిలివేరి ఇంద్ర గౌడ్

గజ్వేల్ అక్టోబర్ 31 మీడియా టూ డే :



సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో భారతదేశ ఉక్కు మనిషి స్వతంత్ర భారత్ తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ గజ్వేల్ నియోజకవర్గం నాయకులు సిలివేరి ఇంద్ర గౌడ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిలివేరి ఇంద్ర గౌడ్ మాట్లాడుతూ భారతదేశ ఐక్యతకు సమగ్రతకు మూలస్తంభం సర్దార్ వల్లభాయ్ పటేల్. దేశ స్వాతంత్ర్యం అనంతరం 560కి పైగా ఉన్న సంస్థానాలను విలీనం చేసి అఖండ భారతదేశాన్ని నిర్మించిన మహోన్నత నాయకుడు ఆయన. అందుకే ప్రపంచవ్యాప్తంగా ఆయనను ఉక్కు మనిషి (ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా) అని కొనియాడుతారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత్ యూనియన్‌లో విలీనం చేయడంలో ఆయన చూపిన చొరవ ధైర్యసాహసాలు తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయం.ఆయన ఆశయాలు జాతీయ భావాలు నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం.ప్రతి ఒక్కరూ సర్దార్ పటేల్ చూపిన ఐక్యతా మార్గంలో నడుస్తూ దేశాభివృద్ధికి సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పార్టీకి చెందిన స్థానిక నాయకులుఎకార్యకర్తలు మరియు పట్టణ ప్రముఖులు విశేషంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ పట్టణ సీనియర్ నాయకులు అలిపాష, కనకచారి,గణేష్ పాల్గొన్నారు.

కల్లెడలో నూతన వారపు సంత ప్రారంభం

పర్వతగిరి అక్టోబర్ 31 మీడియట్ టుడే



మండల ప్రజలు, వ్యాపారులు, వినియోగదారుల సౌకర్యార్థం కల్లెడ గ్రామంలో నూతనంగా వారపు సంతను ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలోని బైపాస్ రోడ్డులో ఉన్న ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో ఈ సంతను నిర్వహించనున్నట్లు వెల్లడించారు.నవంబర్ 5వ తేదీ గురువారం ఉదయం గ్రామ సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ పాలకవర్గం చేతుల మీదుగా వారపు సంత ప్రారంభోత్సవం జరగనుందని తెలిపారు. ప్రతి గురువారం ఈ సంత కొనసాగుతుందని పేర్కొన్నారు.ప్రారంభోత్సవం సందర్భంగా సంతలో వ్యాపారాలు నిర్వహించుకునే వ్యాపారులకు ఉచితంగా స్థలం, అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు సర్పంచ్ వెల్లడించారు. పర్వతగిరి మండల ప్రజలు, పరిసర గ్రామాల ప్రజలు, వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ పంచాయతీ పాలకవర్గం కోరింది.

ఘనంగా భారత మాజీ ప్రధాని స్వర్గీయ

ఇందిరా గాంధి 42వ వర్ధంతి వేడుకలు

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 31



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ గౌడ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 42వ వర్ధంతి వేడుక సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదటి మహిళా ప్రధానిగా సేవలందించారు 16 సంవత్సరాలు భారతదేశానికి ప్రధానిగా చేశారు. ఇందిరాగాంధీ పరిపాలనలో 14 బ్యాంకుల జాతీయకరణ గరీబ్ హటావో నినాదంతో దేశంలో పేదరిక నిర్మూలనకు ఎంతగానో కృషి చేసారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్ డిసిసి కార్యదర్శి కుర్షిద్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ పిఏసిఎస్ డైరెక్టర్ ఎమ్మే మల్లేశం పాలకూర వెంకటేశం కాసుల వెంకటేశం కొండూరు సాయి చిలుకూరు సత్తిరెడ్డి రాచమల్ల తిరుపతయ్య దండె మల్లికార్జున్ ఎమ్మె లక్ష్మయ్య బత్తిని బాలిశెట్టి ఎమ్మే లింగస్వామి గోద అచ్చయ్య పబ్బు శెట్టయ్య ఎదురుగట్ల బాల నరసింహ జనగాం దశరథ కీర్తి రమేష్ పొలెపాక భిక్షపతి తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ 42వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

అర్పించిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

మీడియా టుడే/ సత్తుపల్లి

- అక్టోబర్ 31.



భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన స్వర్గీయ ఇందిరా గాంధీ 42వ వర్ధంతిని పురస్కరించుకుని సత్తుపల్లి పట్టణంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలను, దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన కృషిని స్మరించుకున్నారు. దేశ అభివృద్ధి కోసం ఆమె తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు, ప్రజాసేవ పట్ల ఆమెకు ఉన్న నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, వార్డు కౌన్సిలర్లు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని ఇందిరా గాంధీ కి ఘనంగా నివాళులర్పించారు.ఇందిరా గాంధీ ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి చిరస్మరణీయం.

ఉక్కు మనిషికి కళాత్మక నీరాజనం

సబ్బుబిళ్లపై సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రరూపం

సూక్ష్మ కళతో దేశభక్తిని చాటుకున్న రామకోటి రామరాజు

గజ్వేల్ అక్టోబర్ 31 మీడియా టుడే :



సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని, భారతదేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు వినూత్న రీతిలో ఘన నివాళులర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన భక్తికిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు. సాధారణ సబ్బుబిళ్లపై పటేల్ ముఖచిత్రాన్ని అత్యంత సూక్ష్మంగా చిత్రించి తన కళా ప్రతిభతో దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ ఆయన దృఢ సంకల్పం, నాయకత్వ లక్షణాలు, దేశ ఐక్యత కోసం చేసిన కృషి ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే కాదు, వారి ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని రామకోటి రామరాజు పిలుపునిచ్చారు.

ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఇందిరా గాంధీ వర్ధంతి


ఆలేరు ఆర్సీ, అక్టోబరు31 /మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శనివారం రోజు ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డు వద్ద గల ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప వ్యక్తి ఇందిరా గాంధీ అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు జిల్లా కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు పరాభవం, బీఆర్ఎస్‌కు ఆదరణ కరువు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు - మాజీ ఎం ఎల్ ఎ సంకినేని వెంకటేశ్వరరావు



సూర్యాపేట, అక్టోబర్ 31. మీడియా టుడే:

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ముఖ్య నాయకుల సమీక్షా సమావేశం శనివారం స్థానికంగా బిజెపి కార్యాలయం లో నిర్వహించబడింది. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు ప్రక్రియ మరియు పార్టీ కార్యాచరణపై ఈ సమావేశంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ్యులు శ్రీ సంకినేని వెంకటేశ్వరరావు హాజరై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, ముఖ్యంగా బీజేపీ సానుభూతిపరులు, జాతీయవాదులందరినీ ఎమ్మెల్సీ ఓటర్లుగా అత్యధిక సంఖ్యలో నమోదు చేయించాలని నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క అర్హుడిని ఓటరుగా చేర్పించే బాధ్యతను నాయకులు చురుగ్గా తీసుకోవాలని, ఓటర్ల నమోదు ప్రక్రియను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని సానుకూల దృక్పథంతో దిశానిర్దేశం చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ దారుణంగా పడిపోయిందని ఈ సందర్భంగా ఆయన విమర్శించారు. ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 'సున్నా' స్థానాలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. చివరకు కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో సైతం నాలుగు ఎమ్మెల్సీ స్థానాల్లో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుందని గుర్తుచేశారు. ప్రజలు కాంగ్రెస్ వైఖరిని గమనిస్తున్నారని, ఆ పార్టీకి భవిష్యత్తు లేదని స్పష్టం చేశారు. మరోవైపు రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి దయనీయంగా మారిందని, ఆ పార్టీని తెలంగాణలో ఇప్పుడు ఎవరూ పట్టించుకునే స్థితిలో లేరని పేర్కొన్నారు. ప్రజాదరణ కోల్పోయిన ఆ పార్టీలకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, తెలంగాణలో ప్రత్యామ్నాయం కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. సమావేశ ప్రారంభానికి ముందు, భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి (రాష్ట్రీయ ఏకతా దివస్) సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ శాసనసభ్యులు శ్రీ సంకినేని వెంకటేశ్వరరావు తో పాటు నియోజకవర్గ ముఖ్య నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ సమగ్రత, ఐక్యత కోసం సర్దార్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చలమల నరసింహ, మండల పార్టీ అధ్యక్షులు అలుగుబెల్లి సైదిరెడ్డి, తాళ్లపల్లి మధు, మాధవరపూ అనిల్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పందిరి రాంరెడ్డి, పేర్వాల లక్ష్మణరావు , జిల్లా సీనియర్ నాయకులు రమావత్ మంగతా నాయక్ మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఎల్నినో సమయంలో పేదల పొట్ట కొట్టొద్దు

కొల్లాపూర్ చౌరస్తాలో పేదలకు ఉన్న ఉపాధిని తొలగించొద్దు - బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 31):

నాగర్ కర్నూల్ పట్టణంలోని కొల్లాపూర్ చౌరస్తాలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేదల ఉపాధిని తొలగించాలనే మున్సిపల్ అధికారుల నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం బిఎస్పీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్ మాట్లాడుతూ కొల్లాపూర్ చౌరస్తాలో ఎస్పీ కార్యాలయం పక్క నుంచి చౌరస్తా వరకు దాదాపు 10 మంది నిరుపేదలు చిన్న చిన్న డబ్బాలు ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వీరు రోజుకు కేవలం రూ.200 నుంచి రూ.300 వరకు సంపాదించుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని, అంతేకాకుండా ప్రతిరోజూ రూ.50 నుంచి రూ.100 వరకు తైబజార్ రుసుము కూడా చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు లేక నిరుపేదలు పట్టణాలకు వలస వస్తున్నారని, మరోవైపు వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎల్‌నినో ప్రభావం ఉంటుందని ప్రభుత్వం చెబుతున్న ప్రస్తుత తరుణంలో పేదలకు ఉన్న కొద్దిపాటి ఉపాధిని కూడా తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం కొత్తగా ఉపాధి అవకాశాలు కల్పించకపోయినా పర్వాలేదు కానీ, ఇప్పటికే జీవనోపాధి పొందుతున్న పేదల పొట్ట కొట్టడం మాత్రం తగదన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మున్సిపల్ అధికారులకు డబ్బాల సమస్య తప్ప పట్టణంలో పరిష్కరించాల్సిన ఇతర సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నవంబర్ 3వ తేదీలోగా డబ్బాలను తొలగించాలని గడువు విధించడం పేదల పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని విమర్శించారు. పట్టణ సుందరీకరణ పేరుతో నిరుపేదల జీవనోపాధిని దెబ్బతీయడం సరికాదని, పట్టణ అభివృద్ధితో పాటు పేదల ఉపాధికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదల ఉపాధికి ఎలాంటి భంగం కలగకుండా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా వారి జీవనోపాధిని తొలగించవద్దని స్పష్టం చేశారు. నిరుపేదలకు అండగా బిఎస్పీ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని, ఈ సమస్యపై కలిసి వచ్చే అన్ని భాగస్వామ్య పక్షాలను కలుపుకొని సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గారిని కలిసి పేదల సమస్యను వివరించి న్యాయం చేయాలని కోరుతామని పృథ్వీరాజ్ తెలిపారు. అవసరమైతే పేదల తరపున నిరంతరం పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ తాడూరు మండల అధ్యక్షులు జన్ను ఆంజనేయులు, పద్మ, లావణ్య, బాలిశ్వరమ్మ, గీత తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆర్టీవో కార్యాలయం ఏర్పాటుకు అనువైన స్థల గుర్తింపుతో పాటు ప్రతిపాదనలు అందజేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి
మీడియా టుడే అక్టోబర్ 31:

నూతన ఆర్డిఓ కార్యాలయం ఏర్పాటుకు అనువైన స్థల గుర్తింపుతో పాటు ప్రతిపాదనలు అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా కేంద్రలోని భూపాలపల్లి ఆర్డీఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, కార్యాలయంలోని వివిధ విభాగాల పనితీరును, రెవెన్యూ సంబంధిత అంశాల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా నూతన ఆర్డీవో కార్యాలయ నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ, జీవో 76, జీవో 59 కింద అందిన దరఖాస్తులు, వాటి విచారణ పురోగతి, హైకోర్టు కేసులు, పట్టభద్రుల ఓటరు నమోదు, ఆర్ అండ్ ఆర్, గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి అవసరమైన భూసేకరణ తదితర అంశాల వివరాలుఅడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఆర్డీవో కార్యాలయ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని గుర్తించి, భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు సంబంధిత ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు.జీవో 59 కింద అందిన దరఖాస్తుల విచారణను వేగవంతం చేసేందుకు మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులను ప్రాతిపదికగా తీసుకుని, క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్దేశిత చెక్‌లిస్ట్ ప్రకారం పారదర్శకంగా విచారణ చేపట్టి, అర్హతలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎలాంటి జాప్యానికి తావులేకుండా నిర్దిష్ట గడువులో ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించి సకాలంలో కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని, న్యాయపరమైన అంశాల్లో నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి పారదర్శకమైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుని బెదిరింపులపై

మోత్కూరులో జర్నలిస్టుల నిరసన



ఆలేరు ఆర్సీ, అక్టోబరు31/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలో ప్రజావారధి జర్నలిస్టు అవిశెట్టి యాదగిరిపై బెదిరింపులకు పాల్పడిన కాంగ్రెస్ నాయకుడు చింతల విజయ భాస్కర్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మోత్కూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. జర్నలిస్టుగా రాసిన వార్తపై ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఖండించాలి లేదా వివరణతో కూడిన ప్రెస్ నోట్ ఇవ్వాలి తప్ప ఇలా బెదిరింపులకు పాల్పడడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజా సమస్యలతో పాటు రాజకీయ పార్టీల నాయకుల వార్తలను నిష్పక్షపాతంగా వార్తలు జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడటం పత్రికా స్వేచ్ఛను హరించడమేనని, జర్నలిస్ట్ పై బెదిరింపులో పాల్పడిన కాంగ్రెస్ లీడర్ విజయభాస్కర్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరు ప్రదీప్ శర్మ, ప్రధాన కార్యదర్శి కాపర్తి సైమన్, జర్నలిస్టులు బొడిగె శ్రీహరి, కూరెళ్ల వెంకన్న, మాశెట్టి వెంకన్న, దబ్బెటి రమేష్, గంట శ్రీనివాస్ రెడ్డి, గాదెనబోయిన నాగరాజు, కూరెళ్ల విష్ణు, మోత్కూరు రమేష్, వారాల రాకేష్, నర్రె సురేష్, వారాల నరేష్, గనగాని రాజేష్, గోపాల్దాస్ సాయి, అవిశెట్టి యాదగిరి, ఎర్రవెల్లి మధు,తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని సత్కరించిన

మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



ఆలేరు ఆర్సీ, అక్టోబరు31/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో కొండాపూర్ గ్రామానికి చెందిన తొలిచుక్క కుమార స్వామి (లైన్-మన్)ఉద్యోగ పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సత్కార సభలో పాల్గొని వారి దంపతులను సత్కరించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మరియు ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో

పాల్గొన్న గొంగిడి మహేందర్ రెడ్డి



ఆలేరు ఆర్సీ, అక్టోబరు31/మీడియా టుడే:

రానున్న హైదరాబాద్ -- రంగారెడ్డి -- మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శనివారం రోజు ఉప్పల్ నియోజకవర్గం, ఏఎస్ రావు నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశానికి ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్, మాజీ డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచిస్తూ, ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా చేపట్టాల్సిన కార్యాచరణపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.

మోటకొండూర్ మండల కేంద్రంలో ఘనంగా

మాజీ ప్రధానమంత్రి దివంగత ఇందిరాగాంధీ 42వ వర్ధంతి



ఆలేరు ఆర్సీ, అక్టోబరు31/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ 42వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రాజనాథరాజు పట్టణ అధ్యక్షులు బుగ్గ కొమరయ్య ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చేసిన సేవలను కొనియాడారు. భారత ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరాగాంధీ 11 సంవత్సరాలు భారత ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన ఏకైక మహిళగా ప్రసిద్ధికెక్కినారు.బడుగు బలహీన వర్గాల వారికి చేసిన సేవలను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పించినారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ పిఏసిఎస్ చైర్మన్ నెమ్మని సుబ్రహ్మణ్యం మాజీ ఎంపీపీ వీసం వెంకటేశ్వర్లు ఆత్మ డైరెక్టర్ రేగు రమేష్ వార్డు సభ్యులు జూకంటి మధు బాల్ద మధు నకిర్త ఉప్పలయ యూత్ కాంగ్రెస్ నాయకులు క్యాస గల్ల చందు పంతంగి ఉదయ్ సంఘ శేఖర్ భూమండల ఇస్తారి మోటే మల్లేష్ సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి బీరకాయల యాదగిరి ఎత్తరి బాలరాజు రేగు అశోక ఆలేటి ఉమేష్ ఆద్దమడుగు నాగరాజు గవ్వల సిద్ధులు దయ్యాల పాండు జివిలికపల్లి రాములు రేగు నరసింహులు రఘురాములు మహేష్ జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోట్ల కవిత తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు, ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు31/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో శనివారం రోజు సర్దార్ వల్లభభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పింగళి విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పింగళి విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడని, స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని వందలాది సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి జాతీయ సమైక్యతకు పునాది వేశారని అన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రజలు ఆయనను ఉక్కు మనిషి (×తీశీఅ మీఱఅ శీట ×అఎఱఱ)గా గౌరవిస్తారని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆయన చూపిన ధైర్యం,పట్టుదల,నాయకత్వ లక్షణాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. సర్దార్ పటేల్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని దేశ ఐక్యత, అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ చేడ నాగన్న, మండల ఉపాధ్యక్షులు వెంపటి సురేష్,కోశాధికారి పరమేశ్వరి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సంగీత, గుండాల గ్రామ శాఖ అధ్యక్షులు అవిరెండ్ల సతీష్, సీనియర్ నాయకులు ఎల్లమ్మ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు ఆర్సీ, అక్టోబరు31/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట బీర్ల నిలయంలో ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో శనివారం రోజు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయామండలాల కాంగ్రెస్ పార్టీ మండల కమిటీలు, నాయకులు,లబ్ధిదారులు, ఆత్మకూరు(ఎం)మండల పిఏసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి,కార్యనిర్వాహక అధ్యక్షుడు ముద్దసాని సిద్దయ్య గౌడ్, పట్టణ అధ్యక్షుడు డి భాస్కర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కోరే మల్లేశం తదితర ఆత్మకూరు(ఎం)మండల నాయకులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర గవర్నర్, ఐటీ శాఖ మంత్రి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు ఆర్సీ, అక్టోబరు31/మీడియా టుడే:



తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాదగిరిగుట్టలో వేద విద్యను అభ్యసించి, పరీక్షల్లో ఉత్తీర్ణులై మెరిట్ సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా ఒక్కొక్కరికి రూ.15,000 చొప్పున చెక్కులను పంపిణీ చేశారు.

ఉద్యోగ విరమణ పొందిన లైన్‌మెన్ దంపతులకు బీర్ల అయిలయ్య ఘన సత్కారం

ఆలేరు ఆర్సీ, అక్టోబరు31/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో కొండాపూర్ గ్రామానికి చెందిన తొలిచుక్క కుమారస్వామి (లైన్‌మెన్) ఉద్యోగ పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సత్కార సభలో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన కుమారస్వామిని, వారి సతీమణిని శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఉద్యోగ జీవితంలో అంకితభావంతో విధులు నిర్వర్తించి ప్రజలకు సేవలందించిన కుమారస్వామి సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఏరియా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన పడిగల ప్రదీప్ కాంగ్రెస్ నాయకులు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు31/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 42వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి పండ్లు బెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పడిగల ప్రదీప్,మున్సిపల్ మాజీ చైర్మన్,బాలరాజు,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణలో న్యాయవాదులు కీలకపాత్ర పోషించాలి

న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడాలి, న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలి

రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్, ఐలు రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ

ఆలేరు ఆర్సీ, అక్టోబరు31/మీడియా టుడే:



రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య హక్కులను, న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షించడంలో న్యాయ వాదులు ముందుండాలని రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్, ఐలు రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి పట్టణ పరిధిలోని న్యూ వివేరా హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా రెండవ మహాసభల సందర్భంగా " రాజ్యాంగ పరిరక్షణ -- న్యాయవాదుల పాత్ర " అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాపాడటం న్యాయవాదుల బాధ్యత అని, సామాన్య ప్రజలకు సామాజిక న్యాయం అందేలా కృషి చేయాలని తెలిపారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఐలు రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, సంక్షేమ నిధిని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. జూనియర్ న్యాయవాదులకు ఐదు సంవత్సరాలపాటు రాష్ట్ర ప్రభుత్వమే నెలవారీ స్టైఫండ్ చెల్లించాలని, 2019 తర్వాత నమోదు చేసుకున్న న్యాయవాదులందరికీ సంక్షేమ నిధిలో సభ్యత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులకు ఆరోగ్య బీమా, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని వారు సూచించారు. తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు మందాడపు శ్రీనివాసరావు,వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళా, దివ్యాంగ న్యాయవాదులకు కోర్టుల్లో ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల హక్కుల పరిరక్షణతోపాటు ప్రజాస్వామ్య, లౌకిక విలువల రక్షణ కోసం ఐలు నిరంతరం పోరాడుతుందని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో న్యాయవాదుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించామని, రాబోయే కాలంలో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ మహాసభలకు జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి కుమార్ అధ్యక్షత వహించగా. ఈ మహాసభలో డి.ఎల్.ఎస్.ఏ కార్యదర్శి మాధవిలత, నిస్సంగి విద్యాసాగర్, ఐలు జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్కదువ్వు సోమయ్య , సీనియర్ న్యాయవాదులు కల్లూరి రవీందర్ రెడ్డి,ఉయ్యాల హనుమంతు, కేమా రమదాన్, ఐలు జిల్లా నాయకులు తడక మోహన్, ఎండి. నేహాల్, బొడ్డు కిషన్, పిడుగు ఐలయ్య, జిట్టా భాస్కర్ రెడ్డి, యాదాసు యాదయ్య, ఎండి. ఖయ్యూం, జెల్ల రమేష్, బీమగని శ్రీనివాస్, గడ్డం నరసింహ, పి. రవి, గిరి, కళకుంట్ల జయ, వెన్నెల, కొండమడుగు నాగమణి, సంతోష తోపాటు జిల్లా పరిధిలోని వివిధ కోర్టులకు సంబంధించిన ఐలు నాయకులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

నవంబర్ 15న లక్ష మంది రైతులతో భారీ బహిరంగ సభ

అఖిలభారత కిసాన్ సభ (ఏఐకేఎస్)36వ జాతీయ మహాసభలను

జయప్రదం చేయండి. నవంబర్ 15 నుండి 18 వరకు ఏఐకేఎస్ అఖిలభారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను నల్లగొండలో నిర్వహిస్తున్నామని, మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో మహాసభల కరపత్రాలను తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటపురిటి గడ్డ నల్లగొండ లో అఖిలభారత రైతు సంఘం (ఏఐకేఎస్)36వ మహాసభల సందర్భంగా నవంబర్ 15వ తేదీన 15వేల మంది ఎర్ర చొక్కా రైతు వాలంటీర్లతో కవాతు నిర్వహించనున్నామని, లక్ష మందిరైతులతో మహా ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ 15 నుండి 18 వరకు జరిగే మహాసభలలో భారత వ్యవసాయ రంగం, రైతాంగ సమస్యలపై లోతైన చర్చలు జరిపి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఉద్యమాలకు పదం పెడతారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు, రైతాంగం పై ప్రభావాలు , కౌలు రైతుల వ్యవసాయ సంక్షో ప్రభావాన్ని సమగ్రంగా చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. 1936లో ఏర్పడిన అఖిల భారత కిసాన్ సభ జాతీయోద్యమ స్ఫూర్తితో అనేక రైతాంగ పోరాటాలకు నాయకత్వం వహించినటువంటి ఘనమైన చరిత్రకు సాక్షి భూతంగా నిలిచిందని పేర్కొన్నారు. 1946లో తెలంగాణలో "దున్నే వానికే భూమి కావాలి"వెట్టి చాకిరీ నుంచి విముక్తి కావాలనే లక్ష్యంతో మహత్తర రైతాంగ పోరాటం జరిగి నేటికీ 20 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 80 వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. గొప్ప చరిత్ర కలిగిన ఏఐకేఎస్,దేశవ్యాప్తంగా రైతుల రుణమాఫీ, రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలు, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలు చేయాలని, విదేశీ దిగుమతులపై సున్న 0 టాక్స్ కు వ్యతిరేకంగా 440 రైతు సంఘాల ఐక్యం చేసి పోరాటాలని నిర్వహించటం జరిగిందని పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,94,000 మంది పట్టాదారులు పాస్బుక్కులు కలిగిన



రైతులు వ్యవసాయం పనిచేస్తున్నారని జిల్లాలో రైతాంగ సమస్యలపై అనేక సాగునీటి తాగునీటి ఉద్యమాలను నిర్వహించామని తెలిపారు. మహాసభల జయప్రదానికై రైతులు శ్రేయోభిలాషులు సంపూర్ణ సహకారం అందించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వి గోపాల్ రెడ్డి అధ్యక్షులు నాయిని కృష్ణారెడ్డి కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ రెడ్డి సహ కార్యదర్శి మల్లెల శ్రీశైలం రేసు యాదిరెడ్డి వృత్తి సంఘాల మండల కన్వీన రూ వేముల బిక్షం సోలిపురం వెంకటరెడ్డి మంగా జానయ్య నోముల నర్సయ్య బొలుగుల గోపా లు నాయిని రోసి రెడ్డి వంగపెల్లి నర్సయ్య అంబోజు దశరథ తదితరులు పాల్గొన్నారు.

చీడకు 'కంది'పోకుండా రైతులు జాగ్రత్తవహించాలి

పంట మొగ్గ దశ నుండే రైతులు అప్రమత్తం కావాలి! -సమగ్ర చీడపీడల యాజమాన్యంతోనే అధిక దిగుబడులు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు31/మీడియా టుడే:

వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతంలోటు నేపథ్యంలో ఈ వానాకాలంలో వ్యవసాయశాఖ క్షేత్రస్థాయిలో ఆరుతడి పంటల సాగుపై రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా పథకం ద్వారా డబ్ల్యూ.ఆర్.జిఇ -255, పి.ఆర్.జి-176 కంది విత్తనాలను రైతులకు సబ్సిడీపై ఇవ్వడం జరిగింది. తదనుగుణంగా కొంత వరకు రైతులు కంది సాగుకు మొగ్గు చూపారు. ప్రస్తుతం కంది పంట మొగ్గ నుండి పూత దశకు చేరుకుంటుండటంతో రైతులు చీడపీడల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఈ దశ నుంచి పూత, కాయల అభివృద్ధి దశ వరకు పంటను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, పురుగుల ఉనికిని ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపడితే దిగుబడి నష్టాలను తగ్గించుకోవచ్చని వ్యవసాయ విస్తరణ అధికారులు ముప్పిడి అశోక్ కుమార్,బి రాజశేఖర్ లు తెలిపారు

.క్రమంతప్పకుండా పర్యావేక్షణ అవసరం: కంది పంటలో మొగ్గ, పూత, కాయల దశలు అత్యంత కీలకమైనవి. ముఖ్యంగా కందిలో మారుకా మచ్చల పురుగు, శనగ పచ్చ పురుగు, కాయ ఈగ వంటి చీడలు పంట దిగుబడిపై ప్రభావం చూపుతాయి. మొగ్గలు, పూతలను పురుగులు ఆశించడం ప్రారంభిస్తే కాయలు ఏర్పడే సమయంలో నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది. అందువల్ల రైతులు వారానికి కనీసం రెండుసార్లు పొలాన్ని పరిశీలిస్తూ మొగ్గలు, ఆకులు, పూత, లేత కాయలపై పురుగుల లక్షణాలను గమనించాలి.

మారుకా మచ్చల పురుగుతో మొగ్గలు,పూతకు నష్టం :

దీనినే బాజు పురుగు అని అంటారు,సరియైన సమయంలో నివారణ చర్యలు చేపట్టకపోతే దీనివలన సుమారు 80% దిగుబడి నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ పురుగు లార్వాలు



మొగ్గలు, పూతలను ఒకదానితో ఒకటి కలిపి జాలంలా అల్లి లోపల ఉండి తింటాయి. పూతలు అతుక్కొని ఎండి పోవడం, మొగ్గలు దెబ్బతినడం దీని ప్రధాన లక్షణాలు. పూత ప్రారంభ దశలోనే వేపనూనె ఏ5మీ.లి/లీ నీటికి కలిపి పిచికారీ చేసుకోవడం వలన రెక్కలపురుగు గుడ్లను పెట్టకుండా నివారిం చవచ్చు. చీడ లార్వాలు కనిపించినట్లయితే వెంటనే క్లోరిపైరిపాస్ఏ2.5మీ.లి లేదా ఎసిఫెట్ఏ1.5గ్రా లీ.నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. ఒకవేళ పురుగు ఉధృతి అధికంగా ఉన్నట్లయితే వెంటనే స్పైనోసాడ్ఏ0.3 మీ.లి లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ ఏ0.4గ్రా క్లోరాంట్రానిలిప్రోల్ ఏ0.3 మీ.లి లేదా ల్యాండా సైహాలోత్రిన్ఏ1.0 మీ.లి ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చెయాలి.

శనగ పచ్చ పురుగుతో కాయ తొలిచే ప్రమాదం :

శనగ పచ్చ పురుగు కంది పూత, లేత కాయల దశలో తీవ్ర నష్టం కలిగించగలదు. చిన్న లార్వాలు పూతను తినగా, పెరిగిన లార్వాలు కాయలకు రంధ్రాలు చేసి లోపలి గింజలను తింటాయి. పంటలో గుడ్లు, లార్వాల ఉనికిని గుర్తిస్తూ పర్యవేక్షణ చేయాలి. పురుగుల సహజ శత్రువులను కాపాడటం, ఎకరాకు 12-15 పక్షి స్థావరాలను ఏర్పాటు చేయడం,10-12 లింగాకర్షక బుట్టలతో పురుగుల ఉనికిని పర్యవేక్షించడం వంటి చర్యలు చేపట్టాలి. ఉధృతి ఎక్కువ ఉన్నపుడు క్లోరాంట్రానిలిప్రోల్ ఏ60మీ.లి లేదా స్పైనోసాడ్ ఏ60మీ.లి/ఎకరా ఏదోఒకటి పిచికారీ చెయ్యాలి.

కాయ ఈగతో గింజల నాణ్యతకు దెబ్బ :

కాయ ఈగ ఎక్కువగా దీర్ఘకాలిక రకాలను సాగు చేస్తున్నప్పుడు,బెట్ట పరిస్థితుల్లో ఉధృతి ఎక్కువ ఉంటుంది. కాయ ఈగ ఆశించినప్పుడు దాని లార్వాలు కాయల లోపలికి చేరి గింజలను దెబ్బతీస్తాయి. కావున పిందే దశలోనే వేపనూనెఏ5మీ.లి/లి నీటికి కలిపి పిచికారీ చేసుకున్నట్లయితే తల్లి పురుగులు గుడ్లుపెట్టకుండా నివారించవచ్చు. దీని నివారణకు గింజగట్టిపడే దశలో ప్రొఫినోఫాస్ఏ2.0మీ.లి లేదా ఎసిఫెట్ ఏ 1.5 గ్రా/లి లేదా డైనో టెఫ్యురాన్ ఏ0.2మీ.లి/లి నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చేసుకుంటే నష్టాన్ని తగ్గించవచ్చు.

సమగ్ర యాజమాన్యమే పంట దిగుబడికి శ్రీరామరక్ష:


రైతులు చేనులో చీడపురుగుల గుడ్లు,లార్వాలను గుర్తించి నాశనం చేయాలి,అలాగే ఎకరాకు 12--15 పక్షి స్థావరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా పక్షులు పురుగుల గుడ్లు,లార్వాలు తినడం ద్వారా వాటి ఉధృతి/నష్టశాతంను కొంతవరకు తగ్గించుకోవచ్చు. అలాగే ఎకరాకు 10--12 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేయడం ద్వారా పురుగుల ఉనికిని గమనించవచ్చు,బుట్టల్లో చిక్కే పురుగుల సంఖ్య,పంట చీడ నష్టం ఆర్థిక పరిమిత స్థాయి దాటినా తరువాతే రసాయన మందులు పిచికారీ చేసుకోవాలి.

ముగింపు:

ప్రస్తుతం మొగ్గదశ నుండి పూత దశలో ఉన్న కంది పంటలో చీడపీడలపై ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటునే, మొగ్గదశలో మరియు కాయ అభివృద్ధి దశలో రైతులు చేనుకి తగిన తేమ ఉండేలా తడులు ఇవ్వాలి,ఎట్టి పరిస్థితుల్లో పుతాదశలో అధిక తడులు ఇవ్వకూడదు,నేలలోని అధిక తేమ కారణంగా పూత రాలిపోయే ప్రమాదం ఉంది. రైతులు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించి పురుగు లక్షణాలకు అనుగుణంగా సిఫారసులు పొందాలి. సరైన సమయంలో తీసుకునే జాగ్రత్తలే కంది పంటలో పెట్టుబడిని కాపాడి, మెరుగైన దిగుబడికి బాటలు వేస్తాయి.

ప్రముఖ వ్యాపారవేత్త తోట హరినాథ్ బాబు గుప్తాకు నివాళులర్పించిన ఆర్య వైశ్య సంఘం నాయకులు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు31/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, ఆర్యవైశ్య సంఘం నాయకులు, తోట హరినాథ్ బాబు గుప్తా వయస్సు 82 సంవత్సరాలు, జ్వరంతో బాధపడుతూ నిన్న సాయంత్రం కొల్లూరు గ్రామంలోని వారి నివాసంలో ఐదు గంటలకు సర్గిస్తులైనారు. వారికి నలుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు,కొల్లూరు గ్రామంలో విషాదఛాయలు నెదులుకున్నాయి, తోట హరినాద్ బాబు గుప్తా , అందరితోని ఆప్యాయంగా నవ్వుతూ, మూడు పువ్వులు ఆరు కాయలుగా, సాగించి, అందర్నీ తన తోటి స్నేహితులు ఆత్మీయులు ప్రజలు తీరని బాధ వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఆలేరు ఆర్యవైశ్య సంఘం నాయకులు, అధ్యక్షులు, వివిధ పార్టీల నాయకులు,ప్రజాప్రతినిధులు పార్థవదేహాన్ని సందర్శించి, తోట హరినాథ్ బాబు గుప్తకు నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను వారి కుమారులను తోట ప్రసాదు, ప్రశాంత్ లను ఓదార్చి పగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు, పసుపు నూరి వీరేశం, ఆర్య వైశ్య సంఘం స్వరాభి సంతోష్ కుమార్ గుప్తా, పసుమనూరి రవి, బెల్దే, బెల్ల శ్రీధర్, బాలయ్య గుప్తా, ఉప సర్పంచ్ గాజుల దశరథ, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, మాజీ ఎంపీటీసీ కోరుకొప్పుల కిష్టయ్య, కొంతం సిద్ధార్థ, మాజీ వైస్ ఎంపీపీ, గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్,సముద్రాల సత్యం గుప్తా, మురారిశెట్టి శ్రీనివాస్, గుప్తా, పొద్దుటూరి రవి గుప్తా, తోట ప్రవీణ్, తోట శివకుమార్, నీల రామన్న గుప్తా తదితరులు పాల్గొన్నారు.

43 ఏళ్ల సుదీర్ఘ సేవలకు ఘన సన్మానం

బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి పెరుమాండ్ల గోపాల్‌కు ఆత్మీయ వీడ్కోలు



ఆలేరు ఆర్సీ, అక్టోబరు 31/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరికి చెందిన బీఎస్ఎన్ఎల్ టెలికాం టెక్నీషియన్ పెరుమాండ్ల గోపాల్ పదవీ విరమణ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు, ఉద్యోగులు, శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్--శంకరమ్మ దంపతులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. పెరుమాండ్ల గోపాల్ బీఎస్ఎన్ఎల్ సంస్థలో ఆరేళ్లపాటు, కాజువల్ మజ్దూర్‌గా 37 సంవత్సరాలు, అనంతరం గ్రూప్-సి విభాగంలో రెగ్యులర్ ఉద్యోగిగా విధులు నిర్వహించారు. టెలికాం టెక్నీషియన్‌గా మొత్తం 43 సంవత్సరాల సుదీర్ఘ సేవలందించి పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా ఆయన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎస్ఎన్ఎల్ ఏజీఎం భువనగిరి గురువయ్య, యూనియన్ నాయకులు పరిపూర్ణ చారి, నరేష్, ప్రభాకర్, జిల్లా కార్యదర్శులు తదితరులు హాజరై గోపాల్ దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా గోపాల్ అందించిన సుదీర్ఘ సేవలను గుర్తుచేసుకుని అభినందనలు తెలిపారు. బీఎస్ఎన్ఎల్ సంస్థకు 43 ఏళ్ల పాటు అంకితభావంతో సేవలందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఉద్యోగ జీవితంలో గోపాల్ అందించిన సేవలు, అనుభవాలను గుర్తుచేసుకుంటూ ఆయనకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం గోపాల్--శంకరమ్మ దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, అభిమానులు, స్నేహితులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు,తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ శివప్రతాప్ శుక్లా యాదగిరిగుట్ట పర్యటన సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు31/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న గవర్నర్ కి ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా గవర్నర్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని వేద పాఠశాలను సందర్శించి, అక్కడ నిర్వహించిన 26వ వేద విద్వన్మహాసభల్లో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భోజనం స్వీకరించి తిరుగు ప్రయాణమయ్యారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ప్రోటోకాల్ నిబంధనలకు అనుగుణంగా పర్యటన ప్రారంభం నుంచి ముగిసే వరకు పటిష్టమైన పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు అధికారులు, సిబ్బందికి తగిన సూచనలు చేస్తూ బందోబస్తు నిర్వహించారు. ఈ పర్యటనలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, దేవాదాయ శాఖ కమిషనర్ ఎం. హనుమంతరావు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఐఏఎస్,ఆలయ ఈఓ భవానీ శంకర్,అదనపు ఎస్పీ లక్ష్మినారాయణ,వినోద్ కుమార్ డీఎస్పీలు శ్రీనివాస్ నాయుడు, సురేష్, ప్రసాద్,సీఐలు, ఆర్ఐలు,ఎస్ఐలు ఇతరపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. గవర్నర్ పర్యటన ప్రశాంతంగా, సజావుగా ముగిసేలా యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ సమన్వయంతో బందోబస్తు విధులు నిర్వహించింది.

పల్లెపహాడ్ పిఎసిఎస్, మాదాపూర్ ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు ఆర్సీ, అక్టోబరు31/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో, మాదాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని, రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

మోడల్ పాఠశాల లో సురక్షిత్ బచ్చన్ అభినయ్ అవగాహన కార్యక్రమం

భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే అక్టోబర్ 31



గణపురం మండల కేంద్రంలో ఆదర్శ మోడల్ పాఠశాల లో ఎస్.ఆర్ దిలీప్ కుమార్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సురక్షిత్ బచ్చన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలకార్మిక నిర్మూలన, బాల్య వివాహాల నిరోధన, పి ఓ సి ఎస్ ఓ చట్టం గురించి తెలుసుకోవడం వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో వివరించడం జరిగింది. ఎస్సై అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు ,మొబైల్స్ కి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. సామాజిక మాధ్యమాలు విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ఆన్లైన్ గేమ్స్ కి దూరంగా ఉండాలని ,అనవసర అప్లికేషన్ లో ఫోన్ లలో ఇన్స్టాల్ చేసుకుంటే ఆర్థిక నష్టాలకు గురవుతారని స్పష్టం చేయడం జరిగింది. గుడ్ టచ్,బ్యాడ్ టచ్ అంటే ఏంటో వివరించడం జరిగింది. తదనంతరం . ఎవరికైనా, ఎవరివల్లనైన ఇబ్బందిగా అనిపిస్తే టోల్ ఫ్రీ నం.1098 కు కాల్ చేసి కంప్లైంట్ చేయాలని సూచించడం జరిగింది. పైన చెప్పిన కార్యక్రమం లోస్థానిక ఎస్సై బోగరాల అశోక్ ప్రిన్సిపల్,టీచర్లు,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనడం జరిగింది

నర్సాపూర్‌లో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభం

కక్షిదారులకు సత్వరమే న్యాయం అందించాలి

న్యాయవాదులు న్యాయ ధర్మాన్ని పాటిస్తూ నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

- తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్



నర్సాపూర్, అక్టోబర్ 31 (మీడియా టుడే):
కక్షిదారులకు సత్వరమే న్యాయం అందించడమే న్యాయవ్యవస్థ ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్ అన్నారు. న్యాయవాదులు తమ వృత్తిలో న్యాయధర్మాన్ని పాటిస్తూ, అన్యాయాన్ని సహించకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు.శనివారం మెదక్ జిల్లా నర్సాపూర్‌లో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కమ్ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టును ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కోర్టు ప్రాంగణానికి చేరుకున్న హైకోర్టు న్యాయమూర్తికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి నూతన కోర్టును ప్రారంభించారు. కోర్టు ఆవరణలో మొక్కను నాటి నీరు పోసి పర్యావరణ పరిరక్షణకు సందేశమిచ్చారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో సమావేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. న్యాయవాదులు కక్షిదారుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని, ప్రతి ఒక్కరికీ నిష్పక్షపాతంగా న్యాయం అందేలా చూడాలని అన్నారు. బార్ అసోసియేషన్, బెంచ్ మధ్య అన్నదమ్ముల అనుబంధం కొనసాగాలని ఆకాంక్షించారు. న్యాయవాదులు డ్రెస్ కోడ్‌ను పాటిస్తూ క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా ఒదిగి ఉండాలని, అమ్మను మించిన గురువు ఎవరూ లేరని పేర్కొన్నారు.మెదక్ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి నీలిమ మాట్లాడుతూ.. నర్సాపూర్ పరిసర ప్రాంత ప్రజలకు స్థానికంగానే న్యాయసేవలు అందుబాటులోకి రావడానికి ఈ కోర్టు ఏర్పాటు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని, కక్షిదారులకు మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా తక్కువ ధరకు భోజన సదుపాయం కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.అనంతరం జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్‌ను జిల్లా న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ సభ్యులు పుష్పగుచ్ఛాలు, మెమెంటోలు అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, అదనపు జిల్లా సెషన్స్ జడ్జి శుభవల్లి, సీనియర్ సివిల్ జడ్జి రూబీనా ఫాతిమా, మెదక్ మొబైల్ కోర్టు న్యాయమూర్తి శ్రీ సాయి ప్రభాకర్, అల్లాదుర్గం జూనియర్ సివిల్ జడ్జి సుచరిత, నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి ఎం. హేమలత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, బార్ అసోసియేషన్ సభ్యులు, వివిధ ప్రాంతాల న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలాల జాబితాలో గుర్రంపోడు అనుముల మండలాలకు చోటు కల్పించాలి

జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్సీ కోటిరెడ్డి వినతి

గుర్రంపోడు మండలం, నల్లగొండ జిల్లా, నల్లగొండ జిల్లా బ్యూరో



నల్లగొండ జిల్లా కేంద్రంలోజిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు మండలాల జాబితాలో నల్లగొండ జిల్లాలోని, గుర్రంపోడు మరియు అనుముల మండలాలను చేర్చకపోవడంపై నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి గారుస్పందించారు. ఈనేపథ్యంలో ఈరోజు నల్లగొండ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ గారిని గుర్రంపోడు మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు,అనుముల మండల నాయకులతో కలిసి గుర్రంపోడు,అనుముల మండలలను కరువు మండలలుగా ప్రకటించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి గారు మాట్లాడుతూ,గుర్రంపోడు,అనుముల మండలంలో నెలకొన్న కరువు పరిస్థితులను, రైతులు ఎదుర్కొంటున్న వ్యవసాయ ఇబ్బందులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితిని పరిశీలించి, గుర్రంపోడు,అనుముల మండలాలను కరువు మండలాల జాబితాలో చేర్చాలని, తద్వారా రైతులకు ప్రభుత్వ సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ అంశంపై సానుకూలంగా స్పందించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్సీ గారు కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి,ప్రభుత్వానికి సిఫారసు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర బి.ఆర్.యస్ పార్టీ నాయకులు పాశం గోపాల్ రెడ్డి, ముసుకుంట్ల రాజేష్ రెడ్డి, తెలంగాణ ఉద్యమ నాయకులు పగిళ్ల సైదులు,వేముల యాదయ్య, పోలే రామచంద్రం, మల్లేష్, కురుమాల్ రెడ్డి, బచ్చనబోయిన శీను, వెంకట్ రెడ్డి, శ్రీరాములు, మేక రఘుపతి రెడ్డి, మారపాక వెంకటయ్య, చంద్రయ్య, ఓంకారం, తదితరులు.పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలే

- **మల్కీజ్ గూడలో ఎండిన పంటలను పరిశీలన**
- **రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**
- **పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**
- **సాగునీరు, విద్యుత్ కోతలతో రైతుల అవస్థలు..**
- **విద్యుత్ కోతలపై అధికారులను నిలదీసి.. నిరంతర సరఫరాకు ఆదేశం**



యాచారం, అక్టోబర్ 31(మీడియా టుడే):
కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో రైతులు సాగునీరు, విద్యుత్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి విమర్శించారు.శనివారం యాచారం మండలం మల్కీజ్ గూడ గ్రామంలో నీరు లేక ఎండిపోతున్న పంటలను ఆయన పరిశీలించి, పంట నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతు గోవర్ధన్ అప్పులు చేసి పంట సాగు చేసినప్పటికీ, సాగునీరు అందక పంట ఎండిపోతోందని, విద్యుత్ కోతల కారణంగా మోటార్లు కూడా మరమ్మతులకు గురవుతున్నాయని తన ఆవేదనను వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ పాలనలో క్లిష్ట పరిస్థితుల్లోనూ రైతులకు సాగునీరు, నిరంతర విద్యుత్ అందించారని రైతులు గుర్తుచేశారు.అనంతరం యాచారం మండల కేంద్రంలోని 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను కిషన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి, లాగ్‌బుక్‌ను పరిశీలించారు.విద్యుత్ కోతల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని, రైతులకు ఇబ్బందులు కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, సాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి భాష, సర్పంచ్ డేరంగుల శంకర్,పిఏసిఎస్సి చైర్మన్ రాజేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ యాదయ్య, డైరెక్టర్ మక్కపల్లి స్వరూప, గోవర్ధన్ రెడ్డి, కాజు, మాజీ సర్పంచులు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)వల్ల

13 కోట్ల మంది ఓటు హక్కుకు విఘాతం

- **కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాల రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును లాగేసుకుంటోంది**
- **తెలంగాణలో లక్షలాది ఓట్ల తొలగింపు; హైదరాబాద్‌లోనే దాదాపు 41 శాతం ఓటర్ల కోతకు కుట్ర**
- **ఈసీ నిష్పాక్షికతను కోల్పోయింది, సీఈసీ జ్ఞానేష్ కుమార్ వెంటనే పదవి నుంచి తప్పుకోవాలి**
- **నవంబర్ 1న జరిగే 'చలో ఢిల్లీ' నిరసన ప్రదర్శనను జయప్రదం చేయండి**
- **సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపు**



ఆలేరు ఆర్సీ, అక్టోబరు31/మీడియా టుడే:
దేశవ్యాప్తంగా లోపభూయిష్టంగా సాగుతున్న ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్ చేశారు. శనివారం భువనగిరిలోని స్థానిక సుందరయ్య భవన్‌లో సీపీఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో " ఓట్ చోర్ " అనే అంశంపై స్టడీ సర్కిల్ నిర్వహించగా ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా నర్సింహ్మ పాల్గొని మాట్లాడుతూ ఈ వివాదాస్పద సర్ ప్రక్రియ కారణంగా దేశవ్యాప్తంగా ఇప్పటివరకు ఏకంగా 13 కోట్ల ఓటర్ల పేర్లను జాబితాల నుండి తొలగించారని అన్నారు. దీనివల్ల దేశంలో దాదాపు 15 కోట్ల మంది "మిస్సింగ్ ఓటర్లు"గా మిగిలిపోయే ప్రమాదం ఏర్పడిందని ఇది ప్రజాస్వామ్య చరిత్రలోనే అతిపెద్ద ఓట్ల దొంగతనమని మండిపడ్డారు. కేవలం ఉత్తరప్రదేశ్‌లోనే 2 కోట్లకు పైగా ఓట్లను, కర్ణాటకలో దాదాపు 1 కోటి ఓట్లను,పశ్చిమ బెంగాల్‌లో 83 లక్షల ఓట్లను నిబంధనల పేరుతో తొలగించారని ఆయన ఆరోపించారు. మన తెలంగాణ విషయానికి వస్తే ఒక్క హైదరాబాద్ మరియు పరిసర జిల్లాల్లోనే దాదాపు 19.4 లక్షల ఓట్లను ఏఏస్డిడి (ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్, డూప్లికేట్) కేటగిరీ కింద పెట్టి ఓటరు శాతాన్ని ఏకంగా 41 శాతం మేర తగ్గించడానికి కుట్రలు జరుగుతున్నాయని హెచ్చరించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఈసి) జ్ఞానేష్ కుమార్ నేతృత్వంలో ఎన్నికల సంఘం తన నిష్పాక్షికతను పూర్తిగా కోల్పోయిందని నర్సింహ్మ తీవ్రంగా విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన సీఈసీ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని, లేదా ఆయనను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మిగిలిన ఇద్దరు ఎన్నికల కమిషనర్లు (సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి) తమకు తెలియకుండా తీసుకున్న నిర్ణయాలపై, ముఖ్యంగా ఫారమ్-6 మార్పులపై అనేక అభ్యంతరాలు వ్యక్తం చేశారని ఆయన గుర్తు చేశారు. ఓటర్ల డేటాబేస్ (జుజ×చీజు)ను ప్రాంతీయ అధికారుల పరిధిలో ఉంచకుండా కేంద్ర సర్వర్‌కు అనుసంధానించడం ద్వారా ఢిల్లీ నుండి ఒక 'కిల్ స్విచ్' తరహాలో ఓట్లను నియంత్రిస్తున్నారని ఆరోపించారు. ఇది ఒక రకమైన అదృశ్య రిగ్గింగ్ అని దీని ద్వారా పేదలు, దళితులు, ముస్లింలు, వెనుకబడిన వర్గాల రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును కేంద్ర ప్రభుత్వం లాగేసుకుంటోందని మండిపడ్డారు. ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీలో ప్రభుత్వానికే మెజారిటీ ఉండేలా చట్టం తెచ్చి ఆపై ఎన్నికల సంఘాన్ని తమ రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం వాడుకుంటోందని విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి ఇండియా (×చీణ×ూ) కూటమితో కలిసి సీపీఎం నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహిస్తోందని నర్సింహ్మ తెలిపారు. ఈ 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు, ఓటు హక్కు కోల్పోయిన బాధితులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కమిటీ సభ్యులు మోటో ఎల్లయ్య, కొండపురం యాదగిరి, కళ్లెం లక్ష్మీ నరసయ్య, బోడ ఆంజనేయులు, బండి శ్రీను, కిష్టయ్య,తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యంగా అగ్రిస్టాక్ టాస్క్ ఫోర్స్ కమిటీ పనిచేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ కలెక్టరేట్ మీడియా టుడే సబ్ ఎడిటర్ అక్టోబర్ 31, 2026

రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని జిల్లా స్థాయి అగ్రిస్టాక్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమన్వయంతో, సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి అగ్రిస్టాక్ టాస్క్ ఫోర్స్ కమిటీతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో డిజిటల్ విధానాలను అమలు చేస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు .ప్రభుత్వ వ్యవసాయ పథకాలు అర్హులైన రైతులందరికీ పారదర్శకంగా అందేలా చూడాలని స్పష్టం చేశారు. ప్రతి శాఖకు సమాచారం, గణాంకాల నిర్వహణ ఎంతో కీలకమని, అందువల్ల వ్యవసాయ సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించి, ఖచ్చితత్వంతో డేటాను నిర్వహించాలని సూచించారు. అగ్రిస్టాక్ ద్వారా వ్యవసాయ రంగంలో డిజిటల్ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వెంకట మాధవరావు, రాథోడ్ రమేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుజాత, ఉద్యానవన శాఖ అధికారి రమణ, డీఆర్డీఓ విజయలక్ష్మి, సీపీఓ గంగారెడ్డి, డీసీఎస్ఓ రాజేందర్, డీవీఏహెచ్ఓ సురేష్, ఏడీ ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ విఠల్, ఎల్డీఎం రామ్ గోపాల్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ భవేశ్ మిశ్రాకు ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల సంఘీభావం

నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన.. వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్

నిర్మల్ కలెక్టరేట్ మీడియా టుడే
సబ్ ఎడిటర్ అక్టోబర్ 31, 2026

భైంసా పురపాలక సంఘ కార్యాలయంలో మాస్టర్ ప్లాన్ అమలుపై నిర్వహించిన సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాపై పలువురు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం టీజీఈజేఈసీ, పెన్షనర్ల సంఘం నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను కలిసి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయిలో నిజాయితీ, నిబద్ధత కలిగిన ఐఏఎస్ అధికారిగా గుర్తింపు పొందిన కలెక్టర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు, ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న అధికారిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. భైంసా పట్టణ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న కలెక్టర్‌కు ఉద్యోగ, పెన్షనర్ల సంఘాలు ఎల్లవేళలా అండగా ఉంటాయని స్పష్టం చేశారు.లెక్టర్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరించినా, అనుచిత వ్యాఖ్యలు చేసినా సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీజీఈజేఈసీ గౌరవాధ్యక్షుడు ఎం.సి. లింగన్న, చైర్మన్ వి. ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి పి.సి. రెడ్డి, టీజీవో ప్రధాన కార్యదర్శి రమేష్, టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి



రవికుమార్, పెన్షనర్ల సంఘం నాయకులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా నియంతలకు కాలం చెల్లింది

జిల్లా మొత్తాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 31):
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణ చారి భవన్లో కామ్రేడ్ హెచ్ ఆనంద్ జి అధ్యక్షతన శనివారం నిర్వహించిన జిల్లా కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నియంతలుగా వ్యవహరించినటువంటి దేశాధినేతలు అందరూ కూడా గత మూడు నెలల కాలంలో జరిగినటువంటి ఎన్నికలలో ఓడిపోవడం జరిగిందని అదేవిధంగా కమ్యూనిస్టు పార్టీల ప్రాబల్యం పెరుగుతుందని బ్రెజిల్ , ఫ్రాన్స్ మరియు ఇతర దేశాలలో కమ్యూనిస్టు పార్టీల ప్రభుత్వాలు రావడం దీనికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా దేశంలో కూడా కుల మతాలను అడ్డుపెట్టుకొని అధికారంలోకి వచ్చినటువంటి మతోన్మాద బిజెపి ప్రభుత్వం కూడా త్వరలోనే అంతమయ్యే రోజు వస్తుందని ఆయన హెచ్చరించారు. స్వాతంత్రం వచ్చినప్పటినుండి నేటి వరకు దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ప్రజాస్వామ్య హక్కుల కోసం నిరసనలు చేయడానికి జంతర్ మంతర్ అనే ప్రాంతం ఉండేదని నేడు ఆ ప్రాంతంలో నిరసనలు కొనసాగించడానికి వీల్లేదని కేంద్ర ప్రభుత్వం నిషేధించడాన్నీ ఆయన తప్పు పట్టారు. అదేవిధంగా ఎస్ ఐ ఆర్ పేరుతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నటువంటి వర్గాల యొక్క ఓట్లను కోట్ల కొలది తొలగించి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారని దీనికి కారణమైన కేంద్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో ఎల్ నినో కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన కరువు ఆవరించిందని ప్రధానంగా నాగర్ కర్నూల్ జిల్లాలో కరువు తీవ్రత ఎక్కువగా ఉందని కావున జిల్లా మొత్తాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి ప్రజలను ఆదుకోవడానికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ప్రజలకు త్రాగడానికి నిత్యవసరాలకు నీటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం త్వరితగతిన చర్యలు చేపట్టాలని అదేవిధంగా రైతులకు 12 గంటల కరెంటు అందించాలని పంటలు వేసి నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 వేల చొప్పున నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని లేనియెడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా రైతులకు పశువుల మేత కోసం ప్రభుత్వమే ఉచితంగా పశుగ్రాస విత్తనాలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి ఎస్ఎండి. ఫయాజ్, రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, కార్యవర్గ సభ్యులు తన్నీరు నరసింహ, ఈర్ల చంద్రమౌళి, జిల్లా కౌన్సిల్ సభ్యులు సూర్య శంకర్ గౌడ్, మర్యాద వెంకటయ్య, వి రవీందర్, తుమ్మల శివుడు, బండి లక్ష్మీపతి, కుతుబుద్దీన్, జి కురుమయ్య, ప్రేమ్ కుమార్, మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 15న నల్గొండలో జరిగే AIKS భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు : సిర్పంగి స్వామి



మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 31
నవంబర్ 15 నుండి 18 వరకు నల్గొండ పట్టణంలో జరిగే ఏఐకేఎస్ 36వ జాతీయ మహాసభల సందర్భంగా నవంబర్ 15న లక్షలాది మందితో భారీ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని ఈ బహిరంగ సభ జయప్రదానికి రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిర్పంగి స్వామి పిలుపునిచ్చారు. శనివారం వలిగొండ మండలం పరిధిలోని కంచన పల్లి, గోలిగూడెం గ్రామాల్లో మహాసభ, బహిరంగ సభల జయప్రదం కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఏఐకేఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జాతీయస్థాయి ఉద్యమాలను నిర్వహించడం జరిగిందని అన్నారు. 2014 తర్వాత దేశంలో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం దేశంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టివేసే విధంగా తమ విధానాలను అనుసరించిందన్నారు. దేశంలో కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తూ రైతులను కూలీలుగా మారుస్తున్నారని దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు గిట్టుబాటు ధరను,సామాజిక భద్రతను కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా అనేక పోరాటాలను నిర్వహించిన ఏఐకేఎస్ మరిన్ని ఉద్యమాలను రూపకల్పన చేసేందుకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల గడ్డైన నల్లగొండ మరో వేదిక కాబోతుందని మరిన్ని రైతు ఉద్యమాలను నిర్వహించేందుకు కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభల మరియు బహిరంగ సభ జయప్రదానికై రైతులు పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు వాకిటి వెంకట్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి భిక్షపతి, నాయకులు కొమ్మిడి సత్తిరెడ్డి, నరసింహారెడ్డి, వేముల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐసిఐలో బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డు పొందిన విస్డం విద్యార్థిని మన్వా మోబిన్

◆ అతిపిన్న వయసులోనే ప్రొవిజినల్ ట్రైనర్‌గా ఘనత -అభినందించిన పాఠశాల యాజమాన్యం





రాయికల్: మీడియా టుడే:అక్టోబర్ 31:

ఇంపాక్ట్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ (ఐ సి ఐ) మంచిర్యాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన (ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్) శిక్షకుల సదస్సు లో 13 సంవత్సరాల అతి చిన్న వయసు గల శిక్షకురాలిగా విస్డం ఉన్నత పాఠశాలకు చెందిన మన్వా మోబిన్ బెస్ట్ పర్ఫార్మెన్స్ ఆఫ్ ది ఇయర్ గా ఎంపికయ్యారు.విస్డం హైస్కూల్ రాయికల్ కు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని మన్వా మోబిన్ ప్రొఫెషనల్ ట్రైనర్ ఆఫ్ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం లో పాల్గొన్న 30 మందిలో బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు పొందింది. ఇందులో పాల్గొన్న 30 మంది 35 సంవత్సరాల పైబడిన వారు కావడం గమనార్హం. ట్రైనింగ్ పూర్తి చేసుకొని తాను చదువుతున్న విస్డం పాఠశాలలో గోల్ సెట్టింగ్,టైమ్ మేనేజ్మెంట్ అనే విషయం పైన విద్యార్థులకు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం జరిగింది . ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎ. ఎం.రాజు రెడ్డి ఆమెను ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ మన్వా మోబిన్ అనే విద్యార్థిని నర్సరీ నుండి నేటి వరకు మా పాఠశాలలోనే విద్యనభ్యసిస్తుందని, విద్యార్థులకు చదువుతోపాటు, స్టేజి ఫియర్ పోగొట్టే విధంగా ప్రతిరోజు పబ్లిక్ స్పీకింగ్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థి యొక్క సర్వాంగీన వికాసమే నిజమైన అభివృద్ధి అని, మా పాఠశాల యొక్క మోటో "మీ పిల్లలను మాకు ఇవ్వండి... నాయకులుగా తిరిగి తీసుకెళ్లండి" (గివ్ యువర్ చైల్డ్... టేక్ బ్యాక్ఆస్ఎ లీడర్) అని అన్నారు.విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి లో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నివేదిత రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల భద్రతకు పోక్సో చట్టం రక్షణ కవచం

విద్యార్థులకు చట్టాలపై అవగాహన- న్యాయ నిపుణుల సూచనలు

రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే, అక్టోబర్ 31

బాలబాలికలపై లైంగిక వేధింపులు, అఘాయిత్యాలను అరికట్టేందుకు పోక్సో చట్టం పటిష్టమైన రక్షణ కల్పిస్తుందని, ప్రతి విద్యార్థి ఈ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని న్యాయ నిపుణులు సూచించారు.పీఎం జెడ్పీహెచ్ఎస్ హనుమాజీపేట పాఠశాలలో గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ అండ్ అడోలెసెంట్ సేఫ్టీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు ఏ జి పి సంటి సుజీవన్, జక్కుల పద్మ హాజరై పోక్సో చట్టం ప్రాధాన్యత, బాలల హక్కులు, చట్టపరమైన రక్షణలపై వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాలబాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడటం తీవ్రమైన నేరమని, నేర స్వభావాన్ని బట్టి కఠినమైన జైలు శిక్షలు, జరిమానాలు విధించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇలాంటి నేరాలకు పాల్పడితే వ్యక్తిగత జీవితంతో పాటు సామాజిక గౌరవం, భవిష్యత్తుపైనా తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు.విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు, క్రమశిక్షణ, పరస్పర గౌరవం అలవర్చుకోవాలని సూచించారు. బాలికలతో పాటు బాలురు కూడా వ్యక్తిగత భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినా, వేధింపులకు గురిచేసినా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఎవరిని సంప్రదించాలి, హెల్ప్‌లైన్ నంబర్ల ద్వారా ఎలా సహాయం పొందాలి, పోలీసులకు ఫిర్యాదు చేసే విధానం తదితర అంశాలను వివరించారు. బాధితులు మౌనం వీడి ధైర్యంగా ముందుకు రావాలని, బాలల రక్షణకు




చట్టం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా తమను తాము రక్షించుకోవడంతో పాటు ఇతరుల హక్కులను గౌరవించే బాధ్యతాయుత పౌరులుగా ఎదగవచ్చని న్యాయ నిపుణులు ఎర్కొన్నారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిట్నేని శ్రీకాంత్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో బియ్యం దుకాణాలపై సివిల్ సప్లై అధికారుల దాడులు

ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తింపు.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక





కూకట్ పల్లి, అక్టోబర్ 31
(మీడియా టుడే ప్రతినిధి):

కూకట్‌పల్లి ప్రాంతంలోని పలు బియ్యం దుకాణాలు, హోల్‌సేల్ వ్యాపారుల వద్ద పౌర సరఫరాల శాఖ (సివిల్ సప్లై) అధికారులు తనిఖీలు నిర్వహించారు. బియ్యం నిల్వలు, విక్రయాలపై అందిన సమాచారంతో అధికారులు ఆయా దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టినట్లు తెలిసింది. ఈ సందర్భంగా బియ్యం నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, విక్రయ ధరలను క్షుణ్ణంగా పరిశీలించారు.తనిఖీల్లో కొన్ని దుకాణాల్లో ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్‌పీ) కంటే అధిక ధరలకు బియ్యం విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు బియ్యం విక్రయించడంపై అధికారులు అసహనం వ్యక్తం చేశారు. వ్యాపారులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, వినియోగదారుల నుంచి నిర్ణీత ధరల కంటే అదనంగా వసూలు చేయరాదని స్పష్టం చేశారు.ఇకపై ఎవరైనా అధిక ధరలకు బియ్యం విక్రయించినా, నిల్వలకు సంబంధించిన రికార్డుల్లో అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. వినియోగదారులను ఇబ్బందులకు గురిచేస్తూ అక్రమంగా లాభాలు ఆర్జించే వ్యాపారులపై నిరంతర నిఘా కొనసాగిస్తామని తెలిపారు.

అమృత్ 2.0లో భాగంగా 3.16 కోట్ల నిధులు మంజూరు..

చెరువుకు నాలుగు వైపులా కొత్త శోభ సాధ్యమయ్యేనా..?

మురికి నీరు రాకుండాఆర్సీసీ డ్రైవ్..- ఇప్పటివరకు జరిగినవన్నీ పైపైన పనులే..

జగిత్యాల మీడియా టుడే-అక్టోబర్ 31

జగిత్యాల పట్టణంలో ఉన్న చెరువులలో మోతె చెరువు ఒకటి.. ఈ చెరువు చెరువు పై ఆధారపడి గతంలో రైతులు వ్యవసాయం చేసేవారు.. పంటలు పుష్కలంగా ఉండేవి.. కానీ రాను రాను చెరువును ఆనుకొని ఉన్న పరిసర భూములన్ని గృహ నిర్మాణ సముదాయాలు మారిపోయాయి.. అప్పటినుండి చెరువు ను పట్టించుకునే వారే లేకుండా పోయారు..అయితే ప్రస్తుతం ఈ చెరువును పునరుద్ధరించే ఉద్దేశంతో చెరువుకు అమృత్ 2.0 లో భాగంగా కేంద్ర ప్రభుత్వం 3.16 కోట్ల నిధులు మంజూరు చేసింది.. వాటిని చెరువు పునరుద్ధరణకు మరియు ఆధునికరించేందుకుగాను పర్యాటక ప్రాంతంగా తయారు చేసే చెరువుకు కొత్త కల తీసుకురావాలి.. కానీ చెరువును ఇప్పటివరకు పట్టించుకున్న నాధుడే లేరు..

అమృత్ 2.0 లో భాగంగా 3.16 కోట్ల నిధులు మంజూరు..

అయితే కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమృత్ పథకంలో భాగంగా ఈ చెరువు కోసం 3. 16 కోట్ల లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి.. వీటిని చెరువు అభివృద్ధికి మరియు పర్యాటక ప్రాంతంగా మార్చడానికి వినియోగించుకోవచ్చు..వీటితో చెరువు కట్టపై రోడ్డు వెడల్పు కార్యక్రమం చేయవచ్చు.. 600 మీటర్ల రోడ్డు వెడ్డింగ్, ఐదు మీటర్ల రోడ్డు విస్తరణ ఇప్పటికే అక్కడ మూడు మీటర్ల రోడ్డు ఉంది ఇంకో రెండు మీటర్ల రోడ్డు విస్తరించి దానిపై సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉంది..


చెరువుకు నాలుగు వైపులా కొత్త శోభ..

ఈ నిధులతో చెరువుకు నాలుగువైపులా ఆధునికరణ పనులను చేపట్టాలి..

ఒకవైపు250 మీటర్ల సైడ్ రైలింగ్, మరోవైపు 250 మీటర్ల జాలి నిర్మాణం, ఇంకొక వైపు పచ్చదనంతో పర్యాటకుల్ని ఆహ్లాద పరిచే విధంగా గ్రీనరీ, నీరు ఉన్న వైపు రాళ్లతో నిర్మాణం చేయాల్సి ఉంది..

మురికి నీరు రాకుండా ఆర్సీసీ డ్రైవ్..

మోతెచెరువుకు ఆనుకొని ఉన్న ఐదు మరియు ఆరో వార్డుల నుండి వెలువడే మురికి నీరు వలన చెరువు కలుషితం కాకుండా



ఉండేందుకు గాని ఆర్ సి సి డ్రైవ్ 200 మీటర్లు నిర్మించాల్సి ఉంది..

ఇప్పటివరకు జరిగినవన్నీ పైపైన పనులు..

గతంలో చెరువులో పేరుకుపోయిన గడ్డిని మరియు నాచును తూతు మంత్రంగా తొలగించడం జరిగింది.. మళ్లీ రెండు నెలల వ్యవధిలో ఇప్పటిలాగే నాచు మరియు గడ్డి పేరుకుపోయింది.. ఇకనైన వాటిని పూర్తిగా తొలగించి చెరువు ప్రక్షాళన చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు

పుష్కరాల పనులకు నవంబర్ 15లోగా ప్రణాళికలు సిద్ధం చేయాలి

తాత్కాలిక పనుల టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలి"

గోదావరిపుష్కరాలు--2027 ఏర్పాట్లపై జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం"

దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్ సమీక్ష సమావేశం

జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి మీడియా టుడే అక్టోబర్31

:గోదావరిపుష్కరాలు--2027ను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి భూపాలపల్లి, నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పుష్కరాల ఏర్పాట్ల పురోగతిని సమీక్షించారు.ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ,విద్యుత్తు, ఇరిగేషన్,పంచాయతి రాజ్, మిషన్ భగీరథ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుష్కరాలకు సంబంధించి తాత్కాలిక పనులపై ప్రత్యేక దృష్టి సారించి టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. బాసర, కోటిలింగాల, మంథని, కాళేశ్వరం, భద్రాచలం తదితర ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఘాట్ల నిర్మాణం, మరమ్మతులు, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.తాత్కాలిక పనులకు సంబంధించి తొలి విడత ప్రణాళికలు, అంచనాలను నవంబర్ 15వ తేదీలోగా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అవసరమైన పనులను గుర్తించాలని, చేపట్టే ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పర్యాటక రంగ అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని కార్యదర్శి సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ



ముందస్తు ప్రణాళికలతో పుష్కరాల నిర్వహణను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో దేవాదాయశాఖ కమీషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల దశ నుంచే చట్టాల పై అవగాహనా అవసరం

- బంగారు భవిష్యత్తు నేటి - బాలల పరిరక్షణతో సాధ్యం"
- సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి తాడూరు మహతి వైష్ణవి
- ఆధునిక కాలంలో ఫోన్ వాడకం పై జాగ్రత్త అవసరం"
- మొబైల్ ను జాగ్రత్తగా వాడటం అలవాటు చేసుకోవాలి"
- కాటారం లో జరిగిన న్యాయ అవగాహనా సదస్సు లు"



భూపాలపల్లి డెస్క్ మీడియా టుడే అక్టోబర్ 31:

జాతీయ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీచే ప్రారంభించబడిన సురక్షిత్ బచ్‌పన్ అభియాన్, పిల్లలను రక్షించడానికి ఉద్దేశించిన దేశవ్యాప్త ప్రచారం. జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం అవగాహనా కార్యక్రమాలు చేపట్టారు.కాటారం లోని ప్రభుత్వ పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి తాడూరు మహతి వైష్ణవి పాల్గొన్నారు. మాట్లాడుతూ దేశ బంగారు భవిష్యత్తు నేటి బాలల పరిరక్షణతోసాధ్యమన్నారు.పోక్సో నేరాల నివారణ,సైబర్ మోసాల నుండి పిల్లల్ని కాపాడుకోవడం మన ప్రథమ కర్తవ్యం అని తెలిపారు. విద్యార్థులు పాఠశాల స్థాయినుండి అవగాహనా కలిగి ఉండాలని సూచించారు. మొబైల్ ను జాగ్రత్తగా వాడటం అలవాటు చేసుకోవాలి అని పేర్కొన్నారు.కాటారం లోని కె. జి. బి.వి.పాఠశాలలో జరిగిన మరో కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల మాట్లాడుతూ ప్రతి బిడ్డ బాల్యం మనందరి బాధ్యత అని అన్నారు.చాలా మంది పిల్లలకు తమ హక్కులు తెలియవు, సహాయం ఎలా పొందాలో తెలియదు.దీన్ని మార్చడమే ఈ ప్రచారం లక్ష్యం అని పేర్కొన్నారు.గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ లో జరిగిన మరో కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతలక్షలను అధిరోహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి. సూర్యనారాయణ,జిల్లా సంక్షేమ అధికారి జి మల్లేశ్వరి.ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటస్వామి,విద్యార్థులు, ఉపాధ్యాయులు ,సూపరింటెండెంట్ రఘురాం, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది అంబాల దేవేందర్, గోపాల్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాళ్లపెల్లి భాస్కర్ రావు



భూపాలపల్లి/గణపురం మీడియా టుడే అక్టోబర్ 31

గణపురం మండలం భారత మాజీ ప్రధానమంత్రి భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా గణపురం మండలం ధర్మారావుపేటలో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపెల్లి భాస్కర్ రావు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలను, ఆమె ధైర్యసాహసాలను స్మరించుకున్నారు. దేశ సమగ్రత, ఐక్యత కోసం ఇందిరాగాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజా సంక్షేమం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మారావుపేట సర్పంచ్ పూజరి రాజేందర్ వెంకటేశ్వర్లపల్లి సర్పంచ్ ముప్పిడి నాగరాజు బసవ పల్లి గ్రామ అధ్యక్షుడు కట్ల మల్లయ్య ధర్మారావుపేట గ్రామ కమిటీ ప్రెసిడెంట్ జీలకర్రపు సాయిలు,గండు శీను,మాడ శంకర్,ఆరెండుల శంకర్, మద్ది దేవేందర్,కటకం స్వామి,ఆకుల సదయ్య,ఆకుల రవి,ఆకుల రవీందర్,ఆకుల సుభాష్,గందె ప్రకాష్,ఊరేటి రాజయ్య, కోదాటి మురళి,ఆకుల రమేష్,ఆకుల చింటూ,దూలం శంకరయ్య,మాడ లింగయ్య,బొల్లం రవీందర్,గంపల స్వామి,చిన్న పాక చిరంజీవి,మాల సాంబయ్య పాల్గొన్నారు.

పిడుగు పాటు కు గొర్రెల కాపరి మృతి



సూర్యాపేట / పెన్ పహాడ్, అక్టోబర్ 31. మీడియా టుడే:

పెన్ పహాడ్ మండలం మాచారం గ్రామానికి చెందిన గొర్రెల కాపరి దూబని నాగరాజు గ్రామ శివారులోని రాయి చెరువు సమీపంలో శుక్రవారం రాత్రి గొర్రెల మందకు కాపలాగా వెళ్లి పడుకున్న నాగరాజు, సమీపంలో పడిన పిడుగుకు మృతి చెందడం జరిగింది. శనివారం ఉదయం గొర్రెల మంద వద్దకు వెళ్లి ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు.

ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం.. ఘన నివాళులు



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 31
(మీడియా టుడే)

భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా తూర్కయంజాల్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ మాట్లాడుతూ.. దేశ సమగ్రత, ఐక్యతను కాపాడటంలో ఇందిరా గాంధీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.ప్రధానమంత్రిగా దేశ అభివృద్ధికి ఆమె అందించిన సేవలు, తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. దేశం కోసం ఆమె చేసిన త్యాగాలు, ప్రజాసేవ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటి నంబర్‌కు మొబైల్ నంబర్ అనుసంధానం చేయాలి



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 31:

ఇంటి నంబర్‌కు మొబైల్ నంబర్ అనుసంధానం చేయాల ని అదనపు డిఆర్డిఓ మ దన్ మోహన్ సూచించారు. రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని శనివారం ఆయన సందర్శించి పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. జలసిరి పనులు మ్యాజిక్ సోక్ పిట్ల నిర్మాణానికి అనువైన ప్రదేశాల గుర్తించాలని, విబిజి రాంజీ కూలీల హాజరును పెంచాలని, ప్రతి ఇంటి నంబర్‌కు మొబైల్ నంబర్ అనుసంధానం చేయాలని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. సంబంధిత సిబ్బంది అందరూ క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపిడిఓ చిరంజీవి, డివిఓ వకీల్, ఎంపిఓ రెడ్డి, ఏవిఓ దేవేందర్ రెడ్డి, ఏపీవో దివ్య తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘ అభివృద్ధికి నిరంతర కృషి



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 31:

రాయికల్ మండలం అల్లిపూర్ సహకార సంఘాన్ని ఆర్థికంగా మరింత అభివృద్ధి చేయడానికి నిరంతరం పాలకవర్గం కృషి చేయాలని సంఘ అధ్యక్షులు తంగేళ్ల రమేష్ కోరారు. సంఘ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు సేవలందించడంలో సహకార సంఘాలు నిరంతరం కృషి చేస్తున్నాయని...పాలక వర్గ సభ్యుల సలహాలతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. సంఘ పరిధిలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల నిలువలు అందుబాటులో ఉంచుతామని, కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని తెలిపారు. రైతులకు బంగారు ఆభరణాలకు రుణాల అందిస్తున్నామని ఇతర బ్యాంకుల కంటే డిపాజిట్లపై ఎక్కువ వడ్డీని అందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పాలక వర్గ సభ్యులు కొండల్ రెడ్డి, ఎల్లయ్య, వేణు రావు, బాలయ్య, సుజాత, వరమ్మ, రాజబోను, మల్లేశం, రాజేశం సంఘ కార్యదర్శి ఉపేందర్ రావు, సిబ్బంది సురేష్, గంగాధర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల బలోపేతానికి కృషి



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 31:
మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్నాయని బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ బోగ శ్రావణి అన్నారు. రాయికల్ మండలం రామాజీపేట గ్రామ మహిళా సంఘం భవన నిర్మాణానికి నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి..ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు చేయగా...సంబంధించిన అధికారిక ప్రొసీడింగ్ కాపీని శనివారం బోగ శ్రావణి సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల బలోపేతానికి, మహిళలకు సమావేశాలు నిర్వహించుకోవడానికి ప్రత్యేక భవనం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆకుల మహేష్, ప్రధానకార్యదర్శి వట్టిమల్ల శ్రీనివాస్, నాయకులు కోల శంకర్, కంటే భూమేష్, రవి కిరణ్, ఆర్మూర్ రెడ్డి, ఇద్దం గంగిరెడ్డి, ఏనుగంటి హరీష్, మక్కాల సాయి, బోయిని నరేందర్, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీకి నివాళులు



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 31:
రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా అమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలారి నాగమణి, ఉపసర్పంచ్ ప్రణయ్ రెడ్డి, వార్డ్ సభ్యులు కొల్ల ప్రమీల, బొమ్మెన లక్ష్మీ, నేమిళ్ల లత, లింగంపల్లి లక్ష్మణ్, నాయకులు తలారి రాజేష్, కొల్ల నారాయణ, రాములు, భవాని, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంతర పంటలు మాత్రమే వేయాలి



రాయికల్ -మీడియా టుడే-అక్టోబర్ 31:
రైతులు అంతర పంటలు మాత్రమే వేయాలని మండల వ్యవసాధికారి ముక్తేశ్వర్ సూచించారు. రాయికల్ మండలం మూటపల్లిలో వ్యవసాయ శాఖ అధ్యర్యంలో ఖేత్ భచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఓ ముక్తేశ్వర్ మాట్లాడుతూ వరికోతల అనంతరం పంట అవశేషాలను కాల్చకుండా పశుగ్రాసానికి ఉపయోగించాలని తెలిపారు. భూమి సారం కాపాడవలసిన భాధ్యత రైతులపై ఉందని, ఎలినీనో ప్రభావం దృష్యా యాసంగిలో వరికి బదులుగా అంతర పంటలు పెసర, మినుములు, కొయ్య మక్క, నువ్వులు, కూరగాయలు మాత్రమే వెయ్యలని....నీటి వనరులను వృధాచేయకుండా కాపాడవలసిన బాధ్యత రైతులకు ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సౌందర్య, ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు

ఘనంగా ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఇబ్రహీంపట్నం ,అక్టోబర్ 31 (మీడియా టుడే)
:ఇబ్రహీంపట్నం బస్ డిపో వద్ద ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎంప్లాయీస్ యూనియన్ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు జెండా ఆవిష్కరించారు.సీపీఐ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కావలి సురేష్ హాజరై మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు సాగిస్తోందని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని, కార్మిక హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మిక నాయకులు, అధ్యక్షులు జిల్లా జంగయ్య, కార్యదర్శి చెరుకూరి పరమేష్, రమేష్, శేఖర్, జవహర్, జంగయ్య తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు తానూర్ విద్యార్థి కృష్ణ ఎంపిక

400 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానం సాధించి సత్తా చాటిన కృష్ణ



తానూర్, అక్టోబర్ 31
అథ్లెటిక్స్ పోటీల్లో మండల కేంద్రమైన తానూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి సీ.హెచ్. కృష్ణ ప్రతిభ చాటాడు. ఆదిలాబాద్‌లోని ఐపి స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి నిర్వహించిన జోనల్ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అండర్-19 విభాగం 400 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. కృష్ణ సాధించిన విజయంతో కళాశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రవికిరణ్, అధ్యాపక బృందం, పోటీల నిర్వాహకులు విద్యార్థిని అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఇదే ఉత్సాహంతో రాణించి కళాశాలకు, తానూర్ మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఖమ్మం టేకులపల్లి కెసిఆర్ టవర్స్‌లో అసాంఘిక కార్యక్రమాలు

గంజాయి,డ్రగ్స్ తో ఓరెత్తి పోతున్న కేసీఆర్ టవర్స్ -యువతనే టార్గెట్ చేసిన గంజాయి ముఠా

ప్రజల భద్రతకు భరోసా కల్పించనున్న పోలీసు వారు -నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యమే ధ్యేయం

పోలీస్ కమిషనర్ సునీల్ దత్







మీడియా టుడే ఖమ్మం (అర్బన్) ఖమ్మం :
ఖమ్మం టేకులపల్లి కేసీఆర్ టవర్స్ ను గంజాయి డ్రగ్స్ ముఠా హెూరెత్తిస్తున్నాయి. గంజాయి, డ్రగ్స్ ముఠా యువతనే టార్గెట్ చేస్తున్నారు. వారి ట్రాప్ లో పడిపోయి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. శనివారం కేసీఆర్ టవర్స్ లో 280 మంది పోలీసులతో కమ్యూనిటీ కంటెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల భద్రతకు భరోసా.. నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యమే ధ్యేయంగా కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమన్ని నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.ఇటీవల కాలంలో టేకులపల్లి లోని కేసీఆర్ టవర్ ప్రాంతంలో కొంతమంది గంజాయి సేవిస్తున్నారని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో ఖమ్మం డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సిఏఆర్ ఫోర్స్, టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, సెంట్రల్ క్రైమ్ స్టేషన్, ఈగల్ ఫోర్స్, క్లూస్ టీమ్, మొత్తం 286 మంది పోలీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేయడంతో పాటు కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 52 బ్లాక్ లలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సరైన ధ్రువపత్రాలు లేని 62 ద్విచక్ర వాహనాలు,5 ఆటోలు స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. అదేవిదంగా 105 మంది వేలిముద్రలు తీసుకొని పరిశీలించడం జరిగింది. గంజాయి అమ్ముతున్న ఇద్దరిని, గంజాయి సేవిస్తున్న 12 మంది, 50 గ్రాముల పొడి గంజాయి,ముగ్గురు చోరీ నిందితులను, ఇద్దరు అనుమానితులు గుర్తించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. నేరరహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.ఈ ప్రాతంలో స్థానిక ప్రజలు కోరుకున్నట్లు పోలీస్ పెట్రోలింగ్ మరింత ముమ్మరం చేస్తామని, బెల్ట్ షాపులపై ఎక్సైజ్ శాఖ మాట్లాడి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు .ప్రధానంగా యువత చెడు అలవాట్లకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దు సూచించారు.మీ కుటుంబం కోసం.. మీ పిల్లల భవిష్యత్తు కోసం.. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, నేటి మీ అప్రమత్తతే.. రేపటి మీ పిల్లల భద్రమైన భవిష్యత్తన్నారు.గంజాయి విక్రయదారుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేసి గంజాయి రహిత సమాజ నిర్మాణంలో పోలీసులకు సహకరిస్తూ..యువత భవిష్యత్తును కాపాడటంలో భాగస్వాములు కావాలన్నారు. అదేవిదంగా స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాల వల్ల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు స్థానికులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలపై, నేరస్తుల కదలికపై నిరతరం నిఘా ఉంటుందన్నారు. స్థానికంగా ఏలాంటి గొడవలకు పోకుండా ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో వుండాలని సూచించారు. అక్రమ సంపాదనకు అలవాటు పడి మోసాలకు పాల్పడుతున్న మాయగాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. అలాగే ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల నుండి అప్రమత్తంగా వుండాలని, మీ బ్యాంక్ ఖాతా వివరాల కోసం వచ్చే కాల్స్, ఈమెయిల్స్ కు స్పందించవద్దని సూచించారు.ముఖ్యంగా అపరిచితుల పట్ల అప్రమత్తంగా వుండాలని, ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తునట్లయితె స్థానిక పోలీసులకు కాని డయల్ 112కు సమాచారం ఇవ్వాలని అన్నారు.అదేవిధంగా ఇంటిని అద్దెకు ఇచ్చేటప్పుడు వారి చిరునామా, ఆధార్ కార్డులు చూసిన తరువాతనే ఇంటిని అద్దెకు ఇవ్వాలని స్థానికులకు వివరించారు. ఇలాంటి అకస్మిక తనిఖీ ద్వారా నేరస్థులను గుర్తించడంతో పాటు నేరాలను నియంత్రించేందుకు దోహదపడుతుందన్నారు. నేరాల నియంత్రణ కోరకు నిరంతరం పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు , బ్లూకోల్ట్స్ సిబ్బంది ఆయా ప్రాంతల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకోవడంతో పాటు పాత నేరస్థుల సమాచారాన్ని సేకరించడం చేస్తారని తెలిపారు.స్థానిక ప్రజలకు ఎలాంటి అభద్రత భావం లేకుండా ఇలాంటి ఆకస్మికంగా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం,ఏసీపీలు రమణమూర్తి, ఎస్బీ ఏసీపీ మహేష్, సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణిందర్, సిసియస్ ఏసీపీ సర్వర్, సిఐలు సాదిక్ పాషా, చిట్టిబాబు,కరుణాకర్,శివప్రసాద్, నాగరాజు,ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం,సురేష్,పాల్గొన్నారు.

వేదాలు భారతీయ సంస్కృతికి ప్రాణం: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

యాదగిరిగుట్టలో 26వ తెలంగాణ వేద విద్వన్మహాసభల్లో గవర్నర్ సందేశం

వేద పరిరక్షణలో గురు-శిష్య పరంపర సేవలు అమూల్యం - వేద విద్యార్థులు, పండితులకు గవర్నర్ అభినందనలు




ఆలేరు ఆర్సీ, అక్టోబరు31/మీడియా టుడే:
వేద జ్ఞానమే భారతీయ నాగరికత, సంస్కృతులకు మూలాధారమని, వేదాలు కేవలం ఆధ్యాత్మిక చింతనకే పరిమితం కాకుండా ప్రకృతి పరిరక్షణ, మానవ జీవనం, నైతిక విలువలు, సామాజిక సామరస్యానికి మార్గదర్శకాలని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు.యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో నిర్వహించిన 26వ తెలంగాణ వేద విద్వన్మహాసభల్లో శనివారం గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, తరతరాలుగా వేదాలను పరిరక్షిస్తూ వస్తున్న గురు-శిష్య పరంపర భారతీయ సంస్కృతిలో అత్యంత విశిష్టమైనదని కొనియాడారు. ఆచార్యులు తమ నిరంతర సాధన, అంకితభావంతో వేదాల శుద్ధ ఉచ్చారణ, స్వర, పాఠ సంప్రదాయాలను పరిరక్షిస్తూ వస్తున్నారని పేర్కొన్నారు.ఈ మహాసభల్లో భాగంగా నిర్వహిస్తున్న వేద పరీక్షల్లో పాల్గొంటున్న 500 మందికి పైగా విద్యార్థులకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. వారి కృషి, క్రమశిక్షణ భారతీయ సాంస్కృతిక వారసత్వం ఉజ్వల భవిష్యత్తుకు నిదర్శనమని అన్నారు. జయపత్రాలు అందుకున్న 10 మంది వేద విద్వాంసులను ప్రత్యేకంగా అభినందించారు.యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం వేద అధ్యయనం, ఆధ్యాత్మిక సాధన, సాంస్కృతిక చైతన్యానికి ప్రముఖ కేంద్రంగా ఎదిగేందుకు అపార అవకాశాలు ఉన్నాయని గవర్నర్ పేర్కొన్నారు. ప్రాచీన భారతీయ జ్ఞాన సంపదకు, ఆధునిక విజ్ఞానానికి మధ్య సార్థకమైన అనుసంధానం అవసరమని అన్నారు. వేద విద్యా సంస్థలు, విద్వత్ సభలు, గురుకులాలకు మరింత ప్రోత్సాహం అందించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఈ వేద పాఠశాలకు రావడం వేద విద్యార్థులకు ఒక నిదర్శనం అని విద్యార్థులందరూ గవర్నర్ ను నిదర్శనంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సుదీర్ఘంగా చాలా సంవత్సరాలు మన వేద సంస్కృతిని అహర్నిశలు ప్రతి సందర్భం, ప్రతి సమయంలో ముందుకు తీసుకెళ్తూ గత 20 సంవత్సరాల నుంచి వేదాన్ని గురించి, వేదానికి ఉన్న మహాత్యం గురించి, వేదం చదువుకోవాలనే ఒక పెద్ద సంకల్పంతో ముందుకు నడిపిస్తున్న ప్రముఖులు సాయినాథ్ శర్మ ఆశీస్సులు అందరికీ ఉండాలన్నారు. వేద విద్వన్మహా సభలు నిర్వహిస్తున్న తరుణంలో వేద సభలకు సంబంధించిన పరీక్షలు వ్రాస్తున విద్యార్థుల సంఖ్య మెరుగుపర్చాలన్నారు. ఈ వేద విద్యను పెంపొందించడానికి మన పిల్లల్లో ఒకళ్ళని వేద విద్యను నేర్చుకోవాలని వారిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు కూడా హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. చాలామంది వేద విద్యకు సంబంధించిన విద్యార్థులతో పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్లాలని, ఈ ప్రాంగణంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి తాను ప్రోత్సహం చేస్తానని తెలిపారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ వేదాన్ని పఠిస్తూ తెలంగాణ సాంప్రదాయంతో భారతదేశ సంస్కృతికి మూలం వేద విద్య అని అన్నారు.వేద విద్య జ్ఞానాన్ని పెంపొందిస్తూ శక్తి ఏకాగ్రత పెంపొందిస్తుందన్నారు. ఋగ్వేదం, సామవేదం,వివిధ వేదాలలో పరీక్షలో ప్రతిభ కనబరిచిన వేద విద్యార్థులకు గవర్నర్ శాలువ, మెమెంటో లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐ.టి మంత్రి డి. శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జనార్ధనా సరస్వతి స్వామి సంస్కృతి ట్రస్ట్ చైర్మన్ సాయినాథ్ శర్మ, గవర్నర్ స్పెషల్ సిఎస్ దాన కిషోర్, ధార్మిక సలహాదారు ఆర్. గోవింద్ హరి, దేవాదాయ శాఖ కమిషనర్ ఎం. హనుమంతరావు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంష్ యాదవ్,దేవస్థానం కార్యనిర్వహణాధికారి ,జె. భవానీ శంకర్, పూజ్య ఆచార్యులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

పుష్కరాల పనులకు నవంబర్ 15లోగా ప్రణాళికలు సిద్ధం చేయాలి

తాత్కాలిక పనుల టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలి"

గోదావరిపుష్కరాలు--2027 ఏర్పాట్లపై జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం"

దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్ సమీక్ష సమావేశం






జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి మీడియా టుడే అక్టోబర్31:
గోదావరిపుష్కరాలు--2027ను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి భూపాలపల్లి, నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పుష్కరాల ఏర్పాట్ల పురోగతిని సమీక్షించారు.ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ,విద్యుత్తు, ఇరిగేషన్,పంచాయతి రాజ్, మిషన్ భగీరథ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుష్కరాలకు సంబంధించి తాత్కాలిక పనులపై ప్రత్యేక దృష్టి సారించి టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. బాసర, కోటిలింగాల, మంథని, కాళేశ్వరం, భద్రాచలం తదితర ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఘాట్ల నిర్మాణం, మరమ్మతులు, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.తాత్కాలిక పనులకు సంబంధించి తొలి విడత ప్రణాళికలు, అంచనాలను నవంబర్ 15వ తేదీలోగా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అవసరమైన పనులను గుర్తించాలని, చేపట్టే ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పర్యాటక రంగ అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని కార్యదర్శి సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు ప్రణాళికలతో పుష్కరాల నిర్వహణను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో దేవాదాయశాఖ కమీషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ ఆశయ సాధనకు కృషి చేస్తాం

సహకార సంఘం చైర్మన్ చిట్టుమల్ల రవీందర్



చిగురుమామిడి మండల రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 31:
చిగురుమామిడి మండలం,భారత తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన స్వర్గీయ ఇందిరా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పి ఎ సి ఎస్ (గ్రూజూ) చైర్మన్ చిట్టుమల్ల రవీందర్ అన్నారు.శనివారం చిగురుమామిడి మండల కేంద్రంలో పి ఎ సి ఎస్.చైర్మన్ చిట్టుమల్ల రవీందర్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ 42వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చిట్టుమల్ల రవీందర్ మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ దేశ అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన పేర్కొన్నారు . దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని పేర్కొన్నారు. ఆమె చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాసేవకు అంకితమై పనిచేయడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో డీ సి సి కార్యదర్శి బడుకోలు దేవేందర్ రెడ్డి, చిగురుమామిడి సర్పంచ్ ఆకవరం భవాని, సింగిల్ విండో డైరెక్టర్లు పోటు మల్లారెడ్డి, బొమ్మగాని పరశురాములు, సీనియర్ నాయకులు పూల లచ్చిరెడ్డి, గోగూరి మురహరి రెడ్డి, ఎన్ఎస్ యు ఐ. మండల అధ్యక్షులు పచ్చిమట్ల అజయ్, సోషల్ మీడియా ఇన్‌చార్జి జిల్లెల్ల రమేష్, దోమ నర్సింహారెడ్డి, దోమ తిరుపతిరెడ్డి, దోమ శ్రీనివాస్ రెడ్డి, సిరవేణి సంపత్, గుడిసె మల్లికార్జున్, బుర్ర శ్రీనివాస్, గడ్డం అనిల్, జిల్లెల్ల భగవాన్ ప్రసాద్, సందవేన రాజు, సీతారాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు తేలు వెంకన్న తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.